జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి


ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | శుక్రవారం 19 డిసెంబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 281 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



# పోలీసింగ్ అంటే భయం ఉండాలి

- ఏపీలో తగ్గిన నేరాలు
- గతంతో పోలిస్తే 5.5 శాతం తగ్గిన నేరాల రేటు
- 22 ఏ భూముల విషయంలో సర్వే చేసి సెటిల్ చేయండి
- భూవివాదాలు సృష్టించేవారిపై అవసరమైతే పీడీ యాక్టు నమోదు చేయండి
- జిల్లా ఎస్పీలు, కలెక్టర్ల సమావేశంలో సీఎం చంద్రబాబు

*రాష్ట్రంలో శాంతిభద్రతలే ప్రభుత్వానికి ముఖ్యమని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గురువారం రాజధాని అమరావతిలో జిల్లా కలెక్టర్ల సదస్సులో శాంతిభద్రతలపై జిల్లా ఎస్పీలు, కలెక్టర్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. కొన్ని జిల్లాల్లో క్రైమ్ రేటు ఎక్కువగా ఉందని.. మరికొన్ని చోట్ల తక్కువగా ఉందన్నారు. కడప, అల్లూరి, ఏలూరు జిల్లాల్లో ప్రాపర్టీ సంబంధిత కేసులు ఎక్కువగా ఉండటానికి కారణం ఏమిటో విశ్లేషించాలని ఉన్నతాధికారులకు ఆయన సూచించారు.*



**అమరావతి**

పోలీసింగ్ భయం ఉండాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. రెండో రోజైన కలెక్టర్ల సమావేశంలో గురువారం శాంతిభద్రతలపై జిల్లా ఎస్పీలు, కలెక్టర్లతో నిర్వహించిన సమావేశంలో సీఎం పాల్గొన్నారు. అంతకుముందు శాంతిభద్రతలపై డీజీపీ హరీష్ కుమార్ గుప్తా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్రంలో గతంతో పోలిస్తే 5.5 శాతం మేర నేరాల రేటు తగ్గిందని వెల్లడించిన డీజీపీ. మహిళలపై నేరాలు గణనీయంగా తగ్గాయి. 16 జిల్లాల్లో నేరాలు బాగా తగ్గాయి... మిగతా జిల్లాల్లో వేర్వేరు కారణాల వల్ల క్రైమ్ ట్రెండ్ పెరుగుతోందని వివరించిన డీజీపీ. అన్నమయ్య లాంటి జిల్లాలో మైగ్రేషన్ లేబర్ కారణంగా నేరాలు జరుగుతున్నాయని వివరించిన డీజీపీ. కిడ్నాపింగ్ లాంటి కేసులు తగ్గుముఖం పట్టాయన్న డీజీపీ. 56 శాతం మేర డిటెక్షన్ రేట్, 55 శాతం మేర రికవరీ రేటు ఉందన్న హరీష్ - మిగతా3లో

# సీఎం చంద్రబాబుకు 'బిజినెస్ రిఫార్మర్' అవార్డు

- కలెక్టర్ల సదస్సులో స్టాండింగ్ ఓవేషన్
- సీఎం చంద్రబాబుకు ఎకనామిక్ టైమ్స్ 'బిజినెస్ రిఫార్మర్' అవార్డు
- కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రికి స్టాండింగ్ ఓవేషన్‌తో అభినందనలు
- ఇది దాదాగిరి కాదు, నాయుడుగిరి పాలన అంటూ మంత్రి పయ్యావుల కేశవ్ వ్యాఖ్య
- ఈ ఘనత అధికారులదేనన్న సీఎం చంద్రబాబు
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై దృష్టి సారించామని వెల్లడి



**అమరావతి**

సీఎం చంద్రబాబుకు ప్రతిష్ఠాత్మక 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' అవార్డు లభించింది. ప్రముఖ ఆంగ్ల దినపత్రిక 'ఎకనామిక్ టైమ్స్' ఈ అవార్డును ప్రకటించిన విషయాన్ని కలెక్టర్ల సదస్సులో మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. ఈ ప్రకటన వెలువడగానే సదస్సులోని మంత్రులు, కార్యదర్శులు, కలెక్టర్లు తమ స్థానాల్లోంచి లేచి నిలబడి (స్టాండింగ్ ఓవేషన్) ముఖ్యమంత్రికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ... రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపడానికి కృషి చేస్తున్న - మిగతా3లో



## ప్రధాని మోదీకి ఒమన్ అత్యున్నత పురస్కారం...

- 29వ అంతర్జాతీయ గౌరవం
- 'ది ఫస్ట్ క్లాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఒమన్'ను ప్రదానం చేసిన సుల్తాన్
- రెండు రోజుల క్రితం ఇథియోపియా నుంచి కూడా అత్యున్నత గౌరవం
- భారత్-ఒమన్ మధ్య కీలక సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం
- ఇరు దేశాల 70 ఏళ్ల దౌత్య సంబంధాలకు గుర్తుగా ఈ పర్యటన

# ఏపీలో జనాభా సంక్షోభం

## రెండో బిడ్డను కంటే ప్రోత్సాహకాలు ఇచ్చే యోచన!

- ఏపీలో వేగంగా పెరుగుతున్న వృద్ధుల జనాభా.. పడిపోయిన సంతానోత్పత్తి రేటు
- రెండో బిడ్డను కనేవారికి ఫ్రాన్స్, హంగేరీ తరహాలో ప్రోత్సాహకాలు ఇచ్చేందుకు యోచన
- సంతాన సాఫల్యత పెంచేందుకు ప్రభుత్వ ఆధ్వర్యంలో ఫెర్టిలిటీ కాలేజీల ఏర్పాటు
- జనాభా నియంత్రణ నుంచి జనాభా సుస్థిరత వైపు ప్రభుత్వ పాలసీ మార్పు
- మహిళల ఉపాధి భాగస్వామ్యం పెంచి జీఎస్‌డీపీ వృద్ధికి ప్రణాళికలు




**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లో జనాభా సంక్షోభం ప్రమాద ఘంటికలు మోగిస్తోంది. రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు (%ఖీ=%) ఆందోళనకరంగా పడిపోవడంతో, భవిష్యత్తులో తలెత్తే తీవ్ర పరిణామాలను నివారించేందుకు ప్రభుత్వం కీలక చర్యలకు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా ఫ్రాన్స్, హంగేరీ వంటి దేశాల్లో అమలు చేస్తున్న తరహాలో 'రెండో బిడ్డను కనేవారికి' ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించే ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు ఓ ఉన్నతాధికారి - మిగతా3లో



## కష్టకాలం ముగిసింది.. అతిపెద్ద తుఫాను నుంచి బయటపడ్డాం

- ఎయిర్‌లైన్ రోజువారీ సర్వీసులు పునరుద్ధరించినట్లు వెల్లడి
- ప్రస్తుతం రోజుకు దాదాపు 2,200 విమానాలను నడుపుతున్నం
- పైలట్లు, క్యాబిన్ సిబ్బంది, ఎయిర్‌పోర్టు సిబ్బంది, ఓసీసీ, కస్టమర్ సర్వీస్ ఇలా మాకు మద్దతు ఇచ్చిన అన్ని విభాగాల ఉద్యోగులకు ధన్యవాదాలు'



## బంగ్లాదేశ్‌లో రాజకీయ సంక్షోభం.. భారత్‌కు పెనుముప్పు

- షేక్ హసీనా కుమారుడు సాజిబ్
- ఉగ్రవాద శిబిరాలు పుట్టుకు వస్తున్నాయన్న సాజిబ్ వాజేద్
- బంగ్లాలో ఉగ్రచర్యలు భారత్ వంటి దేశాలకు ముప్పేనని వ్యాఖ్య
- లష్కరే తోయిబా కమాండర్లు బహిరంగ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారన్న సాజిబ్

## రష్యా సైన్యంలో 202 మంది భారతీయులు...

# 26 మంది మృతి

- ఇప్పటివరకు 119 మందిని సురక్షితంగా వెనక్కి తీసుకొచ్చినట్టు వెల్లడి
- మరో 50 మంది విడుదల కోసం రష్యాతో చర్చలు జరుపుతున్నట్టు ప్రకటన
- మరణించిన వారిలో 10 మంది మృతదేహాలను స్వదేశానికి తరలింపు
- మృతుల గుర్తింపు కోసం 18 కుటుంబాల డీఎన్ఏ శాంపిళ్లు రష్యాకు పంపినట్టు వెల్లడి

# చంద్రబాబు గ్రాఫ్ డౌన్.. ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత



- దాన్ని కలెక్టర్లపై నెడుతున్న చంద్రబాబు
- అధికారంలోకి వస్తాం.. స్కామ్‌కు పాల్పడిన వారిని జైలుకు పంపుతాం
- చంద్రబాబు పాలనలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం
- వైఎస్సార్‌సీపీ నేతల సమావేశంలో వైయస్ జగన్

**అమరావతి**

చంద్రబాబు గ్రాఫ్ డౌన్ అవుతోంది. దీంతో పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వస్తోంది. చేసేది ఏమీలేక ఈ నెపాన్ని చంద్రబాబు కలెక్టర్లపై నెడుతున్నారని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లాల అధ్యక్షులు, కో ఆర్డినేటర్లు, సీనియర్ నేతలతో తాడేపల్లిలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం వైఎస్ జగన్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబునాయుడు నోట్లోంచి కలెక్టర్ల సదస్సులో వచ్చిన మాటలు ఆశ్చర్యం - మిగతా3లో

# అనంతలో టీడీపీ వర్సెస్ బీజేపీ

**అనంతపురం :** అనంతపురం జిల్లాలోని రాయదుర్గంలో టీడీపీ, బీజేపీల మధ్య రాజకీయ యుద్ధం జరుగుతుంది. బీజేపీ నేత కాపు రామచంద్రారెడ్డి ముందస్తు వ్యూహంతో వెళుతున్నట్లే కనిపిస్తుంది. బీజేపీలో ఉన్నప్పటికీ ఆయన మనసంతా వైసీపీలో ఉన్నట్లే కనిపిస్తుంది. రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి బీజేపీలో చేరారు. అయితే ఆయన వ్యవహారశైలిని చూస్తుంటే బీజేపీలో ఎక్కువ రోజులు ఉండేటట్లు కనిపించడం లేదు. తన మైనింగ్ వ్యవహారాలను కాపాడుకోవడానికే బీజేపీలో చేరారని టీడీపీ ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు వంటి వారు విమర్శిస్తున్నారు. ఆయన అక్రమంగా గనులను తవ్వేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదంటూ ఇటీవల టీడీపీ నేతలు ఆందోళనకు కూడా దిగారు. కానీ కాపు రామచంద్రారెడ్డి మాత్రం వైసీపీలో ఉన్నవారందరికీ బీజేపీ కండువాలను కప్పుతున్నారు.కాపు రామచంద్రారెడ్డి రాయదుర్గం నియోజకవర్గం నుంచి మూడు సార్లు గెలుపొందారు. 2009లో గెలిచిన కాపు 2012లో జరిగిన ఉపఎన్నికలలో గెలుపొందారు. తిరిగి 2019 లో గెలిచారు. రాయదుర్గం నుంచి గెలుస్తూ వస్తున్న కాపు రామచంద్రారెడ్డికి గత ఎన్నికల్ల వైఎస్ జగన్ టిక్కెట్ ఇవ్వలేదు. దీంతో కాపు రామచంద్రారెడ్డి బీజేపీలో చేరారు. కానీ బీజేపీలో చేరినప్పటికీ అక్కడ కూటమి నేతలకు మధ్య పొసగడం లేదు. టీడీపీ వర్సెస్ బీజేపీగా రాయదుర్గం నియోజకవర్గంలో నడుస్తుంది. వైసీపీ ఇక్కడ కొంత సైలెంట్ గా ఉన్నప్పటికీ ప్రధానంగా బీజేపీ, టీడీపీ ల మధ్య వైరం కొనసాగుతున్నట్లు కనిపిస్తుంది. కాల్వ శ్రీనివాసులు, కాపు రామచంద్రారెడ్డి లు గత కొన్ని ఎన్నికల్లో వేర్వేరు పార్టీల నుంచి పోటీ చేయడంతో కూటమి పార్టీలో ఉన్న సయోధ్య కుదరలేదు.ఇక్కడ కూటమి తరుపున ఏ కార్యక్రమం జరిగినప్పటికీ టీడీపీ, బీజేపీ లు




ఎడమొఖం,పెడముఖంలానే ఉన్నాయి. ప్రభుత్వ కార్యక్రమాల్లో టీడీపీ నేతలతో పాటు బీజేపీ నేతలు పాల్గొనడం లేదు. అయితే కాపు రామచంద్రారెడ్డి కేవలం తన గనుల తవ్వకాల కోసమే తాత్కాలికంగా బీజేపీ పంచన చేరారని, ఎన్నికలకు ముందు తిరిగి వైసీపీలోకి వెళ్లడం ఖాయమని టీడీపీ నేతలు చెబుతున్నారు. అటువంటి నేతకు ఎందుకు ప్రాధాన్యత ఇస్తున్నారని కొందరు టీడీపీ నేతలు బీజేపీ రాష్ట్ర నాయకత్వానికి కూడా ఫిర్యాదు చేసినట్లు సమాచారం. అయినా బీజేపీ నేతలు మాత్రం పట్టించుకోకపోవడంతో రాయదుర్గం నియోజకవర్గంలో టీడీపీ వర్సెస్ బీజేపీ అన్న రీతిలోనే కార్యక్రమాలు సాగుతున్నాయి. బీజేపీ నేత కాపు రామచంద్రారెడ్డి కి వ్యతిరేకంగా టీడీపీ నేతలు నిరసన ప్రదర్శనలు కూడా చేస్తుండం రాయదుర్గం నియోజకవర్గం ప్రత్యేకత.

# జగన్‌ను చుట్టుముట్టిన అగ్రిగోల్డ్ బాధితులు

**విజయవాడ :** వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల్లోకి వచ్చేందుకు నిర్ణయించారు. ఇప్పుడిప్పుడే ప్రజల్లోకి వస్తున్నారు కూడా. నిన్ననే విజయవాడలో ఇల్లు కూల్చివేత బాధితులను పరామర్శించారు. రేపు ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ను కలవనున్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోటి సంతకాల సేకరణ చేపట్టింది. అలా సేకరించిన సంతకాలను ఏపీ గవర్నర్కు నివేదించనున్నారు జగన్మోహన్ రెడ్డి. అయితే ప్రజా ఉద్యమాల దిశగా జగన్ అడుగులు వేస్తున్నారు అని అర్థం అవుతోంది. కానీ ఆయనకు మునుపటి మాదిరిగా స్వేచ్ఛ ఉండే పరిస్థితి లేదు. ఎందుకంటే ఆయన ఐదేళ్లు పాలించారు. ప్రజలకు ఎన్నో రకాల హామీలు ఇచ్చారు. అందులో కొన్ని హామీలను మాత్రమే తీర్చగలిగారు. మిగతా వాటి విషయంలో మాత్రం ఇబ్బందికర పరిస్థితులు తప్పవని తెలుస్తోంది. ప్రధానంగా అగ్రిగోల్డ్ సమస్య.2019 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి గెలుపునకు ప్రధాన కారణం అగ్రిగోల్డ్ బాధితులు. అప్పట్లో లక్షలాది మంది బాధితులు ఉండేవారు. పెద్ద ఎత్తున డిపాజిట్లు కట్టారు. కానీ అగ్రిగోల్డ్ యాజమాన్యం చేతులెత్తేసింది. ఈ క్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత అగ్రిగోల్డ్ బాధితులకు చెల్లింపులు చేస్తామని చెప్పింది. అధికారంలోకి వచ్చిన తర్వాత కొద్దిపాటి మొత్తాన్ని బాధితులకు అందించి ఐదేళ్లపాటు కాలం గడిపేశారు. పైగా అదే అగ్రిగోల్డ్ భూములను వైసీపీ నేతలు కొనుగోలు చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ పరిణామాలతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అగ్రిగోల్డ్ బాధితుల విషయంలో మైనస్ అవుతోంది. విజయవాడ తో పాటు పరిసర ప్రాంతాల్లో జగన్ పర్యటిస్తే ఇదే ప్రాధాన్య అంశంగా మారుతోంది.నిన్ననే జగన్మోహన్ రెడ్డి విజయవాడలోపర్యటించారు. ఇల్లు కూల్చివేతకు సంబంధించి బాధితులను పరామర్శించారు. ఆ సమయంలో ఓ మహిళ జగన్మోహన్ రెడ్డి వద్దకు వినతిపత్రంతో వచ్చింది. ఇల్లు కూల్చివేత బాధితురాలు అని భావించి జగన్మోహన్ రెడ్డి ఆమె గోడును తెలుసుకునే ప్రయత్నం చేశారు. అయితే అగ్రిగోల్డ్ బాధితురాలు అని చెప్పడంతో తరువాత చూద్దాంలే అంటూ అక్కడ నుంచి పంపించేశారు. టాపిక్ డైవర్ట్ అవుతుందని చెప్పి ఆమెను పంపించడం విశేషం. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గతంలో ప్రతిపక్షాల విషయంలో ఇలాంటి మైండ్ గేమ్ లే ఆడాయి. అప్పట్లో నేతలు ప్రజాక్షేత్రంలోకి వస్తే ఏవేవో నిలదీత లకు ప్లాన్ చేసేది. కానీ ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి వస్తుంటే ప్రజలు గతాన్ని తవ్వే అవకాశం ఉంది. అప్పుడు టాపిక్ డైవర్ట్ అంటే కుదిరే పని కాదు. కచ్చితంగా జగన్మోహన్ రెడ్డి విషయంలో ఆయన తమ విషయంలో ఆడిన మైండ్ గేమ్ ను ప్రతిపక్షాలు సైతం ప్రయోగిస్తాయి. అందుకు జగన్మోహన్ రెడ్డి సిద్ధంగా ఉండాల్సిందే.

**జగన్ గేర్ మార్చాల్సిందేనా**

పార్టీ పెట్టినప్పటి నుంచి అనేక సవాళ్లను ఎదుర్కొని..జైలుకే వెళ్లినా తగ్గకుండా నిలబడిన నాయకుడిగా తమ అధినేతకు ఎలివేషన్ ఇచ్చుకుంటుంటారు ఫ్యాన్ పార్టీ నేతలు. కానీ 2024లో ఓడినప్పటి నుంచి వైసీపీ అధినేత ఫేస్ చేస్తున్న సమస్యలు అన్నీ ఇన్నీ కావు. ఓ వైపు ఘోర ఓటమి..మరోవైపు లీడర్ల అరెస్టులు..ఇంకోవైపు తమ హయాంలో తీసుకున్న నిర్ణయాలపై దర్యాప్తులు..ఇలా అన్నీ చుట్టుముట్టడంతో ఫ్యాన్ పార్టీ క్యాడర్ కాస్త నిరాశ, గందరగోళ పరిస్థితుల్లో ఉంది.నియోజకవర్గాల్లో లీడర్లు యాక్టీవ్‌గా లేకపోవడం ఒక సమస్య అయితే..మాజీ సీఎం జగన్ ప్రజాక్షేత్రంలోకి రాకపోవడంతో ఇప్పటికీ బౌన్స్ బ్యాక్ అవుతామో లేదోనన్న డైలమా వైసీపీ శిబిరంలో కనిపిస్తోందట. మరోవైపు వివేకా హత్య కేసు వెంటాడుతూనే ఉంది. లిక్కర్ స్కామ్ కేసు మధనపెడుతోంది. తిరుమల కల్తీ నెయ్యి ఎపిసోడ్, పరకామణి కేసు ఎప్పుడు ఏ టర్న్ తీసుకుంటుందో ఎవరి మెడకు ఉచ్చు బిగుసుకుంటుందోనన్న టెన్షన్ అయితే వదలట్లేదు.వైసీపీ అంతర్గతగా ఇన్ని సమస్యలు ఫేస్ చేస్తున్న క్రమంలో కూటమి దూకుడు పెంచుతోంది. ప్రత్యేకంగా టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు పార్టీపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ప్రభుత్వ పరంగా సంక్షేమం, అభివృద్ధిని బ్యాలెన్స్ చేస్తూ..ఇంకోవైపు పెద్ద పెద్ద ప్రాజెక్టులను ఏపీకి తెచ్చేందుకు ట్రై చేస్తూ..ప్రజల్లో పాజిటివ్ ఒపీనియన్‌ను క్రియేట్ చేసుకుంటున్నారు.

అటు పార్టీ పరంగా కార్యవర్గం, జిల్లా పార్టీ అధ్యక్షుల నియామకం..పెండింగ్ నామినేటెడ్ పోస్టుల భర్తీ ఇలా అన్నింటిని క్లియర్ చేసి.. రెండేళ్ల పాలన పూర్తయ్యే సరికి ఇంకా స్పీడ్ పెంచాలని డిసైడ్ అయ్యారట. బలమైన ఈక్వేషన్లు..సామాజిక వర్గాలను తమ వెంటే నడిచేలా వ్యూహరచన చేస్తున్నారట. ఇలాంటి సిచ్యువేషన్‌లో అపోజిషన్ వైసీపీ పరిస్థితి ఏంటన్నది చర్చగా మారింది. ఇప్పటికిప్పుడు పార్టీలో మరిన్ని మార్పులు తెస్తారా.? జగన్ తన తీరును ఇంకా మార్చుకుని జనంలోకి వస్తారా.? అనేది ఉత్కంఠ రేపుతోంది.టీడీపీ పరంగా చంద్రబాబు దూకుడు అలా ఉంటే..ఇన్నాళ్లు వైసీపీని పల్లెత్తు మాట అనడానికి కూడా ఇష్టపడని బీజేపీ..అటాక్ మోడ్‌లోకి వెళ్తామంటోంది. ఎన్డీయేకు ఏపీలో కూటమి చాలా ముఖ్యం. రాజకీయంగా వైసీపీ అవసరం అయితే అంతగా ఉండకపోవచ్చన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే వైసీపీ అధినేత జగన్‌తో బీజేపీ పెద్దలకు ఇంటర్నల్‌గా ఉన్న సన్నిహిత సంబంధాలే ఏపీలో కూటమి పెద్దలను కాస్త కలవరపెట్టాయట. లేటెస్ట్‌గా ప్రధాని మోదీ కామెంట్స్‌తో క్లియర్ కట్ క్లారిటీ వచ్చిందని అంటున్నారు.ఏపీ ఎంపీలతో మోదీ మాట్లాడుతూ వైసీపీని గట్టిగా టార్గెట్ చేయాలని చెప్పినట్లు మాట్లాడుకుంటున్నారు. దీంతో వైసీపీ మీద బీజేపీ జాతీయ నాయకత్వమే దూకుడు పెంచడానికి రెడీగా ఉందన్న సంకేతాలు పంపించారని అంటున్నారు. దాంతో బీజేపీ, వైసీపీ చీకటి దోస్తీ అంటూ నడుస్తున్న ప్రచారానికి చెక్ పెట్టినట్లేనన్న టాక్ వినిపిస్తోంది. ఇప్పటిదాకా మోదీ వైసీపీని పెద్దగా టార్గెట్ చేయలేదు. కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో దేశంలో పొలిటికల్ ముఖచిత్రం మారుతోంది.ఏపీలో కూడా బీజేపీకి ఒక క్లారిటీ వచ్చిందని అంటున్నారు. వైసీపీని టార్గెట్ చేయకపోతే బీజేపీని కూటమి పార్టీలు స్ట్రాంగ్‌గా బిలీవ్ చేసే పరిస్థితి ఉండదు. అందుకే ఏపీలో కూటమి పార్టీలకు క్లియర్ కట్ ఇండికేషన్ ఇచ్చేందుకే..వైసీపీ విషయంలో బీజేపీ స్ట్రాంగ్ రియాక్ట్ అవ్వాలని డిసైడ్ అయ్యిందంటున్నారు. ఇప్పటికైనా వైసీపీ అధినేత గేర్ మారుస్తారా.? లేక ఇలాగే వెయిట్ అండ్ సీ లైన్‌లోనే ఉంటారా.? అనేది ఏపీ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

# బుల్లెట్ ట్రైన్ పై అప్ డేట్...

**తిరుపతి :** ఏపీ మీదుగా హైస్పీడ్ బుల్లెట్ రైల్వే లైన్ ఏర్పాటు కోసం కసరత్తు జరుగుతోంది. హైదరాబాద్ – బెంగళూరు మార్గంలో బుల్లెట్ రైలు నడపాలనే ఆలోచనలో కేంద్రం ఉంది. అందులో భాగంగా ఈ మార్గంలో బుల్లెట్ రైల్వే లైన్ ఏర్పాటు కోసం ప్రణాళికలు రచిస్తున్నారు. ఇందులో భాగంగా అనంతపురం జిల్లాలో మంగళవారం భూ పరీక్షలు నిర్వహించారు. ప్రతిపాదిత బుల్లెట్ రైల్వే లైన్ అనంతపురం జిల్లా మీదుగా వెళ్లే అవకాశం ఉండటంతో.. నిపుణులు పలుచోట్ల మట్టిని సేకరించి.. పరీక్షలు నిర్వహించారు ఆంధ్రప్రదేశ్‌లో బుల్లెట్ రైల్వే లైన్ ఏర్పాటు దిశగా కసరత్తు జరుగుతోంది. ఏపీలో బుల్లెట్ రైల్వే లైన్ ఏర్పాటు దిశగా అధికారులు చర్యలు ప్రారంభించారు. దక్షిణాదిలో పెద్ద నగరాలైన హైదరాబాద్ – బెంగళూరు, అలాగే హైదరాబాద్ – చెన్నై నగరాల మధ్య బుల్లెట్ రైలు నడపాలని కేంద్రం భావిస్తోంది. అందుకు అనుగుణంగా ఈ మార్గాల్లో బుల్లెట్ రైల్వే లైన్ ఏర్పాటు కోసం ప్రణాళికలు రచిస్తున్నారు. హైదరాబాద్ – బెంగళూరు బుల్లెట్ రైల్వే లైన్ ఏపీలోని అనంతపురం జిల్లా మీదుగా వెళ్తుంది. అలాగే హైదరాబాద్ – చెన్నై బుల్లెట్ రైల్వే లైన్ గుంటూరు జిల్లా మీదుగా వెళ్లేలా ప్రణాళికలు రచిస్తున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ – బెంగళూరు హైస్పీడ్ రైల్వే లైన్ ఏర్పాటు కోసం అధికారులు




కసరత్తు మొదలెట్టారుఅందులో భాగంగా అనంతపురం జిల్లాలో పరీక్షలు నిర్వహించారు. హైస్పీడ్ రైల్వే లైన్ ఏర్పాటు కోసం భూసామర్థ్యాన్ని నిర్ధారించేందుకు అనంతపురం జిల్లాలోని పలు ప్రాంతాల్లో మంగళవారం రోజున మట్టి పరీక్షలు చేశారు. అనంతపురం రూరల్ మండలం, బుక్కరాయసముద్రం మండలంలోని కొన్ని గ్రామాలతో పాటుగా, సిద్దరాంపురం పరిసరాల్లో నిపుణుల బృందం మట్టి పరీక్షలు నిర్వహించింది. 40 పాయింట్ల వద్ద నుంచి మట్టి నమూనాలను సేకరించినట్లు సమాచారం. మరోవైపు దక్షిణాదిలోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, అమరావతిలను అనుసంధానం చేస్తూ బుల్లెట్ రైలు ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు గత కొంతకాలంగా కేంద్రానికి ప్రతిపాదిస్తున్నారు. ఈ బుల్లెట్ రైల్వే లైన్ ఏర్పాటు కోసం సర్వే కూడా మొదలైందని ఇటీవల సీఎం చంద్రబాబు వెల్లడించారు. విశాఖపట్నంలో జరిగిన ఇండియా ఫుడ్ మ్యానుఫ్యాక్చరింగ్ సమ్మిట్ 2025లో భాగంగా చంద్రబాబు ఈ ప్రకటన చేశారు. త్వరలోనే దక్షిణ భారతదేశానికి కూడా బుల్లె?ట్ రైలు వస్తుందని చంద్రబాబు ఈ సందర్భంగా వెల్లడించారు. సర్వే కూడా పూర్తౌందని.. హైదరాబాద్, చెన్నై, అమరావతి, బెంగళూరును కలుపుతూ దీనిని ఏర్పాటు చేస్తారని చంద్రబాబు చెప్పుకొచ్చారు.ఈ నాలుగు నగరాల జనాభా కోట్లల్లో ఉందన్న చంద్రబాబు.. వీటిని అనుసంధానం చేస్తే ప్రపంచంలోనే అతిపెద్ద క్లస్టర్‌గా, అతిపెద్ద మార్కెట్‌గా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే బుల్లెట్ రైలు వస్తే దక్షిణాది ప్రాంత అభివృద్ధికి గేమ్ ఛేంజర్‌గా మారుతుందని అభిప్రాయపడ్డారు. మరోవైపు మన దేశంలో తొలి బుల్లెట్ రైలును ముంబయి–అహ్మదాబాద్ మధ్య ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఈ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అలాగే దక్షిణాదిలోనూ బుల్లెట్ రైలు ఏర్పాటు చేస్తే.. నాలుగు ప్రధాన నగరాల మధ్య ప్రయాణ సమయం తగ్గుతుందని... వాణిజ్యం, వ్యాపారం. వర్తకం, సాంస్కృతిక, పర్యాటకంగా నాలుగు ప్రాంతాల మధ్య సంబంధాలు మరింత బలోపేతమవుతాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి

## చంద్రబాబు గ్రాఫ్ డౌన్.. ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత

-మొదటిపేజీ తరువాయి

కలిగిస్తున్నాయి. ప్రజల్లో తన గ్రాఫ్ పడిపోతోంది. దానికి కారణం కలెక్టర్ల పనితీరు సరిగ్గా లేదని ఆయన చెబుతున్నారు. 'అది కలెక్టర్ల గ్రాఫ్ బాగాలేక కాదు స్వామి.. నీ గ్రాఫ్ బాగాలేక పడిపోతోంది. అది నీకు అర్థం కావడం లేదు. నీ హయాంలో నువ్వు వచ్చిన తర్వాత ప్రజలకు ఏదైనా మంచి జరిగిందా అంటే ఒకటీ మంచి జరగలేదు'.

మన ప్రభుత్వ హయాంలో క్యాలెండర్ ప్రకటించి, అన్ని స్కీమ్‌లు పక్కాగా అమలు చేశాం. ఏ నెల ఏ స్కీమ్ ఇవ్వబోతున్నాం?. ఏ నెల ఏ బటన్ నొక్కబోతున్నాం.. అని ప్రజలకు ముందుగానే క్యాలెండర్ ఇచ్చి, పక్కాగా అమలు చేశాం. కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్‌ఆర్‌సీపీ చేపట్టిన ప్రజా ఉద్యమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఉద్యమంలో భాగంగా తలపెట్టిన కోటి సంతకాల కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రజలు, ముందుకొచ్చి సంతకాలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏకంగా 1,04,11,136 సంతకాలు సేకరించడం జరిగింది. ఇది ఒక చరిత్ర అని వైఎస్ జగన్ పేర్కొన్నారు.

## సీఎం చంద్రబాబుకు 'బిజినెస్ రిఫార్మర్' అవార్డు..

-మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రికి ఈ అవార్డు రావడం గర్వకారణమని అన్నారు. మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ... ఈ అవార్డు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైందని, 'ఎకనామిక్ టైమ్స్' హెడ్డింగ్ చూస్తేనే గూస్‌బంప్స్ వస్తున్నాయని వ్యాఖ్యానించారు. "గతంలో రాష్ట్రం దాదాగిరిని చూసింది, ఇప్పుడు అభివృద్ధి వైపు పరుగులు పెట్టే నాయుడుగిరిని చూస్తోంది" అని అన్నారు. ఇప్పటివరకు కేంద్రంలో ఉన్నవారికే ఈ పురస్కారం దక్కిందని, తొలిసారిగా ఒక రాష్ట్ర ముఖ్యమంత్రికి లభించడం ఇదే ప్రథమమని వివరించారు. అనంతరం సీఎం చంద్రబాబు స్పందిస్తూ... ఈ ఘనత తనది కాదని, తన సహచరులు, అధికారులు, కలెక్టర్లదేనని అన్నారు. తాను సాధారణంగా అవార్డులు స్వీకరించనని, గతంలో విదేశీ యూనివర్సిటీలు డాక్టరేట్లు ఇస్తామన్నా సున్నితంగా తిరస్కరించానని గుర్తుచేశారు. "గత ప్రభుత్వంలో ధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నాం. ఇప్పుడు గేర్ మార్చి 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానంతో పెట్టుబడులను ఆకర్షిస్తున్నాం. 18 నెలల్లో 25 కొత్త పాలసీలు తెచ్చాం" అని తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం మరువలేనిదని అన్నారు. పారిశ్రామిక ప్రోత్సాహకాల కోసం దేశంలోనే తొలిసారిగా ఎస్క్రో ఖాతాను తీసుకొస్తున్నామని, పాలనలో కూడా 'స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్' అమలు చేయాలని నిర్ణయించామని వెల్లడించారు.

## పోలీసింగ్ అంటే భయం ఉండాలి

-మొదటిపేజీ తరువాయి

కుమార్ గుప్తా. ఎన్టీఆర్, పశ్చిమగోదావరి జిల్లాల సహా ఐదు జిల్లాల్లో సీసీటీవీల అనుసంధానంతో నేరాలు క్రమంగా తగ్గుముఖం పట్టాయని వెల్లడి. డీహెచ్‌ఎంఎస్ అనే ఆధునిక సాంకేతికత ద్వారా సీసీ కెమెరాల హెల్త్ ను నమోదు చేస్తున్నామన్న విజయవాడ సీపీ రాజశేఖర బాబు. నగరంలో నిఘా కోసం 10 వేల సీసీ కెమెరాల డ్యాష్ బోర్డును కమ్యూనిటీ సహకారంతో రూపొందించామని చెప్పిన విజయవాడ సీపీ. ఫేస్ రికగ్నిషన్ కెమెరాల ద్వారా నిందితుల్ని పట్టుకునే ప్రయత్నం చేస్తున్నామని చెప్పిన రాజశేఖర్ బాబు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ....కొన్ని జిల్లాల్లో క్రై మ్ రేటు ఎక్కువగా ఉంది మరికొన్ని చోట్ల తక్కువగా ఉంది. రాష్ట్రంలో శాంతిభద్రతలే ప్రభుత్వానికి ముఖ్యం. కడప, అల్లూరి, ఏలూరు జిల్లాల్లో ప్రాపర్టీ సంబంధిత కేసులు ఎక్కువగా ఉండటానికి కారణం ఏమిటో విశ్లేషించండి. రాష్ట్రంలో 5.5 శాతం మేర నేరాల రేటు తగ్గింది... కానీ జిల్లాల మధ్య వ్యత్యాసం చాలా ఎక్కువగా ఉంది. అన్నమయ్య, కోనసీమ, నెల్లూరు, గుంటూరు, తిరుపతి జిల్లాల్లో ఎందుకు నేరాలు పెరిగాయో విశ్లేషించండి అని సూచించారు. 22ఏ భూముల వివాదాల పరిష్కారానికి హై ప్రయార్టీ ఇవ్వాలని సీఎం సూచించారు. వచ్చే కలెక్టర్ల కాన్ఫరెన్స్ సమావేశంలో 22ఏ భూముల వివాదాల పరిష్కారంపైనే మొదటి అజెండాగా చేపడతామన్న సీఎం చంద్రబాబు. విశాఖపట్నంలో కొన్ని భూ వివాదాల్లో కొందరి రాజకీయ నాయకుల ప్రమేయం ఉంటోందనే అంశంపై తనకు ఫిర్యాదులు అందాయని సీఎం దృష్టికి తెచ్చిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. భూవివాదాల్లో పొలిటికల్ నేతల జోక్యాన్ని ఎంత మాత్రమూ సహించొద్దని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలకు సీఎం చంద్రబాబు ఆదేశం. భూవివాదాల్లో రాజకీయ నేతలు జోక్యం చేసుకున్నారనే ఫిర్యాదులు రాకూడదని స్పష్టం చేసిన ముఖ్యమంత్రి 2019%-%24లో భూ రికార్డులు అస్తవ్యస్తం చేశారు. తమకు దక్కాల్సిన భూములు దక్కకుంటే... వాటిని లిటిగేషనులో పెట్టేందుకు భూములన్నీ 22ఏలో పెట్టి వివాదంలోకి నెట్టారు. గత పాలనలో అస్తవ్యస్త పరిస్థితుల వల్ల ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు అన్నీ భూ వివాదాలకు సంబంధించే వస్తున్నాయి. భూ సమస్యలను వందశాతం పరిష్కరించి ప్రజలకు సవ్యంగా డాక్యుమెంట్లు ఇవ్వాల్సిన బాధ్యత కలెక్టర్లదే. కొందరు ప్రొఫెషనల్స్ కావాలనే ఈ భూవివాదాలు సష్టించే ప్రయత్నం చేస్తున్నారు...అవసరమైతే పీడీ యాక్టు పెట్టి కఠినంగా వ్యవహరించండి. పీ4 ద్వారా జీరో పావర్టీ లక్ష్యాన్ని సాధించటంతో పాటు ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా ఫ్యామిలీ కార్డు జారీ , ప్రజారోగ్యం తదితర అంశాలపై ప్రజెంటేషన్లు. రాష్ట్రంలో నీటి భద్రత పై ప్రత్యేక దృష్టిపెట్టాలని సీఎం సూచనలు చేశారు.

## ఏపీలో జనాభా సంక్షోభం...

-మొదటిపేజీ తరువాయి

వెల్లడించారు. గురువారం అమరావతిలో జరిగిన 5వ కలెక్టర్ల సదస్సులో ఈ ఆందోళనకరమైన గణాంకాలను రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ బయటపెట్టారు. జాతీయ సగటు 28.4 ఏళ్లతో పోలిస్తే, ఏపీలో సగటు వయసు 32.5 ఏళ్లుగా ఉందని, ఇది రాష్ట్రం వేగంగా వృద్ధాప్యం వైపు వెళ్తోందనడానికి సంకేతమని ఆయన వివరించారు. రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు 1.5కు పడిపోయిందని, ఇది సాధారణంగా ఉండాల్సిన 2.1 కంటే చాలా తక్కువని తెలిపారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే 2040 నాటికి రాష్ట్రంలో వృద్ధుల జనాభాపై ఆధారపడే వారి సంఖ్య భారీగా పెరుగుతుందని హెచ్చరించారు. ల ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. తగ్గుతున్న సంతానోత్పత్తి రేటుపై తక్షణమే దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఒకప్పుడు కుటుంబ నియంత్రణకు పెద్దపీట వేసిన తాము, ఇప్పుడు జనాభాను పెంచేందుకు ప్రోత్సాహకాలు ఇవ్వాల్సిన పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. "అభివృద్ధి చెందిన దేశాలు ఎదుర్కొంటున్న సమస్యనే ఇప్పుడు మనం ఎదుర్కొంటున్నాం. పనిచేయని వయసు జనాభా పెరుగుతోంది. ఇకపై పిల్లల్ని కనేలా కుటుంబాలను ప్రోత్సహించడంపైనే మన దృష్టి ఉండాలి," అని సౌరభ్ గౌర్ స్పష్టం చేశారు. ఈ సంక్షోభాన్ని అధిగమించేందుకు ప్రభుత్వం వినూత్న ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగా దేశంలోనే తొలిసారిగా ప్రభుత్వ ఆధ్వర్యంలో 'ఫెర్టిలిటీ కాలేజీలు' ఏర్పాటు చేయనున్నట్లు గౌర్ తెలిపారు. వీటి ద్వారా సంతానలేని దంపతులకు ప్రభుత్వ సహాయంతో ఐవీఎఫ్ చికిత్స అందించి, జనాభా సుస్థిరతకు దోహదపడతామన్నారు. దీంతో పాటు మహిళల ఉపాధిని ప్రోత్సహించేందుకు కార్యాలయాల్లో తప్పనిసరిగా క్రెచ్ (శిశు సంరక్షణ కేంద్రాలు) ఏర్పాటు చేయడం ద్వారా వారి భాగస్వామ్యాన్ని 31 శాతం నుంచి 59 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దీనివల్ల రాష్ట్ర జీఎస్‌డీపీ 15 శాతం మేర పెరిగే అవకాశం ఉందని అంచనా.

## స్రవంతి తప్పటడుగులు...

**నెల్లూరు, :** పార్టీలు మారే రాజకీయ నేతలకు విలువ ఉండదు. అందులో ముఖ్యంగా ఒక స్థాయి నేతలకు పార్టీ మారితే అస్సలు పట్టించుకోరు. నెల్లూరు మేయర్ పొట్లూరి స్రవంతి కూడా ఇదే కోవలోకి వస్తారు. నెల్లూరు కార్పొరేషన్ లో జరిగిన ఎన్నికల్లో అన్ని డివిజన్లను వైసీపీ నాడు గెలుచుకుంది. సామాజికవర్గం కోణంలో పొట్లూరి స్రవంతిని నాడు జగన్ మేయర్ గా ఎంపిక చేశారు. నాడు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అనుచరులుగా ఉండే మేయర్ స్రవంతి, ఆమె భర్తకు ఆ పదవి లభించింది. తర్వాత జరిగిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో వారిద్దరూ కోటంరెడ్డి వెంట టీడీపీకి అనుకూలంగా మారారు. టీడీపీలో చేరారు. కానీ తర్వాత మొన్నటి శాసనసభ ఎన్నికల్లో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి వ్యతిరేకంగా ఆదాల ప్రభాకర్ రెడ్డికి అనుకూలంగా ప్రచారం చేశారు.కానీ బ్యాడ్ లక్.. వైసీపీ రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వస్తుందని భావిస్తే కూటమి ప్రభుత్వం కొలువు దీరింది. అయితే తాను గిరిజన మహిళ కావడంతో తన పదవికి ఎసరు ఉండదని నమ్మినట్లుంది. వైసీపీ అధికారం కోల్పోయిన వెంటనే తిరిగి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అంటే.. టీడీపీ చెంతకు చేరడానికి మొగ్గ చూపారు. కానీ కోటంరెడ్డి దగ్గరకు చేరనివ్వలేదు. దీంతో మేయర్ కొంత న్యూట్రల్ గానే ఉన్నారు. ఇప్పుడు మేయర్ రాజీనామా చేయాల్సి వచ్చిందంటే కారణం..

# పోలవరం జిల్లాలో పోలవరం ఆదివాసి ప్రాంతాన్ని చేర్చాలి

**వేలేరుపాడు:18 డిసెంబర్వేలేరుపాడు:ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్):** డిసెంబర్ 22న జరిగే పోలవరం ఏజెన్సీ బంద్ ను జయప్రదం చేయాలనిపోలవరం జిల్లా సాధన కమిటీవేలేరుపాడు మండల కేంద్రంలోని స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో ఆదివాసి సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ధర్మాల రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మడివి దుర్గారావు,ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల అధ్యక్ష,కార్యదర్శి, పొట్ల మోహన్, ఊకె ముత్యాలరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జిల్లాల పునర్విభజనలో భాగంగా ప్రకటించిన పోలవరం జిల్లా ఏలూరు ఏజెన్సీ ప్రజల్ని నిరాశపరిచిందని విమర్శించారు. పోలవరం నిర్వాసిత ప్రాంతాన్ని ఒక జిల్లాగా ప్రకటిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని ఉల్లంఘించారని హెద్దేవా చేశారు. ఎప్పటికైనా ప్రభుత్వం ప్రకటించిన పోలవరం జిల్లా లోని పోలవరం నియోజకవర్గాన్ని కలుపుతూ పునరా లోచన చేసి పోలవరం ఏజెన్సీ ప్రాంతాన్ని కలుపుకొని జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పోలవరం జిల్లాలోని పోలవరం ఏజెన్సీ ప్రాంతాన్ని చేర్చేలా చర్యలు తీసుకోనేందుకు డిసెంబర్ 22న జరిగే పోలవరం ఏజెన్సీ ప్రాంత బంద్ నిర్వహించాలని జిల్లా సాధన కమిటీ పిలుపునిచ్చిందనే తెలియజేశారు. ఈ బంద్ మండలంలోని ప్రజలందరూ సహకరించాలని, ప్రభుత్వ కార్యాలయాలు ,స్కూల్స్, హోటల్స్, స్వచ్ఛందంగా మూసివేసి మద్దతు తెలపాలని కోరారు. యావన్మంది ప్రజానీకం బంద్ లో పాల్గొని జిల్లాకు సాధన కోసం పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమం లో కారం వెంకట్రావు, మడకం ఏసుబాబు, తదితరులు ఉన్నారు.



# ఒడిసి మండల కేంద్రంలో విద్యుత్ శాఖ అధికారుల అవినీతి బయటపడింది

**ప్రజా జ్యోతి శ్రీ సత్య సాయి జిల్లా:** ఒడిసి మండల కేంద్రంలో విద్యుత్ శాఖ అధికారుల అవినీతి బయటపడింది. డిపిలు, మీటర్ల పేరుతో వినియోగదారుల నుంచి దాదాపు కోటి రూపాయల వరకు వసూలు చేసిన విద్యుత్ అధికారులు ఆ డబ్బులను ప్రభుత్వ ఖాతాల్లో డిపాజిట్ చేయకుండా నిబంధనలను తుంగలో తొక్కినట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

రిపోర్టర్ ప్యాకేజ్ :ఒడిసి మండల కేంద్రంలో విద్యుత్ శాఖకు చెందిన కొందరు అధికారులు, లైన్‌మెన్‌లు కలిసి వినియోగదారుల నుంచి డిపాజిట్లు వసూలు చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. అయితే ఈ డబ్బులకు ఎక్కడా రిసిప్ట్ ఇవ్వకుండా, ప్రభుత్వ ఖాతాల్లో డిపాజిట్ చేయకుండా అక్రమంగా వ్యవహరిస్తున్నారనే అనుమానాలు బలపడుతున్నాయి.మీటర్లు ఇవ్వమని అడిగిన వినియోగదారులకు %“మీటర్లు ఎందుకు? మీకు మంచిదే కదా%ొ% మీటర్లు పెడితే కరెంట్ బిల్లులు వస్తాయి” అంటూ అధికారులే వినియోగదారులను భయపెట్టినట్లు బాధితులు చెబుతున్నారు. “మేమున్నంతవరకు మీకు ఎలాంటి ఇబ్బంది ఉండదు” అంటూ చట్ట విరుద్ధంగా హామీలు ఇచ్చినట్లు వినియోగదారుల వాంగ్మూలాలు ఉన్నాయి. ఈ విషయంపై ఏఈని వివరణ కోరగా%%నాకు తెలియదు, లైన్‌మెన్‌ను అడగండి” అని చెప్పగా%%లైన్‌మెన్‌ను అడిగితే%“ఏఈని అడగండి” అని ఒకరిపై ఒకరు బాధ్యత నెట్టేశారు. ఇద్దరినీ ఒకేసారి ప్రశ్నించగా%“నీకు ఏం కావాలి?” అంటూ బెదిరింపుల ధోరణిలో మాట్లాడినట్టు ఆరోపణలు ఉన్నాయి.




ఇంకా, “సుమన్ టీవీకి చెప్పుకో, నువ్వు ఏం చేయలేవు” అంటూ మీడియాను కూడా లెక్కచేయని వ్యాఖ్యలు చేసినట్టు సమాచారం. ఒడిసి మండల కేంద్రంలో కోళ్ల ఫారాలు, బేకరీలు, కార్పెంటర్ షాపులు, జనరల్ స్టోర్స్, చిన్న పరిశ్రమలుఇలా అనేక వ్యాపార సంస్థలకు మీటర్లు ఇవ్వకుండా డిపాజిట్లు వసూలు చేసి ప్రభుత్వానికి కుచ్చుటోపీ పెట్టినట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యవహారంలో వసూలు చేసిన డబ్బులు ఎక్కడికి వెళ్లాయి?ప్రభుత్వ ఖజానాకు ఎంత నష్టం జరిగింది?ఎవరి అండతో ఈ అక్రమాలు కొనసాగుతున్నాయి? దీనిపై విద్యుత్ శాఖ ఎస్సీ ని వివరణ కోరగా దాటు వేసే సమాధానం చెప్పడం జరిగింది. చిన్న పూరి గుడిసెకు ఒక నెలకి 300 - 400 బిల్లులు సామాన్య ప్రజలు చెల్లిస్తుంటే అధికారులు మామూళ్లకు అలవాటు పడి బడా బాబులకి చిన్నచిన్న పరిశ్రమలకు మీటర్లు బిగించకుండా వేలకోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం అయ్యేందుకు విద్యుత్ శాఖ అధికారులు సహకరిస్తున్నారుఈ అంశంపై వెంటనే ఉన్నతాధికారులు స్పందించి విచారణ జరిపి చేతివాటం ప్రదర్శిస్తున్న విద్యుత్ శాఖ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు........

## కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు బుడిగి రామసుబ్బారెడ్డిని పరామర్శించిన నరెడ్డి తులసిరెడ్డి



**బద్వేల్ డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి న్యూస్) :** బద్వేల్ కు చెందిన సీనియర్ రాజకీయ నాయ కుడు బుడిగి రామసుబ్బారెడ్డి ఇటీవల తిరుపతిలో గుండెకు శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటికి వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న తులసి రెడ్డి గురువారం బద్వేల్ లో బుడిగి రామసుబ్బారెడ్డిని పరామర్శించారు .ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు . బుడిగి రామసుబ్బారెడ్డి త్వరగా మామూలు పరిస్థితికి రావాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ నాయకులు అచ్యుత రాజు ,పగడాల నరసింహులు, కాంగ్రెస్ పార్టీ బద్వేల్ పట్టణ అధ్యక్షుడు పగడాల నరసిం హ,సుధాకర్ రెడ్డి, బాసు, అమర్నాథ్ రెడ్డి ,ఉత్తన్న, బండారు వెంకటేశు, చిన్నకోట్ల నాగరాజు, నామా వినయ్ రామ సుబ్బారెడ్డి పరామర్శించిన వారిలో ఉన్నారు.

## సీతాపురంలో భక్తి పారవశ్యం - ఘనంగా మూడో రోజు ‘మేలుకొలుపులు’



**ఎటపాక,ప్రజా జ్యోతి డిసెంబర్ 18:** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం టిపి వీడు పంచాయతీ సీతాపురం గ్రామంలో ధనుర్మాస మేలుకొలుపులు మూడో రోజు గురువారం భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. వేకువజామున నాలుగు గంటలకే గ్రామస్తులు నిద్రలేచి,గ్రామమంతా కలిసి మేలుకొలుపుల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటి నుంచి మహిళలు నిండు బిందెలతో నీళ్లు తీసుకొని ఆలయానికి చేరుకుని పసుపు, కుంకుమ,పూలు సమర్పించారు. అనంతరం రామాలయంలో స్వామి వారికి కర్పూర హారతులు ఇచ్చారు. భక్తుల హాజరుతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా,కార్యక్రమం సజావుగా సాగింది. గ్రామస్తులంతా ఐక్యంగా పాల్గొనడంతో సీతాపురంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. మేలుకొలుపుల కార్యక్రమం గ్రామానికి శాంతి,శుభం చేకూర్చాలని భక్తులు ఆకాంక్షించారు.

## యుటిఎఫ్ గోపవరం మండల కమిటీ ఎన్నిక

**-అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎస్.మస్తాన్ వలి, ఎం.రామచంద్రయ్య**





**బద్వేల్ డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి న్యూస్) :** యుటిఎఫ్ గోపవరం మండల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయింది. శుక్రవారం బద్వేలు లోని బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన ఆ సంఘ సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలకు జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్ పరిశీలకులుగా, జిల్లా కార్యదర్శి టి.శివ ప్రసాద్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. మండల గౌరవాధ్యక్షులుగా మాతంగి వెంకటసుబ్బయ్య, అధ్యక్షులుగా ఎస్.మస్తాన్ వలి, సహాధ్యక్షులుగా వై.వెంకటరమణ, జి.అనురాధ, ప్రధాన కార్యదర్శిగా ఎం.రామచంద్రయ్య, ట్రెజరర్ గా బి.ఓబన్న, మండల కార్యదర్శులుగా పి.మల్లేశ్వర్ రెడ్డి, కె.నరసింహులు, ఎం.రమేష్, బి.కమలమ్మ, ఎం.రమణయ్య, నరసింహులు, పి.రామనరసారెడ్డి, కె.వి.ఎన్.సాహితి జిల్లా కౌన్సిల్ సభ్యులుగా వీరదాసరి క్రిస్టఫర్, పి.తిరుపాల్ రెడ్డి, ఎం.రామచంద్రయ్య, ఎస్.మస్తాన్ వలి, పి.విశ్వనాథ్ రెడ్డి, పి.నరసింహులు, ఎ.రాఘవేంద్ర,, సి.వి.రమణ, ఎం.వెంకటసుబ్బయ్య, పి.సి.హెచ్.వెంకటరమణ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.మస్తాన్ వలి, ఎం.రామచంద్రయ్యలు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యారంగ, ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు సాగిస్తామన్నారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు, ఉపాధ్యాయుల సంక్షేమానికి తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు.

## ద్రోణాచలం సేవా సమితి కి ఉత్తమ సేవా పురస్కారం




**డోన్ - ప్రజాజ్యోతి:** నంద్యాల జిల్లా బేతంచెర్ల లైఫ్ యువనేత్ర సేవా సమితి వారి 9వ వార్షికోత్సవం బేతంచెర్ల అమ్మవారిశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ద్రోణాచలం సేవా సమితి వారు చేస్తున్న పలు సేవా కార్యక్రమాలను ప్రత్యక్షంగా, పరోక్షంగా చూస్తూ సమాజానికి ఉత్తమ సేవలు అందిస్తున్న పలువురికి సన్మానించారు. అందులో భాగంగా ద్రోణాచలం సేవా సైనికులను ముఖ్య అతిథులు గా విచ్చేసిన కర్నూల్ డి. ఎస్పీ మహబూబ్ బాషా, డోన్ డి.ఎస్పి శ్రీనివాసులు సేవా సైనికులను ఉత్తమ సేవా పురస్కారం అందించి, శాలువాతో సత్కరించారు. అహర్నిశలు సేవలందిస్తున్న సేవా సైనికులకు, సేవా సమితి ని నడిపిస్తున్న దాతలకు ఈ పురస్కారం అంకితం.

# అపోహలు నమ్మవద్దు -నాణ్యమైన వైద్యం అందిస్తున్నాం

**తొట్టిగారి పల్లె వైద్యాధికారి రాజేష్ కుమార్.**



**బద్వేల్ డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి న్యూస్) :** ఎలాంటి అపోహలు నమ్మవద్దని, ప్రజలకు నాణ్యమైన వైద్యం అందిస్తున్నామని, తొట్టిగారి పల్లె వైద్యాధికారి రాజేష్ కుమార్ అన్నారు. బద్వేల్ మండలంలో, తిప్పనపల్లె దళిత వాడలో గురువారం వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. వైద్య సిబ్బంది బుధవారం రాత్రి నుండి లార్వా, జ్వరాలపై ఇంటింటి సర్వే నిర్వహించారు. ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వారికి అవగాహన కల్పించారు. ఈ సర్వేలో పైపు లీకేజీలు, డ్రైనేజీ సమస్యలు గుర్తించి ,వెంటనే సచివాలయ సెక్రెటరీ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. ప్రతి వీధిలో తడి ప్రదేశాలలో అప్డేట్, నీటి కుంటలలో ఆయిల్ బాల్స్, వీధులలో బ్లీచింగ్ పౌడర్ చల్లించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారులు రాజేష్ కుమార్, వినయ్ కుమార్ లు మాట్లాడుతూ, గత అక్టోబర్ నుండి డిసెంబర్ కు వివిధ జబ్బులతో మృతి చెందారన్నారు. వీరిలో గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్, దీర్ఘకాలికంగా బెడ్ రిడెన్ పేషంట్లు మృతి చెందారన్నారు. సబ్ యూనిట్ అధికారి నరసింహారెడ్డి మాట్లాడుతూ, అనారోగ్యంగా ఉంటే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి పోవాలన్నారు. వైద్య సిబ్బంది పనిగంటలే కాకుండా, అవసరమైతే 24 గంటలు పని చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. ల్యాబ్ టెక్నీషియన్ మహేంద్ర రక్త పరీక్షలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిహెచ్వో చంద్రావతి, హెల్త్ ఎడ్యుకేటర్ అధికారి వెంగయ్య, హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్దన్ రావు, సి హెచ్ ఓ ప్రభావతి, ఏఎన్ఎం మల్లీశ్వరి, సచివాలయం సెక్రటరీ, ఆశలు పాల్గొన్నారు.

## డ్రగ్స్ గంజాయి జోలికి పోవద్దు మీ బంగారు జీవితాన్ని నాశనం చేసుకోవద్దు - డివైఎఫ్ఐ



**బద్వేల్ డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి న్యూస్) :** యువత మహమ్మారైన మత్తు పదార్థాల గంజాయి డ్రగ్స్ రహిత సమాజం కోసం అందరం కలిసికట్టుగా నిలబడాలని బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో తెలిసి తెలియని వయసులో యువత మత్తు పదార్థాలకు బానిస అవుతున్నారని ముఖ్యంగా గంజాయ్ డ్రగ్స్ వంటి వాటికి బానిస అవుతున్నారన్నారు అలానే పాన్ పరాకలు వేసుకొని రోడ్ల వెంట ఎక్కడ పడితే అక్కడ ఉయ్యడం వల్ల ప్రజలకు అనారోగ్యం కలగచ్చని తెలిపారు డ్రగ్స్ కు బానిస అవుతున్న యువత వల్ల ఎన్నో కుటుంబాలు బలవుతున్నాయన్నారు ఎక్కడైతే మత్తు పదార్థాలు అమ్ముతున్నారని సమాచారం రాగానే పోలీస్ డిపార్ట్మెంట్ వెళ్లి వాళ్లని అరెస్ట్ చేసి కఠినంగా శిక్షిస్తున్నారని వారు తెలిపారు డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కార్యదర్శి ఆదిల్ ఓ యువత డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాలు జోలికి పోవద్దు మీ బంగారు జీవితాన్ని నాశనం చేసుకోవద్దు అని ప్లే కార్డు పట్టుకొని ప్రతిరోజు ఉదయం ఒక గంట పాటు ప్రజల వద్దకు తిరిగి వాళ్లకు అవేర్నెస్ కల్పించడం జరుగుతుంది అవేర్నెస్ వల్ల ప్రజల్లో మార్పు రావాలని కోరుకుంటున్నాం ఇలానే డివైఎఫ్ఐ వాళ్ళు కార్యక్రమాలు చెయ్యాలని బద్వేల్ మున్సిపాలిటీ నుంచి వాళ్లకు పూర్తి సహకారం అందిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కార్యదర్శి ఆదిల్ తరుణ్ ఉపాధ్యక్షులు నాగేంద్రబాబు పట్టణ సహాయ కార్యదర్శి సుధాకర్ పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి మెగా వైద్య శిబిరం





**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు:** శ్రీ బావ సార క్షత్రియ కళ్యాణ మండపం. పామిడి నందు ఈనెల లి(21=12=25.). తేదీ ఆదివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లిబెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి. లి వారు ఉచిత కంటి మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు లైన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మరియు ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు మరియు లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రఘువీర్ మరియు లైన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు .బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి కంటి వైద్య నిపుణులు కంటి చూపు మందగించిన వారిని పరీక్షించి అవసరమైతే అన్ని రకాల లికంటి ఆపరేషన్లకు లిఉచితముగా ఆపరేషన్లు చేస్తారు .శంకర కంటి ఆసుపత్రి వారు ప్రత్యేక బస్సుల్లో బెంగళూరుకు తీసుకెళ్లి ఆపరేషన్లు అనంతరం తిరిగి గమ్యస్థానాలకు చేరుస్తారని లైన్స్ క్లబ్ సభ్యులు తెలియజేశారు కంటి వైద్య శిబిరానికి హాజరయ్యే వారు రెండు ఆధార్ కార్డు జిరాక్స్ రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలు తీసుకొని రావాలని తెలియజేశారు .ఉచిత కంటి మెగా వైద్య శిబిరాన్ని పామిడి మండల ప్రజలు మరియు పామిడి చుట్టూ ప్రక్కల ఉన్నటువంటి మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ నల్లపాటి తిరుపత నాయుడు మరియు రఘువీర్ కోరారు.

## ప్రతి బిడ్డకు పోలియో చుక్కలు అందేలా చూడండి - మున్సిపల్ కమిషనర్



**బద్వేల్ డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి న్యూస్) :** గురువారం నాడు స్థానిక ఎన్జీవో హోమ్ లో మెడికల్ ఆఫీసర్స్ నిర్వహించిన పల్స్ పోలియో అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మునిసిపల్ కమీషనర్ వి వి నరసింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రతి బిడ్డకు పోలియో చుక్కలు అందేలా చూడటంలో క్షేత్రస్థాయి సిబ్బంది వార్డు హెల్త్ సెక్రెటరీస్ మరియు మునిసిపల్ సిబ్బంది పాత్ర కీలకమని కొనియాడారు. బద్వేల్ పట్టణంలో 5 ఏళ్ల లోపు పిల్లలందరికీ 100% వ్యాక్సినేషన్ అందించడమే మన లక్ష్యమని, ఏ ఒక్క బిడ్డ కూడా మిగిలిపోకుండా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## పంట నమోదు తప్పనిసరి



**పెద్దముడియం (ప్రజా జ్యోతి వీసీ పుల్లయ్య న్యూస్):** పెద్దముడియం మండలం వ్యాప్తంగా 2025 రబీ పంట నమోదు చేయడం ప్రారంభించామని మండల ఏవో జాకీర్ షరీఫ్ తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రైతులు వేసిన పంటను తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని, భూమి పాస్ బుక్ ,వన్ బి, ఆధార్ కార్డు అందజేసి పంట వివరములు చెప్పి నమోదు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు రైతు సేవా కేంద్రంలోని వ్యవసాయ సహాయకులను సంప్రదించాలన్నారు.

# శంకుస్థాపనకు శ్రీకారం ఎమ్మెల్యే చిర్రి.

### 60 లక్షలతో డబ్ల్యూబీఎం రోడ్డుకు శంకుస్థాపన ఎమ్మెల్యే చి[్రి.



**డిసెంబర్..18(ప్రజాజ్యోతి పోలవరం ప్రతినిధి) :** పోలవరం నియోజవర్గం కొయ్యలగూడెం మండలం ఎర్రంపేట గ్రామంలో సుమారు రూ.60 లక్షల అంచనా వ్యయంతో నిర్మాణం కానున్న డబ్ల్యూబీఎం రోడ్డుకు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు గురువారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల మౌలిక వసతుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. ఎర్రంపేట గ్రామానికి ఎంతోకాలంగా అవసరమైన ఈ రోడ్డు నిర్మాణం పూర్తి అయితే ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు గ్రామ అభివృద్ధికి మరింత దోహదపడుతుందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అవసరమైన అభివృద్ధి పనులు చేపడతామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు తోట రవి, టౌన్ అధ్యక్షులు మాదేపల్లి శ్రీనివాస్,జిల్లా సంయుక్త కార్యదర్శి మద్దు తేజ,సొసైటీ అధ్యక్షులు దుగ్గిన శ్రీనివాస్, మన్నిడి సాయిబాబా, కోనా కుమార్, ఎర్రంపేట జనసేన అధ్యక్షులు కామిశెట్టి సత్యనారాయణ, సోడాసాని రాజేష్, ఉప్పు శ్రీను, మాధవరపు శ్రీను, పైలా పోసియ, కొండ్రెడ్డి పూర్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# గుత్తిలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్



**గుత్తి డిసెంబర్ 18 ప్రజా జ్యోతి న్యూస్ :** గుత్తి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా హాజరైన గుత్తి ఎస్సై సురేష్ హాజరై బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుంకన్న మరియు సైన్స్ ఉపాధ్యాయుతో కలిసి సైన్స్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు.ముందుగా విద్యార్థులు తయారుచేసిన నమూనాలను పరిశీలించారు. ఎస్సై సురేష్ మాట్లాడుతూ..విద్యార్థులలో సృజనాత్మక నైపుణ్యాలను ప్రోత్సహిస్తే వారు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారన్నారు. అనంతరం బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుంకన్న, ఉపాధ్యాయులు దేశాయి నాగరాజు, శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ మండల స్థాయిలో రాణించిన విద్యార్థులు జిల్లా స్థాయిలో ఈనెల 20 న అనంతపురం లో నిర్వహించే సైన్స్ ఎగ్జిబిషన్ లో పాల్గొంటారని తెలిపారు. మండల వ్యాప్తంగా విద్యార్థులు చేపట్టిన సైన్స్ నమూనాలు అందరిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. మండల స్థాయి నుంచి జిల్లా స్థాయికి ఎంపికైన నమూనలలో టీచర్స్ నుంచి బి.శ్రీనివాసులు, వసంత రాణి,విద్యార్థుల నమూనాలలో భార్గవి, శ్రీవత్సవ , గ్రూపులలో చక్రధర్, సంతోష్, లిఖితా,ధనుష్, తస్లిం, స్వప్న ల నమూనాలు జిల్లాస్థాయికి ఎంపికైనట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుంకన్న,చెట్నేపల్లి ప్రధానోపాధ్యాయుడు దేశాయి నాగరాజు,రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు బండి శ్రీనివాసులు, రాధిక,ఉపాధ్యాయులు శ్రీధర్ గౌడ్,శామ్యూల్ ప్రతాప్,ఖాజా బాషా మరియు మండలంలోని సైన్స్ ఉపాధ్యాయులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎస్ డి పి ఐ నాయకుడు మృతి పట్ల జేఏసీ కన్వీనర్ బీరువాన భాషా సంతాపం



**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 18 :** ఆళ్లగడ్డ మండలంలోని పెద్ద కందుకూరు గ్రామంలో ఎస్ డి పి ఐ పార్టీ నాయకుడు మృతి చెందిన సందర్భంగా ఈరోజు వారి దహన సంస్కారాలకు ఆర్లగడ్డ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బీరువాల భాష మరియు పలు కుల ప్రజాసంఘాల నాయకులు ఆయన అభిమానులు అంత్యక్రియల్లో పాల్గొనడం జరిగింది .ఎస్ డి పి ఐ నాయకుడు యూసుఫ్ ఆయన చేసిన సేవలు మరువ లేని వని ఆయన లేని లోటు జేఏసీ కమిటీకి తీరని లోటు అని ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్ డి పి ఐ నాయకుడు అతావుల్లా ఆఫీస్ సాబ్ మరియు ఆర్లగడ్డ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భరగొడ్ల హుస్సేన్ బాషా నంద్యాల జిల్లా మాలమహానాడు సెక్రెటరీ చక్రవర్తి బద్రి నారాయణ, రజకుల సంఘం ఆమడాల రమణ, బైక్ మెకానిక్ నూర్ భాషా, హుస్సేన్ మజీద్ మోర్జామ్, హుస్సేన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ కార్మికల స్వేచ్ఛా పతాక సిఐటియు ఎర్రజెండాలి

S.A. చిన్న రహిమాన్




**ప్యాపిలి డిసెంబర్ 18 ప్రజా జ్యోతి:** పని గంటల మహత్తర పోరాటంలో ఆవిర్భవించిన శ్రమజీవుల స్వేచ్ఛా పతాక సిఐటియు ఎర్రజెండా అని సిఐటియ ప్యాపిలి మండల ప్రధాన కార్యదర్శి చిన్న రహిమాన్ సహాయ కార్యదర్శి పద్మశాలి. శ్రీనివాసులు, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు హుసేన్, వడ్డే.శ్రీనివాసులు అన్నారు.సిఐటియు అఖిలభారత మహాసభల సందర్భంగా కేంద్ర కమిటీ పిలుపు మేరకు స్థానిక జలదుర్గం గ్రామంలో సిఐటియు జెండాను . చిన్న రహిమాన్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉద్యోగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు నిత్యం ఆందోళన పోరాటాలు నిర్వహిస్తున్నది .కార్మిక హక్కులు,సంక్షేమం, ప్రభుత్వ రంగ సంస్థల తో పాటు దేశీయ పరిశ్రమల రక్షణ స్వావలంబన కోసం ఐక్య పోరాటాలు నిర్వహిస్తున్నది. సంస్కరణల పేరిట ప్రజలపై పడుతున్న భారాలపై ప్రజలను చైతన్యవంతం చేస్తున్నది. స్కీం వర్కర్లు ఇతర అసంఘటితరంగ కార్మికులు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం వారు చేస్తున్న ఆందోళన పోరాటాలకు అండగా నిలుస్తున్నది.ప్రకృతి వైపరీత్యాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న సందర్భాలలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వారికి తోడ్పాటును అందిస్తున్నది.ఉద్యోగ కార్మిక హక్కుల కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్నది.అయితే కేంద్రంలో 3వ సారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం మరింత దూకుడుగా కార్మిక హక్కులపై దాడి చేస్తున్నది.కార్మిక వర్గం ప్రాణత్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి కేవలం యాజమాన్యాలకు ప్రయోజనాలు కల్పించే విధంగా 4 లేబర్ కోడ్స్ గా చట్టాలను మార్చి కార్మికులను కట్టు బానిసలుగా చేస్తున్నది. దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా అదాని అంబానీల పరం చేయడానికి తహతహలాడుతున్నది. అందుకే కార్మిక హక్కులు కాలరాసి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే విధానాలు అవలంబిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరా టాలకు సిద్ధం కావలసిన సమయం ఆసన్నమైంది. సిఐటియు ఏర్పడిన 55 సంవత్సరాల కాలంలో ఉద్యోగ కార్మిక సమస్యల పరిష్కారం కోసం హక్కులు సంక్షేమం కోసం అనేక పోరా టాలు నిర్వహించి పలు విజయాలను సాధించింది. సిఐటియు ఏర్పడిన తరువాత మొట్టమొదటిసారిగా మన రాష్ట్రంలో సిఐటియు అఖిలభారత 18వ మహాసభలు విశాఖపట్నంలో నిర్వహించ తలపెట్టింది.ఈ మహాసభలకు దేశంలోని 29 రాష్ట్రాల ప్రతినిధులు, కేంద్ర పాలిత ప్రాంతాల కార్మిక ప్రతినిధులు, పరిశీలకుల తో పాటు పలు దేశాల నుండి సౌహార్ధ ప్రతినిధులు హాజరు అవుతున్నారు.కనుక విశాఖలో జరిగే సిఐటియు అఖిలభారత మహాసభల లో భాగంగా జనవరి నాలుగున జరిగే బహిరంగ సభకు కార్మిక వర్గం పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమమూలో తలారి నబి, తలారి హుస్సేన్, ఆశ వర్కర్ సునీత, ఆటో వర్కర్ భాష, కూరాకుల శ్రీనివాసులు, సుబ్బారెడ్డి, అంజి, పరిశుద్ధ కార్మికుడు పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయం గాడి తప్పుతోందా.?

### ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న సచివాలయ సిబ్బంది...
### మండల కార్యాలయాలకే పరిమితమవుతున్న ఇంచార్జి వి ఆర్ ఓ లు
### బిక్కమొహం వేస్తున్న గ్రామీణ రైతులు..
### పర్యవేక్షించని ఉన్నతాధికారులు..
### ఇబ్బందుల్లో ప్రజలు...

**ప్యాపిలి డిసెంబర్ 18 ప్రజా జ్యోతి:** నలభై ఏళ్ల క్రితం పరిపాలన సౌలభ్యంగా ఉండాలని ప్రభుత్వ సేవలు ప్రజలకు అందుబాటులోకి తీసుకెళ్లడానికి నాటి ప్రభుత్వం దూరాలోచనతో మండల వ్యవస్థను ప్రవేశపెట్టారు. 2019లో పరిపాలనను మరింత చేరువగా గ్రామస్థాయికి చేర్చాలన్న సదుద్దేశంతో సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారు. జిల్లాలోని సచివాలయాల్లో పాలన గాడి తప్పుతోంది. ఉద్యోగులు సమయ పాలన పాటించక ఇష్టానుసారంగా విధులకు హాజరవుతున్నారు. సిబ్బంది స్థానికంగా ఉన్న నాడే సేవలు సకాలంలో అందే అవకాశం ఉంది. ఉద్యోగం ఒకచోట నివాసం దూరంగా మరోచోట ఉండటంతో సేవలకు అంతరాయం..వివిధ పనుల నిమిత్తం కార్యాలయాలకు వచ్చే ప్రజలు సిబ్బంది రాకపోవటంతో పడిగాపులు కాయాల్సిన దుస్థితి. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపించటంతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బంది.సచివాలయ వ్యవస్థ పర్యవేక్షణకు ప్రభుత్వం మండల స్థాయిలో ప్రత్యేకంగా 25 డిప్యూటీ ఎంపీడీవోలను నియమించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సచివాలయ ఉద్యోగుల సర్దుబాటు కోసం సచివాలయాలను ఏ, బీ, సీలుగా వర్గీకరించింది. బయో మెట్రిక్ వ్యవస్థను తెచ్చినా కొన్ని చోట్ల తీరు మారటం లేదు.సచివాలయ ఉద్యోగులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. సమయ పాలన లేకుండా విధులకు హాజరు అవుతున్నారు. ఉదయం 10 గంటలకు రావాల్సిన సచివాలయ ఉద్యోగులు దూర ప్రాంతాల నుండి వస్తుండటంతో ఉదయం 11.30 గంటలకు విధులకు చేరుకుంటున్నారు. గ్రామ, వార్డు సచివాలయాలకు వెళ్లిన ప్రజలు కుల, ఆదాయ, జనన మరణ సర్టిఫికెట్ల కోసం వ్యవసాయ పనులను మానుకుని పడిగాపులు కాయవలసి వస్తుంది.జిల్లా, మండల స్థాయి ఉన్నతాధికారులు సచివాలయాలను తనిఖీలు చేయకపోవడంతో ఉద్యోగులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ప్రజా సంఘాల వారు ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రతి గ్రామంలో సచివాలయాలు ఏర్పాటు అయ్యాక ప్రతి గ్రామంలో ఒక కార్యాలయం, 10 శాఖలకు సంబంధించిన ఉద్యోగులు, ప్రజల గడప వద్దకు సేవలు సకాలంలో సేవలు అందించాలని ఆనాడు ఏర్పాటు చేసిన గడప వద్దకు పాలన ఓ రంగుల కలగా మారింది. వైసీపీ ప్రభుత్వంలోనే సచివాలయాల వ్యవస్థ గాడి తప్పింది. సచివాలయాలకు రంగులు మార్చడంలో చూపిన శ్రద్ధను పింఛన్ల మంజూరుకు చూపటం లేదు. పింఛన్లకు, సేవలకు వాలంటరీలు లబ్ధిదారుల నుండి మామూలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. నాటి నుంచి నేటి వరకు గ్రామ, వార్డు సచివాలయాలను తనిఖీలు చేసే అధికారులు లేకపోవడం, మండల అధికారులు, మున్సిపల్ అధికారులు తమ విధుల్లో తలమునకలు అవుతుండటంతో నిర్దిష్ట పర్యవేక్షణా లోపంతో లోపభూయిష్టంగా మారింది. విసుగు చెందిన ఆశావాహులు జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించే కలెక్టరేట్ పీ జీ ఆర్ ఎస్ లో చేసే ఫిర్యాదులు, అర్జీల సంఖ్య ప్రతివారం గుట్టలు కొండలయ్యే అన్నట్లు క్రమేపి పెరిగి పోతున్నాయి.

**ప్రజాక్షేత్రంలో గ్రామాల్లో కనిపించాల్సిన సిబ్బంది తీరు**
జిల్లాలో పనిచేసే అనేకమంది వీఆర్వోలు గ్రామంలో కనిపించక కేవలం మండల కార్యాలయాలకి పరిమితమయ్యారు. మండల కార్యాలానికి వెళ్ళి కనిపించని వీఆర్వో కు చరవానిలో అడిగితే గ్రామంలో ఉన్నామని, గ్రామానికి రాలేదని అడిగితే మండల కేంద్రంలో ఉన్నామని సమాధానం ఇస్తూ పనులు కార్యరూపం దాల్చనీయక కాలయాపన చేస్తూ ప్రతి సచివాలయానికి ఉదయం 10గంటలకు హాజరు కావాల్సిన ఇంచార్జి వీఆర్వోలు, డైరెక్టుగా మండల కార్యాలయానికి వెళ్తున్నారు.ఏ గ్రామం కు వెళ్ళాలి అని వారికి అర్థం కాక జుట్టు పీక్కుంటున్నారుప్రజలకు సేవ చేయాల్సిన ఉద్యోగులు పనివేళలు తప్పించుకుని తిరగడం ఎంతవరకు సమంజసమని ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. మీసేవ ద్వారా వచ్చిన దరఖాస్తుల్లో వాటా ఉండటంతో వాటి సేవలను పరిష్కరించి, సచివాలయ దరఖాస్తులను తిరస్కరణకు గురిచేయడంతో వీఆర్వోలు తమ పనిలో సఫలీకృతమయ్యారు. కనీసం ఉదయం 10గంటల నుంచి 1గంటల వరకు అయినా నిర్దిష్టంగా సచివాలయంలో వీఆర్వోలు అందుబాటులో ఉంటే గ్రామ స్థాయిలో అన్ని సమస్యలకు పరిష్కారం అవుతాయని గ్రామ ప్రజలు అభ్యర్థిస్తున్నారు.

**ఎక్కడి నుంచైనా బయో మెట్రిక్..** గత ప్రభుత్వం ప్రతి గ్రామానికి ఒక సర్వేయర్‌ను నియమించింది. ఆతర్వాత అగ్రికల్చర్ రీసర్వే మొదలు కావడంతో సర్వేయర్లను రంగంలోకి దింపింది. వారు ఎక్కడి నుంచైనా బయోమెట్రిక్ హాజరు నమోదుచేసే అవకాశం కల్పించడంతో వారు సచివాలయాలకు ఎగనామం పెడుతూ విధులకు వీడ్కోలు చెప్పారు. ఎప్పుడు వస్తారో వాళ్ళకే అర్థం కావడం లేదుఇక గ్రామంలో విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకు ఎనర్జీ అసిస్టెంట్ ఉండేవారు. సచివాలయ సిబ్బంది జీత భత్యాలు, పంచాయతీ కార్యదర్శుల చేతిలో ఉండేవి. ఎనర్జీ అసిస్టెంట్ జీతం మాత్రం వారి మాతృ శాఖ ఇచ్చేది. దీంతో వారు సచివాలయానికి శుభం కార్డు వేశారు.

**మహిళా పోలీసు కొలువు..** సచివాలయం ఏర్పాటైన నాటినుంచి సరైన జాబ్‌చార్ట్ లేక, విధులు కేటాయించక విలువైన మానవ వనరులు వృథా అయిన కొలువు మహిళా పోలీసు. అనంతరం ఈ కొలువు పేరును గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శిగా మార్చరే తప్ప విధి విధానాలు, నిర్వహించవలసిన బాధ్యతలు ఏమీ చేయాలో ఎవరి వద్ద స్పష్టమైన సమాధానం లేదు. పోలీసు ఉద్యోగానికి కావాల్సిన శారీరక దారుఢ్య అర్హతలు వీరికి లేవు. వీరిని ఏ శాఖకు కేటాయించాలన్న సందిగ్ధత ఇప్పటికీ నెలకొని ఉంది. ఇది విధి నిర్వహణ లేని కొలువుగా, ఒక అతిథి కొలువగా మిగిలిపోయింది.

**బీఎల్వోలుగా నియామకం..** సచివాలయ ఉద్యోగులు వచ్చాక ఎన్నికల విధుల్లో భాగస్వామ్యం చేస్తూ వారిలో మెజార్టీ సిబ్బందిని బూత్ లెవెల్ అధికారులుగా (బీఎల్వో) నియమించారు. తమకు బీఎల్వో డ్యూటీ ఉందని సిబ్బంది సచివాలయానికి హాజరు కావడం తగ్గించారు. గ్రామాల్లో తాగునీటి సరఫరా ట్యాంకులను పరిశుభ్రపరచడం, మురికి కాలువల నిర్వహణ బాధ్యత ఇంజనీరింగ్ అసిస్టెంట్‌ది. వారు ఈ పనులు పంచాయతీ కార్యదర్శులకు సంబంధించినవి అంటూ ఒకరి మీద మరొకరు నెపం వేస్తూ తప్పించుకు తిరుగు వాడు ధన్యుడు సుమతి అన్నట్లు వ్యవహరిస్తున్నారు.

**డిప్యుటేషన్‌లో ఉద్యోగులు...** డివిజనల్ స్థాయిలో డివిజన్ అభివృద్ధి అధికారులను గత ప్రభుత్వం నియమించింది. ఈ కార్యాలయానికి సిబ్బందిని కేటాయించక ఇబ్బందిని మిగిల్చింది. ఆయా అధికారులు 10 మందికి పైగా సచివాలయ సిబ్బందిని డిప్యుటేషన్‌పై తీసుకున్నారు. దీంతో సచివాలయాల్లో సేవలు అందించే వారు లేక అవి వెలవెలబోయాయి. జిల్లా పంచాయతీ, రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు కూడా సచివాలయ సిబ్బందిని తీసుకున్నాయి. సచివాలయ సేవలు లభించక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**డిప్యూటీ ఎంపీడీవోల నియామకం ...** సచివాలయ వ్యవస్థను పర్యవేక్షించేందుకు ప్రభు త్వం మండల స్థాయిలో ప్రత్యేకంగా 25 డిప్యూటీ ఎంపీడీవోలను నియమించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సచివాలయ ఉద్యోగుల సర్దుబాటు కోసం సచివాలయాలను ఏ, బీ, సీ లుగా వర్గీకరించినప్పటికీ కొన్నిచోట్ల ఉద్యోగుల వ్యవహార తీరు మారటంలేదు. నగరాల్లో నోడల్ అధికారులను నియమించింది. వీరి ఆగమనంతోనైనా సచివాలయ సిబ్బంది వ్యవహార తీరును పర్యవేక్షించి ఉద్యోగుల మెడలో గంట కడతారేమోననే ఓ ఆశ జనాల్లో నెలకొంది.

**విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు..** ప్రభుత్వ నిబంధనలు ప్రభుత్వ సిబ్బందితో పాటు, సచివాలయ సిబ్బంది పాటించాలి. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటాం. వారు ప్రజలకు అందుబాటులో ఉండాలి. గ్రామ, వార్డు సచివాలయ పర్యవేక్షణ అధికారులు నిర్దిష్ట ప్రణాళికలతో తనిఖీలు చేయాలి.విధులకు గైర్హాజరవుతూ, సమయపాలన పాటించక రైతులను, పేద ప్రజలను తమ అలసత్వంతో, నిర్లక్ష్యంతో ఇబ్బందులకు గురిచేస్తున్న సిబ్బంది పట్ల ప్రణాళికా బద్ధంగా నిర్దిష్ట పర్యవేక్షణతో తనికీలు నిర్వహించి తమకు సత్వర కార్యాచరణ జరిగేలా చూడాలని,పన్నులు కడుతూ ప్రభుత్వ సిబ్బందికి పరోక్షంగా జీత భత్యాలు అందిస్తున్న ప్రజలకు సేవనందించాలనే మానవతా దృక్పథంతో వ్యవహరించాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రత్యేక విద్యుత్ ఆదాలత్ కార్యక్రమం

**డోన్ ప్రజా జ్యోతి :**
పట్టణ కరెంట్ కార్యాలయం నందు జరిగిన ప్రత్యేక విద్యుత్ అదాలత్ కార్యక్రమాన్ని డోన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కమలాకర్ రావు అధ్యక్షతన వహించారు.అదాలత్ చైర్మన్ చైర్ పర్సన్ శ్రీనివాస ఆంజనేయ మూర్తి ప్రారంభించారు. విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక విద్యుత్ అదాలత్ ని నిర్వహిస్తారు. ఈ అదాలత్ లలో విద్యుత్ బిల్లులు, మీటర్ రీడింగు, కనెక్షన్లు, సింగిల్ ఫేజ్, త్రీ పేజ్ సమస్యలు, విద్యుత్ సరఫరా లో అంతరాయాలు వంటి వివిధ సమస్యలపై వినియోగదారులు మా ఫిర్యాదులను సమర్పించి, తక్షణ ఉపశమనం పొందవచ్చని అధికారులు తెలిపారు. ఇందులో ఐదు సమస్యలు చైర్ పర్సన్ ముందుకు వినియోగదారులు తీసుకురాగా అందులో ఒకటి డోన్ పట్టణంలోని మాదన్న నగర్ ప్రాంతానికి చెందిన లక్ష్మీ నారాయణ అనే వినియోగదారుడు మా ప్రాంతంలో లో వోల్టేజ్ సమస్య ఉందని పరిష్కరించాలని కోరడం జరిగింది. దానికి స్పందించిన చైర్పర్సన్ వెంటనే విద్యుత్ అధికారులకు ఆదేశించడం జరిగినది. ఈ కార్యక్రమంలో విద్యుత్ అదాలత్ సభ్యులైన ఆర్థిక సభ్యులు మధు కుమార్, సాంకేతిక సభ్యులు శ్రీనివాస బాబు, స్వతంత్ర సభ్యులు విజయలక్ష్మి, మరియు డివిజన్లోని డీఈఈలు నాగేంద్ర,మధుసూదన్ రెడ్డి, మరియు ఏఈలు నాగేశ్వర రెడ్డి, గజప్ప, ఏ ఏ ఓ చంద్రశేఖర్ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి ఉత్తీర్ణత శాతం పెంచడమే ప్రభుత్వ లక్ష్యం.

### జిల్లా డిప్యూటీ సీఈవో మోహన్ రావు

**ఆత్మకూరు ఆర్.సి ఇంచార్జ్, డిసెంబర్ 18,ప్రజా జ్యోతి న్యూస్** :రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులలో ఉత్తీర్ణత శాతం పెంచడానికి ప్రత్యేక చర్యలు చేపట్టింది.అందులో భాగంగా మరో వంద రోజుల్లో 10వ తరగతి పరీక్షలు ఉన్నందున పదో తరగతి విద్యార్థులు ఉన్న ప్రతి పాఠశాలకు ప్రత్యేక అధికారిని నియమిస్తూ విద్యార్థులలో ఉత్తీర్ణశాతం పెంచేందుకు ప్రణాళిక రూపొందించింది.గురువారం ఆత్మకూరు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ రాజ్ జిల్లా డిప్యూటీ సీఈవో మోహన్ రావు ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆత్మకూరు తాహసిల్దార్ పద్మజా, ఎంపీడీవో రఫీ ఖాన్, మండల ఎంఈఓ కె.చలపతితో పాటు మండలంలోని పదవ తరగతి విద్యార్థులు ఉన్న 13 పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మరియు 13 పాఠశాలలకు ప్రత్యేకంగా నియమించబడిన 13 మంది ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఈవో మోహన్ రావు కార్యక్రమంలో పాల్గొన్న వారిని ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకునేలా పదవ తరగతి విద్యార్థులలో చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించేలా చర్యలు చేపట్టి ఉత్తీర్ణత శాతాన్ని పెంచడం కోసమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఇప్పటివరకు ఎప్పుడూ లేని విధంగా ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనపరిచి ఉత్తీర్ణత శాతాన్ని పెంచేలా వివిధ శాఖలకు చెందిన అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని వీరు తరచూ పాఠశాలను సందర్శిస్తూ విద్యార్థులకు పలు సూచనలు చేస్తారని తెలిపారు. పలువురు హెడ్మాస్టర్లు అడిగిన ప్రశ్నలకు మోహన్ రావు సమాధానం తెలిపారు.



## రోటరీ క్లబ్ సహకారంతో మున్సిపల్ సానిటరీ సిబ్బందికి 239 ఉచిత రైన్ కోట్లు పంపిణీ చేసిన గుమ్మనూరు నారాయణ స్వామి




**గుంతకల్లు డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కార్యాలయ సిబ్బంది మరియు రోటరీ క్లబ్ నిర్వాహకుల కోరిక మేరకు దాత చికోరి మేనేజింగ్ డైరెక్టర్ సత్రశాల జగదీష్ గుప్తా మునిసిపల్ సానిటరీ సిబ్బం దికి ఉచిత రైన్ కోట్ పంపిణీ నిర్వహించారు.ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా గుంతక ల్లు మండల ఇన్చార్జ్ గుమ్మ నూరు నారాయణ స్వామి పాల్గొని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గుమ్మనూరు నారాయణస్వామి మాట్లాడుతూ మునిసిపల్ సానిటరీ సిబ్బంది ఎండ, వానలకు తడిసి పట్టణ పరిశుభ్రతకు దోహదపడు తున్న వారికి దృష్టిలో పెట్టుకు ని వారి కి సహాయం చేయడా నికి ముందుకు వచ్చి రైన్ కోర్టు అందించిన సత్రశాల జగదీష్ గుప్తా మరియు వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటు న్నాను. గతం లో గుంతకల్లు మున్సిపాలిటీ చాలా అద్వాన స్థితిలో ఉండేది.ఇప్పుడు శాసనసభ్య లు గుమ్మనూరు జయరాం సూచనలతో టీం వర్క్ తో మున్సిపల్ సానిటరీ సిబ్బంది మరియు కార్యాలయ సిబ్బంది వారు సమిష్టిగా పనిచేస్తూ గుంతకల్లు మున్సి పాలిటీ పట్టణాన్ని శుభ్రంగా ఉంచడం లో విజయం సాధిం చడం జరిగింది.సానిటరీ సిబ్బంది మన రోజు వారి దినచర్యలో భాగమయ్యారు మన పరిసరా ల పరిశుభ్రత ఉండడంవల్ల ప్రజలు అనారో గ్యా పాలు కారు.మన మున్సి పాలిటీ మరింత పరిశుభ్రంగా తీర్చిది ద్దుకొని రాష్ట్రంలోనే క్లీన్ అండ్ గ్రీన్ మున్సిపాలిటీగా పేరుపొం దాలని కోరారు.

## మండలంలోని అన్ని హైస్కూల్స్ లోని విద్యార్థులందరూ ఉత్తమ ఫలితాలు సాధించడంలో కృషి చేయాలి

### :మండల ప్రత్యేక అధికారి మోహన్ రావు




**అనంతసాగరం డిసెంబర్ 18,ప్రజా జ్యోతి న్యూస్ :** మండలంలోని అన్ని హైస్కూల్స్ లోని విద్యార్థులందరూ ఉత్తమ ఫలితాలు సాధించడంలో కృషి చేయాలని హై స్కూల్స్ ప్రధానోపాధ్యాయులను, మండల స్థాయి అధికారులను మండల ప్రత్యేక అధికారి మోహన్ రావు కోరారు. జిల్లా కలెక్టర్ సూచనలు మేరకు పదవ తరగతి విద్యార్థులకు వందరోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు చేయుట గురించి ప్రధానోపాధ్యాయులు మరియు మండల స్థాయి అధికారులతో గురువారం అనంతసాగరం ఎంపీడీఓ కార్యక్రమంలో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రతి విద్యార్థికి జీవితంలో టెన్త్ క్లాస్ అనేది ముఖ్యమైన మలుపు అని, వారు ఉన్నత స్థానానికి చేరుకోవడానికి ఇది తొలి మెట్టు అవుతుందని అటువంటి చిన్నా రుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అధికారులు వారికి సరైన అవగాహన కల్పించి ప్రోత్సహించాలని తెలిపారు. ఈ వందరోజుల పర్యవేక్షణలో ప్రతి విద్యార్థి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించే విధంగా అందరూ వారి వంతు కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతసాగరం మండలంలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా కలెక్టర్ గారి మార్గదర్శకత్వంలో అందరూ కలిసి పనిచేయాలని తెలిపారు. ఎంపీడీవో, ఎంఈఓ, ప్రత్యేక అధికారులుగా నియమించబడిన మండల స్థాయి అధికారులు, ప్రధానోపాధ్యాయులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## లక్కిరెడ్డిపల్లె సీఐ గా బాధ్యతలు స్వీకరించిన కృష్ణంరాజు నాయక్ ను కలిసిన బలిజ సంఘం నాయకులు




**లక్కిరెడ్డిపల్లి డిసెంబర్ 18 ప్రజా జ్యోతి :** లక్కిరెడ్డిపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన కృష్ణంరాజు నాయకులు మర్యాద పూర్వకంగా కలిసిన నవ్యాంధ్ర బలిజ సంఘం నాయక్ సిఐ కృష్ణంరాజుని శాలువా కప్పి స్వీట్ బాక్స్ ఇచ్చి ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కావాలి ఆంజనేయులు, యనమల విశ్వనాథ్,చంద్ర, వరుణ్ గంటా వెంకటకృష్ణ, ధన కుమార్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## శిల్ప కళాకారులకు కిట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ



**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 18 :** ఆళ్లగడ్డ పట్టణంలో గురువారం ఆంధ్రప్రదేశ్ హస్తకళా అభివృద్ధి సంస్థ ఏపీ హెచ్ డి సి చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఆళ్లగడ్డ శిల్ప కళాకారులకు టూల్ కిట్లను , ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తో కలిసి పంపిణీ చేశారు. శిల్ప కళాకారులకు 50 మందికి కిట్లు పంపిణి చేశారు. అనంతరం జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో చైర్మన్ హరిప్రసాద్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో గతంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం కళాకారులను ఏమాత్రం పట్టించుకోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హస్త కళలు చేనేత రంగ అభివృద్ధిపై దృష్టి సారించి విశేష కృషి చేస్తున్నారని చైర్మన్ ప్రశంసించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కూడా రాష్ట్రానికి ఎంతో సహాయ సహకారాలు అందిస్తున్నారని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఆళ్లగడ్డ శిల్పకళలకు ప్రపంచవ్యాప్తంగా ఎంతో గుర్తింపు లభించిందని తెలిపారు.లేపాక్షి హ్యాండీక్రాఫ్ట్స్ ద్వారా ఆళ్లగడ్డ శిల్పకలను మరింత అభివృద్ధి చేస్తామని చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు ఇరిగల రాంపుల్లారెడ్డి, ఇరిగెల నారాయణరెడ్డి , విశ్వనాథరెడ్డి, ఇరిగల ప్రతాపరెడ్డి, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## చీకట్లో మగ్గుతున్న గ్రామాలు

### మా గ్రామాలపై కనికరం చూపండి సారో..



**నందవరం డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి)** :మండల పరిధిలోని ఆయా గ్రామాలలో వీధిలైట్ల పై పంచాయతీ అధికారులు చొరవ చూపకపోవడంతో మండల పరిధిలోని చాలా గ్రామాలలో వీధిలైట్లు లేక చీకట్లో పల్లె ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. రాత్రిపూట ఏ దిక్కు నుంచి విష సర్పాలు వస్తున్నాయో.. గుర్తుతెలియని వ్యక్తులు ఎవరు వస్తున్నారో తెలియని పరిస్థితిలో ప్రజలు సతమతమవుతున్నారు. పలు గ్రామాలలో విధి దీపాలు లేక రైతులు పండించుకున్న పత్తి ని గుర్తుతెలియని వ్యక్తులు దొంగలిస్తున్న సంగతి ఇదివరకే సోమలగూడూరు గ్రామాంలో జరిగిన సంఘటన మండల ప్రజలందరికీ తెలిసిందే. అధికారులు నిర్లక్ష్యం వహించకుండా వీధిలైట్లను ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు సరైన సౌకర్యాలను అందించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. అలాగే పంచాయతీ నిధులు గ్రామాల అభివృద్ధికి వస్తున్న పంచాయతీ అధికారులు, గ్రామ సర్పంచులు నిర్లక్ష్యం వలన చీకట్లో మగ్గుతున్నామని ప్రజలు ఆరోపిస్తున్నారు.సిపిఎం మండల నాయకులు సి. గురు శేఖర్ మాట్లాడుతూ సంబంధిత అధికారులు గ్రామాలలో వీధిలైట్లు వేయించాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు, ప్రజా జ్యోతి దినపత్రిక మండల ప్రజా పరిషత్ అధికారులను చరవాణితో వివరణ కోరగా స్పందించకపోవడం గమనార్హం..



సి.గురుశేఖర్

## చిన్నారులకు పౌష్టికాహారము క్రమం తప్పకుండా ఇవ్వాలి... తహసీల్దార్ ధోని ఆల్ఫ్రెడ్.



**రుద్రవరం ప్రజాజ్యోతి న్యూస్ డిసెంబర్ 18 :** అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు పౌష్టిక ఆహారము క్రమం తప్పకుండా ఇవ్వాలని తాసిల్దార్ ధోని ఆల్ఫ్రెడ్ అన్నారు. గురువారం మండలంలోని ఎర్రగుడిదిన్నెగ్రామం లో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ చిన్నారులతో మాట్లాడి వారు చెప్పిన రైమ్స్ మొదలగునవి విన్నారు. చిన్నారులు ఆరోగ్యంగా చలాకీగా ఉన్నారన్నారు. మొత్తం 14 మందికి గాను 6 మంది పిల్లలు అంగన్వాడి కేంద్రానికి వచ్చారన్నారు. తాను సందర్శించిన సమయములోఉదయం చలిగా ఉన్నందు వలన మిగతా చిన్నారులు ఆలస్యంగా వస్తారని అంగన్వాడి కార్యకర్త చెప్పారన్నారు. చిన్నారులకు శుచి, శుభ్రంగా ఉండే ఆహార పదార్థాలు ఇవ్వవలసినదిగా కార్యకర్తకు సూచించామన్నారు. ఆయన వెంట రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## వెంకయ్య స్వామి సన్నిధిలో గిరిజన సమ్మేళనం.



### సింహపురి వైద్య సేవాసమితి.

**ముత్తుకూరు, డిసెంబర్ 18( ప్రజా జ్యోతి)** గొలగమూడి కేంద్రంగా భగవాన్ వెంకయ్య స్వామి సన్నిధిలో ఈనెల 28వ తేదీన సింహపురి వైద్య సేవా సమితి- జయభారత్ ఆధ్వర్యంలో గిరిజన సమ్మేళనం నిర్వహిస్తున్నామని హాస్పిటల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ వెంకటేష్ తెలియజేశారు. గురువారం మండలంలోని బాల సంస్కార కేంద్రాల్లో( సాయం బడి) ఆయన పర్యటించారు. సమ్మేళన కార్యక్రమానికి ప్రతి ఒక్కరు తరలిరావాలని విద్యార్థుల తల్లిదండ్రులను కుటుంబ సభ్యులను ఆహ్వానిస్తూ పిడతా పోలూరు, ముసునూరు వారి పాలెం, గాదెల వాగు, కోమటి గుంట, పడమటి నాగల దొరువు ప్రాంతాల్లో పర్యటించి ఆహ్వాన పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమం బాల సంస్కార కేంద్రాల ప్రముఖ్ లు సమక్షంలో జరిగింది. కార్యక్రమంలో సాయం బడి పరిరక్షకులు పవన్ కుమార్ ప్రజాపతి, కుమార్ తదితరులు పాల్గొన్నారు

## బ్రహ్మ దేవి, మామిడిపూడిలో రెండు స్క్రబ్ టైపస్ కేసులు.

**ముత్తుకూరు ,డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ దేవి కృప సమాచారం మేరకు గురువారం బ్రహ్మ దేవి, మామిడిపూడి గ్రామాల్లో రెండు స్క్రబ్ టైపర్స్ ఫీవర్ కేసులు నమోదు కావడం జరిగింది. ఈ విషయాన్ని నిర్ధారించారు. ఫీవర్ సోకిన రోగులకు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని మెడికల్ ఆఫీసర్ పేర్కొన్నారు.

## పంచాయతీ వార్డు సభ్యుడు బి కన్నయ్య మృతి.



**ముత్తుకూరు, డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి)** బ్రహ్మదేవి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామపంచాయతీ పాలకవర్గంలో నాలుగో వార్డుసభ్యుడైన బట్టి కాల కన్నయ్య(60) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. ఈ విషయాన్ని కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు ఆయన మృతదేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. స్థానిక సర్పంచి సుధాకర్ తో పాటు ప్రజాప్రతినిధులు విచారం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

## పారిశుధ్య కార్మికులతో పెట్టుకోవద్దు.

### జిల్లా నాయకులు కే శ్రీనివాసులు.




**ముత్తుకూరు, డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి)** హామీలు అమలు చేయమని ఆందోళన చేసిన పారిశుధ్య కార్మికులను రెచ్చగొట్టి అశాంతి వాతావరణాన్ని సృష్టించి పోలీసులు చేత అరెస్ట్ చేయించడం ఎంతవరకు న్యాయమని కార్మికులతో పెట్టుకోవద్దు అంటూ నెల్లూరు మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సంఘం నాయకులు కత్తి శ్రీనివాసులు హెచ్చరించారు. ఆందోళన చేస్తున్న కార్మికులను గురువారం ముత్తుకూరు పోలీస్ స్టేషన్ ప్రాంతానికి ప్రభుత్వం తరలించింది. ఈ సందర్భంగా ముత్తుకూరులో ఆయన మాట్లాడారు. డిమాండ్ల పరిష్కారం చేయకుండా కార్మికులను ఇబ్బంది పెట్టడం సరైన చర్య కాదు అన్నారు. అరెస్టులు ఉద్యమాన్ని నిలువరించలేవని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, సిపిఎం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రైతుకు అందుబాటులో ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం



**లక్కిరెడ్డిపల్లె డిసెంబర్ 18 ప్రజా జ్యోతి :** లక్కిరెడ్డిపల్లి మండలం గాండ్లపల్లి గ్రామంలో జై శ్రీరామ్ బి ఆర్ సి బయో రిసోర్స్ సెంట్టర్ యమ్. శ్రీనివాసులు షాప్ ఓనర్ పి యమ్ డి ఎస్ కిట్లు కరీఫ్ ప్రధాన పంటలో ఆర్ డి యస్ పలుపంటలు విత్తనాల కిట్లు రబి వేరుశనగ లొ పలుపంటలు కిట్లు ఇవన్నీ బి ఆర్ సి సెంట్టర్ తయారు చేసినము ఈ ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రంలో కాషాయాలు, ద్రావణాలు, గ్రోత్ ప్రమోటర్స్, కిచెన్ గార్డెన్స్ విత్తనాలు పీఎండ్స్ కిట్స్,ఆర్ డి ఎస్ కిట్స్ రైతుకు అందుబాటులో పెట్టడం జరిగింది ఈరోజు బ్రాహ్మాస్త్రం 5 రకాల ఆకులు 40 కేజీలు మెత్తగా పొడి చేసి మూడు పొగ్గులు వచ్చే తట్టు ఉడికి ంచటం జరిగింది పురుగుకు తెగులుకు 100 లీటర్లు నీటిలో 3 లీటర్లు కలిపి స్ప్రె చేవచ్చునుఈకార్యక్రమ%శీ%లో ఎం స్వాతి చంద్రమోహన్ రెడ్డి,గంగిరెడ్డి విరరెడ్డి యన్ యఫ్ యఫ్ నవ్య, హర్ష మరియు రైతులు తదితరులు హాజరయ్యారు

# 27వ తేదీన శ్రీ అనంతపురం గంగమ్మ తల్లి దేవస్థానం బహిరంగ వేలం పాట






**లక్కిరెడ్డిపల్లి డిసెంబర్ 18 ప్రజా జ్యోతి :** లక్కిరెడ్డిపల్లి మండలం అనంతపురంలో వెలసిన శ్రీ అనంతపురం గంగమ్మ తల్లి దేవస్థానం నందు అంగరంగ వైభవంగా జరిగే గంగమ్మ జాతరకు డిసెంబర్ 27వ తేదీన 11 గంటలకు బహిరంగ వేలం పాట జరుగుతుందని దేవస్థానం కార్యనిర్వాహక కార్యదర్శి కే శ్రీనివాసులు ప్రకటనలో తెలియజేశాడు జాతర మూడు రోజులు మాత్రమే వుంటాయి టోల్గేట్ వసూలు చేసుకునే హక్కు, తలనీలాలకు వసూలు హక్కు, టెంకాయలు విక్రయించుకునే హక్కు జాతర మూడు రోజులు కాకుండా సంవత్సర కాలం అంతా విడుదినాలలో అంగళ్ళ టోల్గేట్, తలనిలాల సేకరణ, టెంకాయలు పూజాసామాగ్రి, పూలదండలు అమ్ముకొనుట, ఐస్ క్రీమ్స్ పై హక్కులన్నీకి బహిరంగ వేలం పాట జరుగుతుందని కే శ్రీనివాసులు తెలియజేశాడు.

# ఏపీ జెన్కో థర్మల్ కేంద్రంలో మాక్ డ్రిల్ కార్యక్రమం.




**ముత్తుకూరు ,డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి)** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రంగ విద్యుత్ సంస్థ దామోదరం సంజీవయ్య థర్మల్ కేంద్రం నందు మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని చేసామని ప్రాజెక్టు అధికారులు గురువారం తెలిపారు. సముద్ర తీర ప్రాంతం వెంబడి ఉన్నటువంటి థర్మల్ కేంద్రంలో ఉగ్రవాదులు ఏ విధంగా ఎదుర్కోవాలి అనే అంశం పైన ఈ కార్యక్రమానికి చేశామని ప్రాజెక్టు భద్రత దళాలు తెలిపినవి. పోలీస్, ఆక్టోపస్, ప్రాజెక్టు సెక్యూరిటీ, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ విభాగాలు పాల్గొన్నారు.

# మర్రిపాడు పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఆత్మకూరు డి.ఎస్.పి కె వేణుగోపాల్.



**ఆత్మకూరు డిసెంబర్ 18,ప్రజా జ్యోతి ప్రతినిధి** :మర్రిపాడు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను ఆత్మకూరు డి.ఎస్.పి కె వేణుగోపాల్ గురువారం తనిఖీ చేశారు. అనంతరం రికార్డులను పరిశీలించి సిబ్బందికి సూచనలు సలహాలు ఇచ్చారు. స్టేషన్ ప్రాంగణాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఆయన వెంట ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గంగాధర్ మర్రిపాడు ఎస్ఐ కాసుల శ్రీనివాసరావు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# టిడిపిలో చేరిన బి. విశ్వనాధ నాయక్

విజయవాడలో మంత్రి మండిపల్లె రామప్రసాద్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిక

చంద్రబాబు నాయకత్వం, సూపర్ సిక్స్ పథకాలపై విశ్వాసం



**అన్నమయ్య జిల్లా డిసెంబర్ 18 ప్రజా జ్యోతి** : అన్నమయ్య జిల్లా టి.సుండుపల్లె మండలం బాగంపల్లె గ్రామానికి చెందిన ప్రముఖ ప్రజా నాయకుడు బి. విశ్వనాధ నాయక్ టిడిపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా విజయవాడలోని రవాణా శాఖ మంత్రి మండిపల్లె రామప్రసాద్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో, మంత్రి స్వయంగా టిడిపి కండువా కప్పి విశ్వనాధ నాయక్‌కు పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ చేరిక జిల్లా రాజకీయాల్లో ప్రాధాన్యతను సంతరించుకుంది.విద్యార్థి ఉద్యమాల నుంచి రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన విశ్వనాధ నాయక్ అఖిల భారత స్టూడెంట్ యూనియన్ లీడర్‌గా గుర్తింపు పొందారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గిరిజనుల హక్కులు, సంక్షేమం కోసం ఉద్యమాలు నడిపించారు. భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి సభ్యుడిగా ప్రజా సమస్యలపై పోరాడారు. 2024 ఎన్నికల్లో రాజంపేట నియోజకవర్గం నుంచి సీపీఐ తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టిడిపి ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు పేదలు, రైతులు, యువత, మహిళలు, గిరిజనులకు మేలు చేకూర్చేలా ఉన్నాయని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దూరదృష్టి, పరిపాలనా అనుభవం, అభివృద్ధి పాలన తనను ఆకర్షించిందని తెలిపారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగస్వామిగా మారాలనే లక్ష్యంతో టిడిపిలో చేరడం ఆనందంగా ఉందని, పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో కృషి చేస్తానని విశ్వనాధ నాయక్ స్పష్టం చేశారు.

# అంగన్వాడీలకు 5జీ స్మార్ట్ ఫోన్లు,ప్రీ స్కూల్ కిట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే.

టీడీపీ ప్రభుత్వ హాయంలోనే అంగన్వాడిలకు జీతాలు పెంపు...ఎమ్మెల్యే సురేంద్ర బాబు.

మూడు సార్లు వేతనాలు పెంచి అండగా నిలిచింది టీడీపీ ప్రభుత్వమే.

అంగన్వాడి కేంద్రాల్లో పోషకాహారాలు సక్రమంగా అందేలా చూడండి...ఎమ్మెల్యే .

కోటి సంతకాల్లో జగన్ సంతకం ఉందో లేదో చూడాలి...

కృతజ్ఞతగా థ్యాంక్యూ సీఎం థ్యాంక్యూ ఎమ్మెల్యే అంటూ ప్లకార్డులు ప్రదర్శించిన అంగన్వాడి టీచర్లు.





**కళ్యాణదుర్గం : డిసెంబర్ 18,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్.** : నేడు ప్రజావేదిక నందు కళ్యాణదుర్గం, కంబదూరు సెక్టార్ల అంగన్వాడీలకు 5జీ స్మార్ట్ ఫోన్లు,ప్రీ స్కూల్ కిట్లను పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సీనియర్ నాయకులు మోరెపల్లి చౌలం మల్లికార్జున,మున్సిపల్ చైర్మన్ తలారి గౌతమి సోమశేఖర్,మార్కెట్ యార్డు చైర్మన్ గోళ్ళ లక్ష్మీదేవి రమేష్,మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ కర్లకుంట రామాంజనేయులు,మాజీ కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ డీకే రామాంజనేయులు,సీడీపీఓలు క్ష్మీప్రసన్న,పద్మావతి,మున్సిపల్ కమీషనర్ వంశీ కృష్ణ భార్గవ్ పాల్గొని పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థికాభివృద్ధి సాధించాలి అంటే ఎన్డీఏ కూటమి ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని,రాష్ట్రం ఆర్థికంగా దివాలా తీయడానికి ముఖ్య కారకుడు కేవలం బటన్లు నొక్కి ఆ సొమ్ము ఎక్కడికి మళ్లించాడో తెలియదన్నారు.నేడు కొత్తగా కోటి సంతకాలు అంటూ వైసీపీ నాయకులు హంగామా చేస్తున్నారే తప్ప అక్కడ నలభై మంది కూడా ఉండటం లేదని,ఆ కోటి సంతకాల్లో జగన్మోహన్ రెడ్డి సంతకం ఉందో లేదో ముందు చూడాలన్నారు.జగన్ రెడ్డి ఇక ప్యాలెస్ కే పరిమితం అవుతాడని అన్నారు.రెండు రోజులు అరటి ధరలు తగ్గగానే దాన్ని కూడా రాజకీయం చేయడం కోసం రోడ్ల మీదకు వచ్చి హంగామా చేశారని నేడు ధరలు పెరిగాయి అన్నారు.గడిచిన ఐదేళ్లు వైసీపీ ఎమ్మెల్యేలే 30 మందికి పైగా అపాయింట్మెంట్ ఇవ్వలేదంటే ఎంత దారుణమో తెలుసుకోవాలని,నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు సెక్రటరియట్ లో ఉంటే చాలు ఎలాంటి అపాయింట్మెంట్ అవసరం లేకుండా నేరుగా కలుస్తున్నామని అన్నారు.అంగన్వాడీ కార్యకర్తలు నిత్యం గ్రామాల్లో అందుబాటులో ఉంటారు.కాబట్టి కూటమి ప్రభుత్వం అంగన్వాడీలకు అందిస్తున్న పోషకాహారాలు,కిట్ల గురించి వారికి తెలియజేయాలని,అలాగే ఎక్కడా కూడా వారికి అందించే పోషకాహారాలు పక్కదారి పట్టకుండా చూడాలని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం అండదండలతో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్ గారు ఒకే స్టేజ్ మీద ఉన్నప్పుడు అంగన్వాడీలు వాళ్ల ఎదురుగా ఉంటే తప్పకుండా మీ జీవితాల్లో మరింత వెలుగులు వస్తాయని,మొన్న జరిగిన కానిస్టేబుల్ నియామక పత్రాల అందజేత సందర్భంగా కానిస్టేబుల్ స్టైఫండ్ కేవలం 4500 గా ఉందని తెలిసిన వెంటనే వారికి నెలకు 12,000 రూపాయలు అందించనున్నట్లు ప్రకటించారు.అంటే అది వారి పనితనానికి నిదర్శనమని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.

# సీఎం చంద్రబాబుకు బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్

చంద్రబాబుకు అవార్డు ప్రకటించిన ఎకనామిక్ టైమ్స్ సంస్థ

చంద్రబాబుకు అవార్డు రావడం రాష్ట్రానికి గర్వకారణం

ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి రాష్ట్ర ప్రజలు మేధావులు తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రతి ఒక్కరూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు

గాజుల ఖాదర్బాషా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కుప్పం పరిశీలకులు



**అన్నమయ్య జిల్లా డిసెంబర్ 18 ప్రజా జ్యోతి :** బిజినెస్ రీఫార్మర్ ఆఫ్ ది ఇయర్ గా ప్రతిష్టాత్మకమైన అవార్డు ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు గౌరవనీయులైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి ఎకనామిక్ టైమ్స్ సంస్థ ప్రకటించినందుకు దేశంలోని ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు.గురువారం నాడు పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సంస్కరణలను పెట్టుబడులకు గాను గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ధైర్యంగా ముందుకు తీసుకెళ్లారని అందుకుగాను పారిశ్రామికవేత్తలు న్యాయవేత్తల అత్యున్నత స్థాయి జ్యూరీ ప్రశంసించిందని పాలనలో సంస్కరణలు వేగం విశ్వాసంపై చూపిన నిబద్ధతకే ఈ అవార్డు నిదర్శనమని చంద్రబాబు నాయుడు గారి వల్లే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబు నాయుడు గారి నాయకత్వం అవసరమని పెట్టుబడులు తేవడంలో పారిశ్రామికవేత్తలకు వారికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ సంస్క రనాత్మక పాలనకు చంద్రబాబు గారు ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు గతంలో కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్ కు మరియు జయశంకర్కు నిర్మల సీతారామన్ కు మరియు దేవేంద్ర పడనవిసుకు అరుణ్ జైట్లీ గారికి అవార్డులు వచ్చినాయని ఇప్పుడు ఇంతటి ప్రతిష్టాత్మకమైన అవార్డు రావడం పట్ల రాష్ట్ర ప్రజలు మేధావులు నాయకులు కుటుంబ సభ్యులందరూ గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల సమావేశం ఘనంగా నిర్వహణ

శ్రీరంగ బ్రిలియంట్ స్కూల్‌లో విద్యా ప్రగతిపై చర్చ - తల్లిదండ్రుల హర్షం




**గుడిబండ, డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి) :** గుడిబండ :మండలం పరిధిలో మందలపల్లి గ్రామంలోని శ్రీరంగ బ్రిలియంట్ ఇంగ్లీష్ మీడియం కాన్వెంట్‌లో తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్కూల్ కరస్పాండెంట్ నాగరాజు, ఆర్‌ఎంపి డాక్టర్ సనావుల్లా, రఫిక్ భాష ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ నాగరాజు మాట్లాడుతూ %-% "పిల్లల చదువుపై తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలి. వారు చదువుతున్నారా లేదా అనే విషయాన్ని గమనించి, అవసరమైతే ఉపాధ్యాయులకు తెలియజేయాలి. ఇంట్లో రోజూ కనీసం ఒక గంట చదివేలా చేయాలి. పౌష్టికాహారం, పండ్లు, కూరగాయలు వంటి ఆరోగ్యకరమైన ఆహారం ఇవ్వాలి. తెల్లవారుజామున 5 గంటలకు లేపి, 6 గంటల వరకు చదివిస్తే మెదడు చురుకుగా పనిచేస్తుంది" అని సూచించారు.స్కూల్ ఉపాధ్యాయులు విద్యతో పాటు క్రీడలు, నృత్యం, పాటలలో విద్యార్థులకు ప్రోత్సాహం ఇస్తున్నారని వివరించారు. శ్రీరంగ బ్రిలియంట్ స్కూల్‌లో చదువుకున్న విద్యార్థులు ఇంజినీర్లు, డాక్టర్లు, పోలీస్, టీచర్లుగా ఎదిగారని గుర్తు చేశారు.తల్లిదండ్రులు మాట్లాడుతూ %-% "మన పిల్లలు ఇక్కడ బాగా చదువుకుంటున్నారు. ఇంట్లో కూడా ఇంగ్లీషులో మాట్లాడుతున్నారు. ఇది మాకు ఎంతో ఆనందంగా ఉంది" అని హర్షం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో హెచ్‌ఎం మంజునాథ్, శివకుమార్, జబి ఉల్లా, లింగమ్మ, మంజుల, నవీన, అఖిల, ఆయా మంజుల, సహాయకుడు రాఘవయ్య, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో సివిల్ సర్వీసెస్ & ప్రభుత్వ ఉద్యోగాలపై కెరీర్ గైడెన్స్ కార్యక్రమం







**రాయచోటి డిసెంబర్ 18 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగపు ఆధ్వర్యంలో గురువారం నాడు ఇంజనీరింగ్ విద్యార్థిని విద్యార్థుల కోసం సివిల్ సర్వీసెస్ మరియు ప్రభుత్వ ఉద్యోగాలపై కెరీర్ గైడెన్స్ కార్యక్రమంను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి న్యూఢిల్లీకి చెందిన ఏసీపీ శ్రీ కె. అచిత్ నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, విద్యార్థి దశ నుంచే దృఢమైన కెరీర్ పునాదులు వేయడం ఎంత ముఖ్యమో వివరించారు. కాలం, శక్తి విలువలను గుర్తించి, అనవసరమైన వినోదాలు మరియు ప్రతికూల ఆలోచనల వైపు దారి మళ్లకుండా లక్ష్యంపై దృష్టి పెట్టాలని సూచించారు.విద్యార్థులు పాజిటివ్ దృక్పథం, క్రమశిక్షణ, ఏకాగ్రతతో పాటు దృఢ సంకల్పం మరియు ఆత్మవిశ్వాసంతో నిరంతరంగా శ్రమిస్తే విజయం తప్పక సాధ్యమవుతుందని ఆయన ప్రోత్సహించారు. సివిల్ సర్వీసెస్‌తో పాటు ఇతర ప్రభుత్వ ఉద్యోగాలను కూడా మంచి కెరీర్ అవకాశాలుగా పరిశీలించాలని, అదే సమయంలో సాఫ్ట్‌వేర్ రంగానికి అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసు కుంటూ బహుళ కెరీర్ అవకాశాలను తెరిచి ఉంచుకో వాలని సూ చించారు.శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ యం.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులకు మోటివేషన్, కమ్యూనికేషన్ స్కిల్ ,అర్థమెటిక్ మరియు రీజనింగ్ అంశాలపై అందిస్తున్న ప్రత్యేక శిక్షణను కళాశాలలోని డిజిటల్ లైబ్రరీ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకుని ఉద్యోగ అవకాశాలను మెరుగు పరుచుకుని ఉన్నత స్థానాలు అందుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి క్రమ క్షణ, అంకితభావంతో చదువుకుని లక్ష్యాన్ని చేరుకోవాలని కళాశాలలో నిర్వహిస్తున్న ప్రతి అవగాహనా కార్యక్రవ ాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు కళాశాల యాజమాన్యం రిసోర్స్ పర్సన్‌ని ఘనంగా సన్మానించి జ్ఞాపికను బహుకరించారు.విద్యార్థులతో నిర్వహించిన ఇంటరాక్టివ్ సెషన్ విద్యార్థులు చురుకుగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకటరమణ వివిధ విభాగాల హెచ్‌ఓడీలు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధి పథకం పేరు మార్పు గాంధీని అవమానించడమే:-సీపీయం




**డోన్ ప్రజా జ్యోతి :** గ్రామీణ వలసలను నివారించి ఉపాధి అవకాశాలు కల్పించాలన్న సంకల్పంతో 2005లో తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసేందుకే కేంద్రం కొత్త బిల్లు తీసుకొచ్చిందని సీపీఎం పార్టీ పట్టణ కార్యదర్శి నక్కి శ్రీకాంత్, సీఐటీయు నాయకులు చిన్న రహిమాన్ విమర్శించారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ బిల్లు చట్టమైతే ఉపాధి హామీ చట్టం తల లేని మొండెంగా తయారవుతుందన్నారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలోని 'హామీ' అనే పదాన్ని తొలగించడం ద్వారా ఈ చట్టం నిర్వీర్యం అవుతుందన్నారు.పని పొందడాన్ని హక్కుగా మార్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పక్కన పెట్టాలని నిర్ణయించడం పేదలపై కేంద్ర ప్రభుత్వం చేసిన క్రూర దాడి. దాని స్థానంలో పరిమిత నిధులతో అరకొరగా ఉపాధి కల్పించడానికి అవకాశం కల్పించే వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్ గ్రామీణ్ విబిజి–ఆర్ఎఎంజి అనే కొత్త పథకాన్ని అమలు చేయనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రతిపక్షాల తీవ్ర నిరసనల మధ్య దీనికి సంబంధించిన బిల్లును కూడా లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. కేంద్రం ప్రతిపాదించిన ఈ కొత్తబిల్లు ఉపాధి పొందడం హక్కు అనే భావనను పూర్తిగా తుడిచి పెట్టేస్తుంది. చట్టాన్ని పథకంగా పరిమితం చేయడం ద్వారా ప్రభుత్వ దయాదాక్షిణ్యాలపై పేదలను ఆధారపడేలా చేస్తుంది. ఇప్పటి వరకు కూలీల డిమాండ్ బట్టి ఉపాధిని కల్పించే విధానాన్ని మార్చివేసి స్థానికంగా అవసరం ఉంటేనే పనులు కేటాయించే పద్ధతిని అమలు చేయనున్నారు. చట్టానికి ఇప్పటిదాకా ఉన్న మహాత్మాగాంధీ పేరును కూడా నూతన బిల్లు తొలగిస్తుంది. నిధుల కోసం రాష్ట్రాలను మరింతగా కేంద్రంపై ఆధారపడేలా చేస్తుంది. తద్వారా, పేదలకు పెనుభారంగా మారుతున్న ఉదారవాద ఆర్థిక సంస్కరణల ఎజెండాను మరింతగా ముందుకు తీసుకుపోవడానికి కేంద్ర ప్రభుత్వానికి అవకాశం దొరుకుతుంది.వామపక్షాల మద్దతుతో దేశాన్ని పాలించిన తొలి యుపిఎ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రూపొందించింది. సార్వత్రిక ఉపాధి హక్కును సాధించాలనే లక్ష్యంతో ఈ చట్టాన్ని అప్పటి ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చింది. ఈ చట్టం అమలు గ్రామాల ఆర్థిక, సామాజిక స్థాయిల్లో ఆశ్చర్యకరమైన మార్పును తీసుకువచ్చింది. కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారమే గ్రామీణాభివద్ధికి ఇది గొప్పగా దోహదపడింది. గ్రామీణ నిరుద్యోగానికి కొంతవరకు పరిష్కారంగా నిలిచింది. దీని ద్వారా లభించిన పనుల్లో దేశ వ్యాప్తంగా 50 నుండి 60 శాతం వరకు మహిళలే పాలొన్నారని గణాంకాలు చెబుతున్నాయి. ఇది వారి సాధికారతకు మార్గం వేసింది. ఉపాధి కోసం నగరాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి నుంచి గ్రామీణులను కొంత మేరకు కాపాడింది. కరువు కాటకాలు విరుచుకుపడినప్పుడు అండగా నిలిచింది. గ్రామీణ ప్రాంతాల్లో, వ్యవసాయ పనుల్లో కూలీ రేట్లకు స్థిరత్వాన్ని తీసుకువచ్చింది. అనేక రాష్ట్రాల్లో 'ఉపాధి' పనుల ద్వారా నీటి పారుదల సౌకర్యాలు కల్పించారని, చెరువులు, బావులు, రోడ్లు నిర్మించారని నివేదికలు చెబుతున్నాయి. ఇంత విస్తృతంగా, బహుముఖంగా క్షేత్ర స్థాయిలో పేద ప్రజలకు ఉపయోగపడిన చట్టం మరొకటి లేదని చెప్పవచ్చు. బిజెపి అనుసరించే భూస్వామ్య, పెట్టుబడిదారీ, మతవాద రాజకీయ ఎజెండాకు ఇది భిన్నం! మహాత్మా గాంధీ పేరు కూడా వారికి తీవ్ర అసహనాన్ని కలిగించింది. అందుకే, అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఈ చట్టాన్ని నీరుగార్చే కుట్రలు ఎన్నో చేశారు. నిధులు కోత పెట్టడంతోపాటు, చేసిన పనికి కూలీ ఇవ్వకపోవడం, అనేక ఆంక్షలు విధించడం వంటి చర్యలకు దిగారు.చివరకు ఉపాధి హామీ చట్టం లక్ష్యాన్నే ధ్వంసం చేస్తూ, దానితో ఏ మాత్రం పోలిక లేని 'విబిజి–ఆర్ఎఎంజి'ని రూపొందించారు. దీని ద్వారా చట్టం అమలు పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నియంత్రణలోకి తీసుకువస్తున్నారు. బిల్లులో పేర్కొన్న అంశాల ప్రకారం ప్రస్తుతం రాష్ట్రాల వాటా ఉన్న 10 శాతం మొత్తాన్ని 40 శాతానికి పెంచనున్నారు.ఈ ఒక్క చర్య వల్లే మన రాష్ట్రంపై నాలుగువేల కోట్ల రూపాయల అదనపు భారం పడుతుందని అంచనా! ఇది 11 కోట్ల మంది కూలీల ఉపాధికి గండి కొడుతుంది. ప్రతి ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రాలకు ఎంత నిధి ఇవ్వాలన్నది కేంద్ర ప్రభుత్వమే నిర్ణయిస్తుంది. కేటాయింపును మించి ఖర్చు చేస్తే (పేదలకు పనులు కల్పిస్తే) ఆ మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించాలి. అదే విధంగా ఉపాధి కల్పించలేకపోతే పరిహారాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వాలే చెల్లించాలి! దీని అర్థం నిధులు సమకూర్చే బాధ్యత నుండి కేంద్ర ప్రభుత్వం చట్టపరంగా తప్పుకోవడమే! వ్యవసాయ పనుల కాలంలో 60 రోజుల వరకు ఉపాధి పనులను నిలిపివేయవచ్చని బిల్లులో పేర్కొనడం, కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసే రంగాల్లోనే పథకం అమలవ్వాలనే నిబంధన విధించడం ఎవరికి మేలు చేస్తుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.100 రోజుల ఉపాధిని 125 రోజులకు పెంచుతున్నట్లు పేర్కొనడం కూడా కేవలం ప్రచారానికే తప్ప ఆచరణలోకి రాదు. ఈ నేపథ్యంలో పేద ప్రజలకు అన్ని విధాల హాని చేసే కేంద్ర ప్రభుత్వ చర్యను ప్రతిఘటించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై వున్నదని వారన్నారు. ఈ సమావేశంలో రాజ్ కుమార్, ఖాజా ఉస్సేన్ పాల్గొన్నారు.

## కోటి సంతకాల ప్రతులు గవర్నర్ కు అందచేసే కార్యక్రమంలో వైఎస్ జగన్మోహన్రెడ్డితో ముదునూరి



**కాకినాడ జిల్లా డిసెంబర్ 18( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ ):** మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా వైసిపి అధినేత జగన్మోహన్రెడ్డి ఆదేశాలతో చేపట్టిన సంతకాల సేకరణ కోటి దాటిందని ప్రైవేటీకరణపై ప్రజల అభిప్రాయాలు సంతకాల ద్వారా చెప్పారని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత,నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళి కృష్ణం రాజు అన్నారు.తాడేపల్లి వైసీపీ కేంద్రం కార్యాలయం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ రాష్ట్రంలో కోటి సంతకాల ప్రతులు లోక్ భవన్‌కు పంపించే కార్యక్రమం విజయవంతంగా గవర్నర్ కు అందజేసే కార్యక్రమం అధినేత జగన్మోహన్రెడ్డితో కలిసి పాల్గొనడం జరిగిందని మురళి రాజు తెలిపారు.అనంతరం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ కూటమి తీసుకుంటున్న వ్యతిరేక నిర్ణయాలకు ప్రజలు సంతకాలతో బదులిచ్చారన్నారు.

## ముతుకూరు పంచాయతీ విభజనపై గ్రామసభ - ప్రజల ఆమోదం




**గుడిబండ, ( ప్రజా జ్యోతి) డిసెంబర్ 18 :** గుడిబండ :మండల పరిధిలోని ముతుకూరు పంచాయతీలో మద్దనకుంట, కేకే పాళ్యం పంచాయతీలుగా విభజించేందుకు గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశం ముతుకూరు సర్పంచ్ జగదాంబ, పంచాయతీ కార్యదర్శి అమరేష్ ఆధ్వర్యంలో జరిగింది.విభజన ప్రతిపాదనపై పంచాయతీ పాలకవర్గం సభ్యులు, గ్రామస్తులు చర్చించి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ విషయాన్ని కార్యదర్శి అమరేష్ గ్రామసభలో ప్రకటించారు.సభలో టిడిపి మండల కన్వీనర్ లక్ష్మీ నరసప్ప, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మద్దనకుంట షబ్బీర్, డైరెక్టర్ ప్రకాష్, నాయకులు కుమార్, శివన్న, దర్శన్, నిరంజన్, మూడ్ల గిరియప్ప, నారాయణప్ప, బసవరాజు, సిద్ధేశప్ప, నరసింహస్వామి, రాజప్ప, వేణుగోపాల్ రెడ్డి, జయరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థుల పెద్ద సంఖ్యలో హాజరై తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు.

## కళ్యాణదుర్గం వైసీపీ పార్టీకి మరోసారి ఎదురుదెబ్బ.

వైసీపీకి అండగా ఉండే యాదవ సోదరులు గుడ్ బై చెప్పి టీడీపీలో చేరిక.

అభివృద్ధి,నిరంతరం ప్రజలకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యేను చూసి పార్టీలోకి చేరుతున్న వైసీపీ శ్రేణులు.

ఎమ్మెల్యే సమక్షంలో వైసీపీను వీడి పసుపు కండువాలు కప్పుకున్న పాపంపల్లి గ్రామ 11 కుటుంబాలు.




**కళ్యాణదుర్గం ప్రతినిధి మంజునాథ్ :డిసెంబర్ 18,(ప్రజా జ్యోతి). :** కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు తోడు సాయం అడిగిన ప్రతి ఒక్కరిని పార్టీలకు అతీతంగా సహాయం చేస్తుండటంతో రోజు రోజుకు వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరే సంఖ్య పెరుగుతోంది. కళ్యాణదుర్గం మండలం పాపంపల్లి గ్రామానికి చెందిన కరుడు కట్టిన వైసీపీ వాదులు యాదవ కుటుంబాలు ప్రజావేదిక నందు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సమక్షంలో కళ్యాణదుర్గం నియోజకవర్గ సీనియర్ నాయకులు చౌలం మల్లికార్జున,కర్లకుంట రామాంజనేయులు,మండల పార్టీ అధ్యక్షులు గోళ్ళ వెంకటేషులు,రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ వైపీ రమేష్,మున్సిపల్ చైర్మన్ తలారి గౌతమి సోమశేఖర్,మార్కెట్ యార్డు చైర్మన్ గోళ్ళ లక్ష్మీదేవి రమేష్,సింగిల్ విండో చైర్మన్ మల్లిపల్లి నారాయణ,మాజీ జడ్పీటీసీ కొల్లాపురప్ప ల ఆధ్వర్యంలో గొల్ల నరసింహప్ప,దాసప్ప,ఈరన్న,నరసింహులు, ఈరన్న,కేంప లప్ప,రామాంజనేయులు,చిత్రలింగ,మల్లక్క,చిక్కమ్మ,హరిజన బాలు కుటుంబాలు పసుపు కండువా కప్పుకుని తెలుగుదేశం పార్టీలోకి చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం ఐదేళ్లు స్వంత పార్టీ కూడా వేధించి ఇబ్బందులకు గురిచేశారని, అలాంటి పరిస్థితి లేకుండా ప్రతి ఒక్కరికి సాయంతో పాటు సంక్షేమ పథకాలు కూడా అందజేస్తుండటంతోనే వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశంలో చేరుతున్నారని అన్నారు.

## నాగవంశ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి

– రాష్ట్ర నాగవంశ కార్పొరేషన్ డైరెక్టర్లు నలుగురితో ప్రమాణ స్వీకారం చేయించిన చైర్మెన్ ఎరుబోతు రమణారావు



**విజయవాడ , ప్రజాజ్యోతి న్యూస్ :**ఆంధ్రప్రదేశ్ నాగవంశ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణా రావు సమక్షంలో విజయవాడ గొల్లపూడి బీసీ భవన్ నందు నలుగురు నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్లతో గురువారం ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు మద్దు రామారావు ,బోనీ కవిత , డొకర రమణ , కొండల శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం రమణారావు వారికి శాలువా కప్పి అభినందనలు తెలియజేశారు. నాగవంశం సంఘం అభివృద్ధికి అందరం కలిసి కలిసి కట్టుగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతీ ఒక్క జిల్లాల్లో ఒక కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. వెనుకబడిన మన నాగవంశ కులాన్ని బీసీ డి నుండి బీసీ ఏ లోకి మార్చేందుకు అందరూ ఒకే తాటిపై నడవాలని పిలుపునిచ్చారు. త్వరలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ , బీసీ శాఖ మంత్రిని కలిసి మన నాగవంశ అభివృద్ధికి పలు చర్యలు తీసుకునేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాగవంశ డైరెక్టర్లు మొకర ఆదిబాబు , సత్యారావు , నాగవంశ సభ్యులు , బీసీ భవన్ అధికారులు పాల్గొన్నారు.

## పొలం కొలతల విషయంలో ఘర్షణ ఇరువర్గాలపై కేసు నమోదు.

**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 18:** రుద్రవరం మండలంలోని శ్రీరంగాపురం గ్రామంలో పొలం కొలతల విషయంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ జరగడంతో కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ బాలన్న తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈనెల17వ తేదిన ఉదయం బీరం సాయి రెడ్డి మరియు బీరం చిన్న వెంకట రెడ్డి ఇరు వర్గాలు పొలం దగ్గర సర్వే చేసుకోను విషయం లో ఘర్షణ పడ్డారన్నారు. ఇదే విషయంతో రాత్రి 9 గం.,ల సమయంలో సాయి రెడ్డి, అతని బంధువులు 5 మంది మరియు వెంకటరెడ్డి అతని బంధువులు 6 మంది ఇరువర్గాల కర్రలతో కొట్టుకొనగా రక్త గాయాలు అయ్యాయన్నారు. అయిన ఇరువురి పిర్యాదు మేరకు 02 కేసు లు రుద్రవరం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ తెలిపారు.

## విజేతలకు బహుమతులు అందజేస్తున్న డీఈవో జనార్దన్ రెడ్డి




**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 18 :** డివిజన్ స్థాయి ఉపాధ్యాయ క్రీడల్లో భాగంగా గత 3 రోజులుగా నంద్యాలలో జరుగుతున్న క్రీడా పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. రుద్రవరం ఎంఈఓ వీర రాఘవయ్య, ఉన్నత పాఠశాల హెచ్.ఎం వెంకట రమణ నేతృత్వంలో వరుసగా 3టీం లతో గెలిచి రుద్రవరం మండలం ఫైనల్ చేరి కొలిమిగుండ్ల మండలం జట్ తో తలపడడం జరిగింది. స్థానిక క్రీడా మైదానంలో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ఇరు జట్లు అద్భుత ప్రతిభను చాటాయి.ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్‌లో కొలిమిగుండ్ల జట్టుపై కెప్టెన్ నరసింహ నేతృత్వంలో రుద్రవరం జట్టు ముందుగా బ్యాటింగ్ చేసి 15 ఓర్లకు గాను 110 పరుగులు చేశారు, చేదనలో భాగంగా కొలిమిగుండ్ల జట్టు 88 పరుగులకీ ఆల్ అవుట్ అయింది . రుద్రవరం జట్టు విజేతగా నిలిచింది విజయం సాధించిన జట్టు సభ్యులందరినీ డీఈవో జనార్దన్ రెడ్డి అభినందించారు. ఈ మొత్తం టోర్నమెంట్లో అత్యధిక పరుగులు చేసిన దాస్ ఉత్తమ ఆటగాడిగాను ,ఫైనల్ మ్యాచ్‌లో అద్భుతమైన బౌలింగ్ ప్రదర్శన కనబరిచిన ప్రజ్ఞ నరసింహ రెడ్డి టోర్నమెంట్‌లో ఉత్తమ బౌలర్‌గా ఎంపిక చేశారు.

## కత్తిపూడిలో గ్రిగ్ క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ



**కాకినాడ జిల్లా డిసెంబర్ 18( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్):** క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా అన్నారు.శంఖవరం మండలం కత్తిపూడి భాష్యం స్కూల్లో నిర్వహిస్తున్న గ్రిగ్ క్రీడా పోటీలను ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ముఖ్య అతిధిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి,క్రీడా జ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె క్రీడలు విద్యార్థుల శారీరక దృఢత్వాన్ని పెంపొందించడమే కాకుండా,మానసిక ఉల్లాసం,క్రమశిక్షణ,నాయకత్వ గుణాలు మరియు సమిష్టి భావనలను అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు.ఇటువంటి క్రీడా పోటీల ద్వారా విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించి,ఆత్మవిశ్వాసంతో భవిష్యత్తును నిర్మించుకోవాలని ఈ సందర్భంగా తెలియజేసారు.విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత కల్పించినప్పుడే సమగ్ర వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని ఆమె పేర్కొన్నారు.విజయ లక్ష్యంతో ముందుకు సాగుతున్న విద్యార్థులందరికీ ఎమ్మెల్యే సత్యప్రభ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా ఈశ్వరుడు (శివ),సీనియర్ నాయకులు పర్వత సురేష్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కీర్తి వెంకట సుభాష్,కూటమి నాయకులు గాబు కృష్ణమూర్తి,మేడిశెట్టి బాబీ,కరణం సుబ్రహ్మణ్యం,గాబు సుభాష్, తలపంటి బుజ్జి,కేళంగి జన, రౌతు శివ,కొయ్యా రమణ, కంచిబోయిన శ్రీను తదితరులు పాల్గొన్నారు

## జాబ్ మేళా ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు ,నాయకులు.



**ముత్తుకూరు ,డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి సమక్షంలో శుక్రవారం ముత్తుకూరు మండల కేంద్రంలో జరగనున్న జాబ్ మేళా ఏర్పాట్లను గురువారం సాయంత్రం మండల టిడిపి అధ్యక్షుడు నీలం మల్లికార్జున యాదవ్, కృష్ణపట్నం సర్కిల్ సిఐ రవి నాయక్ పరిశీలించారు. 14 కంపెనీలు జాబ్ మేళాకు వస్తున్న సందర్భంలో తగిన మౌలిక సదుపాయాలు కల్పించే అంశం పైన చర్చించారు. ముత్తుకూరు మత్స్య కళాశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పార్టీ అధ్య క్షులు తెలిపారు. నిరుద్యోగ యువత వివిధ కంపెనీల్లో ఉద్యోగాలు పొందే విధంగా ప్రభుత్వం ఈ జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని పార్టీ అధ్యక్షుడు నీలం పేర్కొన్నారు.

## సీతారామాలయం నందు ధనుర్మాస పూజా కార్యక్రమం






**చాగలమర్రి ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 18 :** చాగలమరిలోని మెయిన్ బజార్ జెట్టి వారి వీధి నందు గల సీతారాములయం నందు బుధవారం నుంచి ధనుర్మాస పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఉభయ దాతలు చింతకుంట రమేష్ గారి కుటుంబ సభ్యులు మరియు సీతారామాలయం కమిటీ సభ్యులు చే సీతారాముల వారికి పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఆలయ పూజారి అక్కడికి విచ్చేసిన భక్తాదులకు తీర్థప్రసాదాలు అందజేసి స్వామివారి ఆశీస్సులు అందజేయడం జరిగింది.

## కడుపు, కాళ్ల నొప్పులు భరించలేక మహిళ ఆత్మహత్య



**చింతకొమ్మదిన్నె ప్రజాజ్యోతి డిసెంబర్ 18:** చింతకొమ్మదిన్నె మండలంలోని ఎర్రమచ్చుపల్లి గ్రామానికి చెందిన బుర్రి లక్ష్మీదేవి (44), భర్త మల్లేష్, గత కొంతకాలంగా తీవ్రమైన కడుపు నొప్పి మరియు కాళ్ల నొప్పులతో బాధపడుతున్నట్లు సమాచారం. ఈ సమ స్యకు సంబంధించి పలు మార్లు ఆర్ఎంపీ వైద్యులను సంప్రదించి చికిత్స పొందినప్పటికీ నొప్పులు తగ్గలేదని కుటుంబ సభ్యులు తెలిపారు.గురువారం నాడు నొప్పులు అకస్మాత్తుగా తీవ్రరూపం దాల్చడంతో తట్టుకోలేక, తీవ్ర మనస్తాపానికి గురైన లక్ష్మీదేవి ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిసింది. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.సమాచారం అందుకున్న సీకే సీఐ మధిలేటి బాబు సంఘటనా స్థలాన్ని పరిశీలించి, ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.

## భూసమస్యల పరిష్కారం కోసం మండల కేంద్రంలో ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు.తహసీల్దార్ బాలకిషన్.




**కంబదూరు డిసెంబర్:18(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,:** కంబదూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం నందు భూ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేశామని స్థానిక తహసీల్దార్ బాలకిషన్ గురువారం మీడియా కు తెలిపారు.ఈ క్రమంలో అర్జీదారులు జిల్లా కేంద్రానికి వెళ్లి గ్రీవెన్స్ లో అర్జీలు సమర్పించుకునే విధంగా అర్జీదారుల ఖర్చులను తగ్గించడాని కోసం ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన తెలిపారు.ప్రతి సోమవారం జరిగే గ్రీవెన్స్ డే లో భాగంగా భూ సమస్యల పై అర్జీలు సమర్పించుకుంటే,క్షేత్ర స్థాయిలో వాటిని విచారించి, వాటి పరిష్కార దిశగా కృషి చేస్తానని కంబదూరు బాల కిషన్ పేర్కొన్నారు.ఈ సదావకాశాన్ని రైతులు,మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరడమైనది.

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడం దుర్మార్గం

**90% కేంద్ర నిధుల పథకంపై రాష్ట్రాలకు 40% భారం**

**నిధులు సమకూర్చలేని పరిస్థితుల్లో కూలీలకు ఉపాధి, గ్రామీణ రహదారుల నిర్మాణాలకు తీవ్ర ఇబ్బందులు**

**పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించడాన్ని తీవ్రంగా ఖండించిన వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి**




**అన్నమయ్య జిల్లా డిసెంబర్ 18 ప్రజా జ్యోతి :** గ్రామీణ భారత అభివృద్ధికి మూలస్తంభంగా నిలిచిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్)ను నిర్వీర్యం చేయడం అన్యాయమని వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పథకానికి మహాత్మా గాంధీ పేరును తొలగించడం ద్వారా ఎన్డీఏ ప్రభుత్వం తన అసలు ధోరణిని బయటపెడుతోందన్నారు. 2006లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దివంగత ముఖ్యమంత్రి డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి కమ్యూనిస్టు పార్టీల సహకారంతో కేంద్రంపై ఒత్తిడి తెచ్చి, అప్పటి ప్రధాని డా. మన్మోహన్ సింగ్ ప్రభుత్వంతో కలిసి ఈ చారిత్రాత్మక చట్టాన్ని పార్లమెంట్‌లో తీసుకు రావడంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఈ చట్టం వల్ల గ్రామీణ రహదారులు అభివృద్ధి చెందాయని, వలసలు తగ్గాయని, లక్షలాది కుటుంబాలకు ఉపాధి లభించిందన్నారు.అప్పట్లో గ్రామ పంచాయతీలకు ఒక్క రూపాయి నిధులు కేటాయించే పరిస్థితి కూడా లేకపోయిన సమయంలో, కేంద్ర ప్రభుత్వం నుంచి 90 శాతం నిధులతో అమలైన ఎన్ఆర్ఈజీఎస్ గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించిందన్నారు. ఒకప్పుడు పాలమూరు వలసలు, ఉత్తరాంధ్ర కిడ్నీ వ్యాధిగ్రస్తుల సమస్యలు దేశవ్యాప్తంగా చర్చకు వచ్చిన విషయాలను గుర్తు చేస్తూ, వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలమూరు ప్రాంతంలో అనేక జల ప్రాజెక్టులను చేపట్టి వలసలను అడ్డుకున్నారని తెలిపారు.అదేవిధంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శ్రీకాకుళం జిల్లా ఉద్దానంలో కిడ్నీ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేయడంతో పాటు సర్ఫేస్ వాటర్ అందించి ఉత్తరాంధ్ర ప్రజలకు వరంగా నిలిచారన్నారు.ప్రస్తుతం అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం ఈ పథకానికి మహాత్మా గాంధీ పేరును తొలగించడమే కాకుండా, రాష్ట్రాలపై 40 శాతం నిధుల భారం మోపడం ద్వారా కూలీలకు ఉపాధి లేకుండా చేసే కుట్ర చేస్తోందని ఆరోపించారు. పేరుకే 120 రోజుల ఉపాధి హామీ అంటున్నారని, కానీ రాష్ట్రాలు ఆ నిధులను సమకూర్చుకోలేని పరిస్థితుల్లో గ్రామీణ కూలీలకు పనులు దొరకక, గ్రామీణ రహదారుల నిర్మాణాలు కూడా నిలిచిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మెటీరియల్ కాంపోనెంట్ కింద 75:25 నిష్పత్తి ఉండేదని, దీనిని 60:40 శాతంగా మార్చిందిన్నారు అయితే రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా ఇవ్వాల్సిన 10 శాతం నిధులను సమకూర్చలేక పోతుండటంతో కూలీలకు చెల్లింపులు నెలల తరబడి పెండింగ్‌లో ఉంటున్నాయన్నారు. 40 శాతం భారం రాష్ట్రాలపై మోపడం వల్ల ఈ రాష్ట్రంలో దాదాపు ఒక కోటి మంది కూలీలపై తీవ్ర ప్రభావం పడుతుందని వారు తెలిపారు. గ్రామ స్వరాజ్యం లక్ష్యంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి అద్భుతమైన భవనాలు నిర్మించి, ఉద్యోగాలును నియమించారన్నారు. ఆ సచివాలయ వ్యవస్థను కూడా స్వర్ణ గ్రామంగా పేరు మార్చి, ఎన్డీఏ కూటమి, చంద్రబాబు ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని, జగన్ కు మంచి పేరు వస్తుందన్న రాజకీయ ద్వేషంతో సచివాలయ ఉద్యోగులు, అధికారులను సక్రమంగా పనిచేయనివ్వడం లేదన్నారు. గ్రామ,వార్డు సచివాలయ వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు .ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ దిశగా నడిపి ంచడం దుర్మార్గమైన పాలనా సంస్కృతికి బిజెపి– టి డి పి కూటమి ప్రభుత్వ తీరు నిదర్శనమన్నారు .దేశం కోసం మహా త్మా గాంధీ చేసిన త్యాగాలు ప్రపంచానికే తెలుసని, ఆయన కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని ధ్వంసం చేసే ఈ విధానాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని గడికోట శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

## సత్తా చాటిన మజ్జిలపేట గ్రామ మహిళ

**- రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లో ఉద్యోగం కైవసం**

**- ప్రయోగశాల ,పరీక్షల విభాగాధిపతిగా నియమింపబడిన గురుగుబెల్లి సౌజన్య**

**- ఉత్తర్వులు జారీ చేసిన ఈస్ట్ గోదావరి జాయింట్ కలెక్టర్ మరియు ఇన్నోవేషన్ హబ్ డైరెక్టర్**

**- హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపిన తల్లిదండ్రులు , గ్రామస్తులు**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండల కోటపల్లి పంచాయతీ మజ్జిల పేట గ్రామానికి చెందిన మహిళ గురుగుబెల్లి సౌజన్య రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లో ఉద్యోగం సాధించి తన ప్రతిభ కనబరిచింది. రాజమండ్రిలోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లో ప్రయోగశాల మరియు పరీక్షల విభాగాధిపతి గా ఆమె నియమింపబడింది. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ అనేది ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి,కోనసీమ ,కాకినాడ ,ఏలూరు ఐదు జిల్లాల పరిధిగా ఉం ది. ఈమె ప్రస్తుతం కాకినాడ ఆదిత్య డ్రీమ్స్ యూనివర్సిటీ లో అసోసియేట్ ప్రొఫెషర్ గా పనిచేస్తున్నారు. టాటా ఇన్నోవేషన్ హబ్ నిర్వహించిన పరీక్షలో తన ప్రతిభ కనబరచడంతో తూర్పు గోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ డైరెక్టర్ ఈమెను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సౌజన్య భర్త టి.వి సూర్య ప్రకాష్ రాజమండ్రిలోని రతన్ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లో నోడల్ ఆఫీసర్ గా పనిచేస్తున్నారు. ఆమె తండ్రి గురుగుబెల్లి జనక చక్రవర్తి , కోటిపల్లి మాజీ సర్పంచ్ ,ఆమె తల్లి జి భవానీ ఆమె కుటుంబానికి బలాన్నిచ్చే స్తంభంగా కొనసాగారు. తమ కుమార్తె ఇంతటి ప్రతిభ సాధించడం పట్ల వారు ఆనందం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక ఉద్యోగం ఆమె రంగంలో అసాధారణ ప్రతిభ , నైపుణ్యాలను ప్రతిబిం బిస్తుందన్నారు. డాక్టర్ సౌజన్యకు నెలకు రూ. 1.7 లక్షల జీతం అందించడం ఆ మె సామర్థ్యాలకు , ఆమె సంస్థకు తీసుకువచ్చే విలువకు నిదర్శనమన్నారు . భవిష్యత్ లో మరెన్నో విజయాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. వీరితో పాటు కుటుంబ సభ్యులు ఇందు దరుడు, కంజాక్షి , గురుగుబెల్లి సుదేవ రావు , ఉష , శివశంకర్ , ఉపాద్యాయులు వావిలపల్లి వెంకట సత్యన్నారాయణ శుభాకాంక్షలు తెలిపారు.

## అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత కేఎల్ స్వామి దాస్ మాదిగ ను సన్మానించిన దళిత ఐక్యవేదిక నాయకులకు



**గుంతకల్లు డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని డాక్టర్‌బీఅంబేద్కర్ నగర్ నందు గురువారం దళిత ఐక్యవేదిక అధ్యక్షులు ఎల్లిపాయల. ఆనంద్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫెలోషిప్ జాతీయ అవార్డు గ్రహీత, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామి దాస్ మాదిగ కి శాలవా వేసి పూల బొకే అందించి ఘనంగా సన్మానిం చారు. దళిత ఐక్యవేదిక అధ్యక్షులు వై.ఆనంద్ మాట్లాడుతూ భారతదేశ రాజధాని ఢిల్లీలో భారతీయ దళిత సాహిత్య అకాడమీ అధ్యక్షులు డాక్టర్ సుమనాక్షర్ చేతుల మీదుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫెలోషిప్, జాతీయ అవార్డును స్వీకరించిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కి శుభాకాంక్షలు అభినందనలు.సన్మాన కార్యక్రమం గుంతకల్లు పట్టణంలోని అంబేద్కర్ నగర్ నందు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అనంతరం జాతీయ అవార్డు గ్రహీత కేఎల్ స్వామిదాస్ మాదిగ మాట్లాడు తూ అణగారిన కులాల పట్ల సామాజిక సేవ పట్ల నిరంతర ము సమాజ సేవ చేస్తూ, చట్టా లపై ప్రజలకు అవగాహన కల్పి స్తూ,నా వంతుగా అణగారిన వర్గాల హక్కుల కోసం సామా జిక న్యాయం కోసం నిరంతరం ప్రజాక్షేత్రంలో అవగాహన సదస్సులు,సభలు,సమావేశాలు నిర్వహిస్తూ,ఎస్సీ వర్గీకరణ కోసం ఏబిసిడిల సాధన కోసం నిరంతరం 25 సంవత్సరాల పైబడి, సామాజిక న్యాయం కోసం అలుపెరుగని పోరాటం చేసినందుకు ప్రజాసేవలో, సామాజిక సేవలో, అంకిత మైనందుకు భారతీయ దళిత సాహిత్య అకాడమీ అధ్యక్షులు డాక్టర్ సుమనాక్షర్ నన్ను గుర్తించి దేశ రాజధానిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫెలోషిప్ జాతీయ అవార్డుతో సత్కరించడం అభినందనీ యం, జాతీయ అవార్డు ద్వారా నాకు అద్భుతమైన అభినంద నలు తెలిపిన వారందరికీ నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, జాతీయ అవార్డు ను స్వీకరించడం మరింత బాధ్యతగా సంఘ సేవను, ప్రజాసేవను కొనసాగిస్తానని తెలియజేసుకుంటూ, సోషల్ వర్క్ లో నన్ను వెన్ను తట్టి ప్రోత్సహించిన , ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు ఆర్జే ప్రకాష్ మాదిగ కి రాష్ట్ర కమిటీ నాయకులకు మండల కమిటీ నాయకులకు, భారతీయ దళిత సాహిత్య అకాడమి వారికిని, సన్మాన కార్యక్రమం నిర్వహించిన నిర్వాహకులు వై ఆనంద్, జిఎం అరుణ్, తలారి. ఆనందరాజు, బబ్బులు, మహేష్, కిరణ్, వెంకటేష్, అజయ్,రాజు, శశి కుమార్ కార్యకర్తలకు మిత్రులకు శ్రేయోభిలాషులు అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తు న్నారు.

## దారి సమస్యను పరిష్కరించాలని సిపిఐ (ఎంఎల్ )లిబరేషన్ ఆధ్వర్యంలో ధర్నా

**సిపిఐ (ఎంఎల్ )లిబరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు మావులూరి విశ్వనాథ్**





**రాయచోటి డిసెంబర్ 18 ప్రజా జ్యోతి :** పూల తోటపల్లి నుంచి సుండుపల్లి రోడ్లోకి ఉన్నటువంటి దారి సమస్యను పరిష్కరించాలని రాయచోటి తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్ )లిబరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు మావులూరి విశ్వనాథ్ మాట్లాడుతూ రాయచోటి టౌను పరిధిలో సుండుపల్లి రోడ్డు నుంచి పూల తోట పల్లెకు పోయే దారిని కొంతమంది ఆక్రమించారని తక్షణమే దారి సమస్యలు పరిష్కరించాలని ఆయన కోరారు కొన్ని సంవత్సరాల నుండి ఉన్న దారిని కొంతమంది ఆక్రమించి దారి లేకుండా చేసి వేలాదిమంది ప్రజలకు ఆటంకం కలిగించాలని ఆయన ఆరోపించారు బుధవారం స్థానిక వందలాది మంది తో కలిసి రాయచోటి తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు అనంతకు తహసిల్దార్ నరసింహా కుమార్ గారికి విన్నవించారు వెంటనే తహసిల్దార్ నరసింహా కుమార్ స్పందించి దారి సమస్య ఉన్న ప్రాంతానికి వచ్చి దారి లేకుండా చేస్తున్నటువంటి వారితో మాట్లాడి దారి కి ఆటంకం కలిగించరాదని తెలియజేశారు వీలైనంతవరకు త్వరలో దారి సమస్య పూర్తిస్థాయిలో పరిష్కారం చేస్తామని ఆయన హామీ ఇవ్వడం జరిగిందన్నారు సిపిఐ ( ఎంఎల్ )లిబరేషన్ పార్టీ నాయకులకు తహసిల్దార్ గారికి కృతజ్ఞతలు తెలియజేసారు ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్ )లిబరేషన్ నాయకులు ఎం వెంకట చలపతి రఘునాథ్ స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున

# మైపాడు బీచ్ సమగ్ర అభివృద్ధికి సహకరించండి

## కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**డిసెంబర్ 18 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ):** పరిసర జిల్లాలు, పొరుగు రాష్ట్రాల నుండి కూడా బీచ్ కు పర్యాటకులు వస్తుంటారు. 2019%-%2024 కాలంలో సరైన నిర్వహణ లేక మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయి. మైపాడు బీచ్‌ను పర్యావరణహితమైన, ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయండి. నెల్లూరు%-%మైపాడు రహదారి పూర్తి అయ్యే దశలో ఉంది. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ కు ఎమ్మెల్యే ప్రశాంతమ్మ వినతి. సానుకూలంగా స్పందించిన మంత్రి, మైపాడు బీచ్ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని వెల్లడి.నెల్లూరు జిల్లాకు తలమానికమైన అత్యంత ప్రజాదరణ పొందిన పర్యాటక ప్రాంతం మైపాడు బీచ్ సమగ్ర అభివృద్ధి చేసేందుకు సహకరించాలని కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ గారికి విన్నవించారు. ఈ మేరకు విజయవాడలోని మంత్రి కార్యాలయంలో మంత్రితో భేటీ అయిన ఆమె మైపాడు బీచ్ అభివృద్ధిపై సుదీర్ఘంగా చర్చించారు. ఇందుకూరుపేట మండలంలో ఉన్న మైపాడు బీచ్ కు 2004 సంవత్సరంలో అప్పటి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు మైపాడు బీచ్‌లో పర్యాటక రిసార్టులు (హరిత రిసార్టులు) అభివృద్ధి చేయుటకు సుమారు ఎకరాలు 7.00 విస్తీర్ణంలో శంకుస్థాపన చేశారన్నారు. ఇందుకోసం స్థానిక గ్రామస్తుల నుండి భూమిని సేకరించి, వారికి ప్రత్యామ్నాయ భూమి కేటాయించారన్నారు.2014 నుండి 2019 కాలంలో గౌరవనీయ కేంద్ర మంత్రి ఎం. వెంకయ్య నాయుడు.. మైపాడు బీచ్ పర్యాటక మౌలిక వసతుల అభివృద్ధికి రూ.14 కోట్ల నిధులను మంజూరు చేశారనీ చెప్పారు. దాంతోపాటు, వుడ్ కాటేజీలు, అదనపు వసతి గృహాలు, ఫంక్షన్ హాల్, ఇతర సౌకర్యాలు కల్పించారని చెప్పారు. అప్పట్లో ఇక్కడి హరిత రిసార్టులు రాష్ట్రంలోనే రెండవ అత్యధిక ఆదాయం ఆర్జించిన పర్యాటక కేంద్రంగా నిలిచి, స్థానికులకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలను కల్పించాయనీ వెల్లడించారు.మైపాడు బీచ్‌కు ఎస్‌పీఎస్ నెల్లూరు జిల్లా మాత్రమే కాకుండా, పరిసర జిల్లాలు మరియు పొరుగు రాష్ట్రాల నుండి కూడా పర్యాటకులు వస్తుంటారనీ, అయితే 2019 %-%2024 కాలంలో సరైన నిర్వహణ లేకపోవడం వల్ల పర్యాటక మౌలిక సదుపాయాలు తీవ్రమైన స్థాయిలో దెబ్బతిన్నాయన్నారు. 2024 నాటికి అనేక హరిత రిసార్టులు శిథిలావస్థకు చేరి, ప్రజల భద్రతకు ముప్పుగా మారాయన్నారు. సాధారణ ఎన్నికల ముందు ఈ హరిత రిసార్టులను ఒక ప్రైవేట్ ఏజెన్సీకి అప్పగించగా.. ఆ ఏజెన్సీ 6%-%7 హరిత రిసార్టులను స్వాధీనం చేసుకొని కూడా సరైన నిర్వహణ చేయలేదనే ఆరోపణలు ఉన్నాయన్నారు. విద్యుత్ బిల్లులు చెల్లించకపోవడం వల్ల విద్యుత్ సరఫరా నిలిపి వేయబడిన సంఘటనలు కూడా చోటుచేసుకున్నాయనీ, ప్రస్తుత ప్రైవేట్ ఏజెన్సీ ఒప్పందాన్ని రద్దు చేసి, సమర్థవంతమైన అప్పగించాలని ప్రజల నుంచి విజ్ఞప్తులు వస్తున్నాయని మంత్రికి తెలియజేశారు.ప్రస్తుతం మైపాడు బీచ్‌ను పర్యావరణహితమైన, ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయుటకు సమగ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయనీ, నెల్లూరు %-%మైపాడు రహదారి (33 అడుగుల వెడల్పు) దాదాపు పూర్తయ్యే దశలో ఉందన్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారి పి4 విజన్‌కు అనుగుణంగా, సుమారు రూ.5 కోట్ల విలువైన పనులు కొనసాగుతున్నాయనీ చెప్పారు.అదనంగా, నీటి ఆధారిత పర్యాటక కార్యకలాపాలు, వాటర్ స్పోర్ట్స్, జలమార్గాల



అభివృద్ధి, సంప్రదాయ మత్స్యకారుల జీవనోపాధిని బలోపేతం చేసే మౌలిక వసతుల పనులు చేపట్టబడుతున్నాయన్నార. రహదారి ఇరువైపులా 50 చొప్పున వాణిజ్య దుకాణాల నిర్మాణం పూర్తయ్యిందనీ, ప్రైవేట్ రిసార్టుల ఏర్పాటుకు కూడా ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయనీ, బ్లూ ఫ్లాగ్ సర్టిఫికేషన్ పొందేందుకు చర్యలు కొనసాగుతున్నాయనీ వెల్లడించారు. అభివృద్ధి కార్యక్రమాలు, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, ఉన్నత పర్యాటక ప్రమాణాల నిర్వహణ దృష్ట్యా, మైపాడు బీచ్‌లో హరిత రిసార్టులను నిర్వహిస్తున్న ప్రస్తుత ప్రైవేట్ ఏజెన్సీతో ఉన్న ఒప్పందాన్ని రద్దు చేసి, సరైన నిర్వహణ, పరిశుభ్రత మరియు ప్రొఫెషనల్ మేనేజ్‌మెంట్ ఏజెన్సీకి అప్పగించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే ప్రశాంతమ్మ విజ్ఞప్తులను పరిశీలించిన మంత్రి కందుల దుర్గేష్ మైపాడు బీచ్ సమగ్ర అభివృద్ధికి తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మంత్రితో భేటీలో పెన్నా డెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, టిడిపి నాయకులు వంశీ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాలిక కిడ్నాప్ కేసులో నిందితునికి జైలు శిక్ష

**బద్వేల్ డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి న్యూస్) :** బద్వేల్ రూరల్ పోలీస్ స్టేషన్ సర్కిల్ బి.కోడూరు పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ బాలికను కిడ్నాప్ చేసిన కేసులో బి. కోడూరు మండలం అక్కుపాలెం గ్రామానికి చెందిన కంటగండ్ల ఓబయ్య అనే వ్యక్తికి ఐదు సంవత్సరాలు జైలు శిక్ష,వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ బద్వేల్ కోర్టు అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వై. జె. పద్మశ్రీ గారు తీర్పును వెలువరించారు. వివరాల్లోకెళితే బి. కోడూరు మండలం, అక్కుపాలెం గ్రామానికి చెందిన 16 ఏళ్ళ మైనర్ బాలికను, 06.01.2019 తేదీన న అదే గ్రామానికి చెందిన కంటగండ్ల ఓబయ్య (నవీన్)అనే యువకుడు (21 సం.) మాయమాటలు చెప్పి కిడ్నాప్ చేసి అనుభవించాలనే ఉద్దేశ్యంతో అహోబిలం తీసుకువెళ్లాడు. కిడ్నాప్ పై వారి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు బి.కోడూరు పి.ఎస్ అప్పటి ఎస్.ఐ ఘన మద్దిలేటి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా బాలికను కిడ్నాప్ చేసిన ముద్దాయిని గుర్తించి అరెస్టు చేసి



దర్యాప్తు పూర్తి చేసి నిందితుడిపై ఆధారాలతో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. సదరు కేసును బద్వేలు సీనియర్ సివిల్ జడ్జి వై.జె పద్మశ్రీ గారు కేసును విచారణ జరిపి ముద్దాయిపై నేర నిరూపణ కావడంతో ముద్దాయికి 5 సం.లు జైలు శిక్ష మరియు రూ. వెయ్యి జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ఈ కేసును సమర్థవంతంగా ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి. కృష? గారు కోర్టులో బలమైన వాదనలు వినిపించారు. సదరు కేసును సాక్షులను సకాలంలో కోర్టులో ప్రవేశపెట్టేలా చర్యలు తీసుకున్న బద్వేలు రూరల్ సి.ఐ కృష?య్య, అప్పటి ఎస్.ఐ ఘన మద్దిలేటి ని కోర్టు కానిస్టేబుల్ రమణ, కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్ కిషోర్ కుమార్ లను వై. ఎస్.ఆర్ కడప జిల్లా ఎస్.పి శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ప్రత్యేకంగా అభినందించారు.మహిళలు మరియు చిన్నారుల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా, వేధింపులకు వారిపై ఇతర నేరాలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా వదిలిపెట్టేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని, అటువంటి వారిపై రౌడీ షీట్లు తెరవడంతో పాటు, అవసరమైతే పీడీ యాక్ట్ (పి. డి. యాక్ట్) ప్రయోగిస్తామని ఎస్.పి హెచ్చరించారు.

# వై.ఎస్.ఆర్ కడప జిల్లా పోలీసు శాఖ పత్రికా ప్రకటన

**డిసెంబర్ 18 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్**
వై.ఎస్.ఆర్ కడప జిల్లాకు ఎంపికైన లోకల్ మరియు నాన్ లోకల్ ఎస్సిటిపిసి అభ్యర్థులు ( సివిల్ ) (మెన్ అండ్ వుమెన్ ) తమకు కేటాయించిన శిక్షణ కేంద్రాలలో (పురుషులకు పిటిసి కళ్యాణి డ్యామ్ - తిరుపతి, మహిళలకు టిటిసి - ఒంగోలు) 21.12.2025 తేదీ నుండి 9 నెలల శిక్షణ పొందవలసి ఉంటుంది. ఈ సందరరేగా పై శిక్షణకు సంబంధించిన ముందస్తు ప్రక్రియలో భాగంగా, ఎంపికైన అభ్యర్థులందరూ 21.12.2025 తేదీన ఉదయం 7:00 గంటలకు జిల్లా పోలీసు కార్యాలయానికి క్రింద తెలుపబడిన పత్రాలను తప్పనిసరిగా తీసుకురావలసినదిగా కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, %శ్రూ% గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

అభ్యర్థులు తీసుకురావలసిన పత్రాలు:

1) అన్ని ఒరిజినల్ ఎడ్యుకేషనల్ సర్టిఫికెట్లు మరియు ఒక (01) సెట్ అటెస్టెడ్ జిరాక్స్ కాపీలు.
2) ఎస్బిఐ బ్యాంక్ లో స్టయిఫండ్ /శాలరీ జమ నిమిత్తం సేవింగ్ అకౌంట్ ఓపెన్ చేసి పాస్ బుక్ మొదటి పేజీ జిరాక్స్



కాపి
3) 5 వేల రూపాయలు - తిరిగి ఇవ్వబడే కాషన్ డిపాసిట్ మరియు మెస్ కొరకు
4) 3 వేల రూపాయలు- యూనిఫామ్ ఆర్టికల్స్ కొరకు
5) సర్వీస్ బుక్ %--% 01 (పోలీస్ డిపార్ట్మెంట్ వారు)
6) స్టాంప్ సైజ్ ఫోటోలు %--% 06 (ఐడెంటిటీ కార్డు / ఆరోగ్య భద్రతా కార్డు కొరకు)
7) రూ.100/- స్టాంప్ పేపర్‌పై అగ్రిమెంట్ బాండ్

పై ప్రక్రియ పూర్తయిన అనంతరం, అదే రోజు అనగా 21.12.2025 వ తేదీన తనిఖీ చేయబడిన అభ్యర్థులను 9 నెలల శిక్షణ నిమిత్తం అవసరమైన లగేజీతో సహా, పురుష అభ్యర్థులు - పి టి సి , తిరుపతి శిక్షణ కేంద్రానికి, మహిళా అభ్యర్థులు - పి టి సి , ఒంగోలు శిక్షణ కేంద్రానికి బయలు దేరాల్సి ఉంటుంది. కావున, ఎంపికైన అభ్యర్థులందరూ అవసరమైన అన్ని వస్తువులతో సిద్ధంగా హాజరు కావలసిందిగా కోరడమైనది.శిక్షణా కేంద్రానికి వెళ్లే అభ్యర్థుల వెంట బంధువులను అనుమతించరని తెలిపారు. అదే విధంగా ఎటువంటి విలువైన వస్తువులు తీసుకొని రాకూడదు. కేసులలో ఉన్న అభ్యర్థులకు సంబంధించి, ఎస్ ఎల్ పి బి ఆర్ బి నుండి తగు అనుమతి అందిన అనంతరం వేరుగా సమాచారం ఇవ్వబడుతుందని జిల్లా ఎస్.పి తెలిపారు.

# రాష్ట్రస్థాయి కోకో పోటీలకు ఎన్నికైన సరోజిని నాయుడు పురపాలక ఉన్నంత పాఠశాల విద్యార్థునులు

**గుంతకల్లు డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి):** స్థానిక సరోజినీ నాయుడు పురపాలక బాలికల ఉన్నంత పాఠశాల విద్యార్థిను లు బి.నిహారిక,ఎస్. ఆలియా తస్లీమ్ అనంతపురం జిల్లా జూనియర్ కోకో జట్టుకు రాష్ట్రస్థాయి కోకో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.శంకరయ్య తెలిపారు. ఈ నెల 19 నుంచి 21 వరకు ప్రకాశం జిల్లాలోని జై పంగలూరులో రాష్ట్ర స్థాయి కోకో పోటీలు జరుగుతాయని తెలిపారు. విద్యార్థునీలకు వ్యాయామ ఉపాధ్యాయులు కె. విజయ ప్రశాంతి,కె.ఆశా, ప్రధాన ఉపాధ్యాయులు శంకరయ్య, ఉపాధ్యాయులు ప్రతిదీ ఇచ్చి పరీదు ఇచ్చి అభినందించారు.



## లక్కిరెడ్డిపల్లె సీఐ గా బాధ్యతలు స్వీకరించిన కృష్ణంరాజు నాయక్ ను కలిసిన రామాపురం టీడీపీ మండల అధ్యక్షుడు గాలివీటి సురేంద్ర రెడ్డి మరియు టీడీపీ నాయకులు



**రామాపురం డిసెంబర్ 18 ప్రజా జ్యోతి :** లక్కిరెడ్డిపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన కృష్ణంరాజు నాయకులు మర్యాద పూర్వకంగా కలిసిన రామాపురం మండల టీడీపీ అధ్యక్షుడు గాలివీటి సురేంద్ర రెడ్డి సిఐ కృష్ణంరాజుని శాలువా కప్పి బొకే ఇచ్చి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆగ్రో వెంకట రామిరెడ్డి,నాగిరెడ్డి దేవదర్శన్ రెడ్డి నేర్సుపల్లి సహదేవరెడ్డి,డివిఎంసి మెంబర్ గంపాల వెంకటరమణ ప్రదీప్ కుమార్ రెడ్డి బండపల్లి రాంబస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కడప కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి ఈస్ట్ జోన్‌లో ఆకస్మిక తనిఖీ



**కడప ప్రజాజ్యోతి డిసెంబర్ 18:** కడప నగరపాలక సంస్థ కమిషనర్ . మనోజ్ రెడ్డి నిర్వహించిన విజిట్‌లో భాగంగా ఈస్ట్ జోన్‌లో పర్యటించారు. పర్యటన భాగంగా ఈస్ట్ జోన్ పరిధిలోని 8వ మరియు 25వ డివిజన్లలో శానిటేషన్ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విధి సమయం పూర్తికాకముందే ఇంటికి వెళ్తున్న శానిటేషన్ వర్కర్లపై ఆగ్రహం వ్యక్తం చేసిన కమిషనర్, అలాంటి వర్కర్లకు హాజరు (అబ్సెంట్) వేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పని సమయాన్ని వృథా చేయకుండా పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని, వార్డుల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శానిటేషన్ పనులు నిరంతరం కొనసాగాలని సూచించారు.అనంతరం 25వ డివిజన్‌ను సందర్శించిన కమిషనర్ అక్కడ వర్కర్ల హాజరును పరిశీలించారు. స్థానిక ప్రజలతో మమేకమై చెత్త సేకరణ సక్రమంగా జరుగుతోందా, కాలువల శుభ్రత పనులు నిర్వహిస్తున్నారా లేదా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలనే అంశంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు.

## మానవత్వం చాటుకున్న ఆటో యూనియన్..



**డిసెంబర్.. 18 (ప్రజాజ్యోతి పోలవరం ప్రతినిధి):** అనారోగ్యంతో మృతి చెందిన పోలవరం ఆటో డ్రైవర్ గొడ్డాటి నాగు కుటుంబానికి మదర్ తెరెసా ఆటో యూనియన్ ఆధ్వర్యంలో రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబానికి ఈ సహాయం కొంతైనా ఊరట కలిగిస్తుందని యూనియన్ నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, సభ్యుల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా యూనియన్ పనిచేస్తోందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి పరిస్థితుల్లో ఉన్న ఆటో డ్రైవర్ల కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇస్తూ, మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు జుజ్జువరపు నరసింహమూర్తి, ఉపాధ్యక్షుడు యారమల సూర్యప్రకాష్, ట్రెజరర్ బచ్చు రాంబాబు, ఎం.సూరిబాబు తదితర ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు ఎమ్మెల్యే ప్రజా దర్బార్

### వినతులు స్వీకరించనున్న ఎమ్మెల్యే వరద..



**డిసెంబర్ 18 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ప్రొద్దుటూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి రేపు అనగా 19-12-2025 తేదీ శుక్రవారం నాడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు తమ క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజల నుండి వినతులను నేరుగా స్వీకరిస్తారు. ప్రజలు తమ సమస్యలను, విజ్ఞప్తులను ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డికి నేరుగా తెలియజేయడానికి ఇది ఒక మంచి అవకాశం. ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుచున్నామని ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు తెలియజేశాయి.

## అంగన్వాడీలకు నూతన మొబైల్ ఫోన్లు



**డిసెంబర్ 18 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** అంగన్వాడీ కార్యకర్తలకు గతంలో ఇచ్చిన మొబైల్ ఫోన్లు సరిగా పని చేయకపోవడం వలన అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను అర్థం చేసుకుని కూటమి ప్రభుత్వం రాష్ట్రం మొత్తం అంగన్వాడీ కార్యకర్తలకు నూతన మొబైల్స్ అందించడం జరిగింది. ఇందులో భాగంగా ప్రొద్దుటూరు అర్బన్, రూరల్ ప్రాజెక్టు పరిధి లోని అర్బన్ 232 మొబైల్స్, రూరల్ -165 మొబైల్స్ ను స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అర్బన్ సిడిపిఓ జి.భాగ్యలక్ష్మి, సూపర్ వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శిగా జబివుల్ల



**డిసెంబర్ 18 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** తెలుగుదేశం పార్టీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శిగా తన నియామకానికి సహకరించిన ప్రొద్దుటూరు శాసనసభ్యులు వరదరాజుల రెడ్డిని కలిసి గురువారం శుభాకాంక్షలు తెలియజేసి ఆయనకు స్వీట్లు అందించిన జబివుళ్ళ. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి, లోకేష్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# అభిమానులతో వెల్లివిరిసిన బీసీ భవన్....
# రమణారావు కు శుభాకాంక్షల వెల్లువ

**- ఘనంగా రాష్ట్ర నాగవంశ కార్పొరేషన్ చైర్మెన్ రమణారావు జన్మదిన వేడుకలు**





**విజయవాడ , ప్రజాజ్యోతి న్యూస్:** జయవాడ గొల్లపూడి మైలురాయి సెంటర్ వద్ద ఉన్న బీసీ భవన్ అభిమానులతో వెల్లువెరిసింది. తమ అభిమాన నాయకుడు ,ఆంధ్ర రాష్ట్ర నాగవంశ వెలేరే కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు జన్మదినం సందరరేగా అభిమానులు , నాగవంశ వెలేరే కార్పొరేషన్ డైరెక్టర్లు , నాగవంశ సంక్షేమ సంఘ సభ్యులు , నాగవంశ కులస్తులు శుభాకాంక్షలు వెల్లువ కురిపించారు. ఈ మేరకు రమణారావు పుట్టినరోజు వేడుకలు అందరి సమక్షంలో ఘనంగా జరిగాయి. ఈ సందరరేగా అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఆ భగవంతుడు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ,రమణారావు శ్రేయస్సును ,అభివృద్ధిని కోరుకుంటూ భవిష్యత్ లో మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని మనసారా కోరుకుంటూ పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# భారత రాజ్యాంగం ప్రతినిధి జింకల వేణుగోపాల్ కి ఘన సన్మానం



**గుంతకల్లు డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి):** అమరావతి బాపట్ల జిల్లా నందు భారతదేశం లో భాగంగా అమరావతి వెళ్లడం జరిగింది ఈరోజు అమరావతి నందు జై భీమ్ ఆర్మీ ప్రతినిధి అయినటువంటి వినోద్ మరియు వారి మిత్ర బృందం కలసి భారత రాజ్యాంగ అవగాహన వేణుగోపాల్ ని మరియు ప్రతినిధి జింకల మంతకల్ ని ఘనంగా సన్మానించారు. అనంతరం జై భీమ్ ప్రతినిధి వినోద్ మాట్లాడుతూ మన భారత దేశంలో ప్రతి ఒక్కరూ రాజ్యాంగం పట్ల చట్టాల పట్ల అవగాహన కలిగి ప్రజలు తమ ఓటు విలువను తెలుసుకొని తన ఓటు ద్వారా సరైన ప్రభుత్వాన్ని ఎన్నుకున్నప్పుడే కుల రహిత, సమాజం, మత రహిత సమాజం, అలాగే శ్రమ దోపిడీ లేని సమాజం, ఆర్థిక దోపిడీ లేని దేశంగా, మరియు జీరో బడ్జెట్ రాజకీయాలు జరిగేలా చూడాలని అలా అయితే భారతదేశ అభివృద్ధి చెందగలదని భావించి, భారత రాజ్యాంగం పట్ల చట్టాల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తు న్నారు. ముఖ్యంగా విద్యార్థులలో చట్టాల పట్ల భారత రాజ్యాంగం పట్ల అవగాహన కల్పించడం ద్వారా సమాజం లో ప్రతి సామాన్యుడికి చట్టం పైన అవగాహన కలుగుతుంది. వారి సమస్యలను వారే పరిష్కరించుకోగలుగుతారు ఎవరి దగ్గరికి పోయి మోసపో కుండా ఎవరి సమస్యలను వారే పరిష్కరించే దిశగా సమాజంలో ఉన్న ప్రతి పౌరుడు అడుగులు ముందు కు వేయగలుగుతారు అని భావిస్తున్నాము భారత రాజ్యాంగ అవగాహన వేదిక కార్యక్రమాలను ఎక్కువగా కాలేజీ లలోను స్కూళ్లలోనూ నిర్వహిస్తున్నారు మరియు. రాజ్యాంగ పీఠికపై అవగాహన కల్పిస్తూ మరియు రాజ్యాంగం పై పోటీ పరీక్షలు నిర్వహిస్తాం. అలాగే భీమ్రావు రాంజీ అంబేద్కర్ వాల్యూ ఎడ్యుకేష న్ అనే పేరు మీద గ్రంథాల యం నడుపుతున్నాం. అలాగే పర్యావరణపైన, బాల,బాలిక లకు స్పోర్ట్స్ పైన, మహిళా సాధికారత పైన, ప్రభుత్వ ఆసుపత్రి నందు ఉచిత రక్తదాన కార్యక్రమాలు, పర్యావరణ కోసం చెట్లు నాటించడం, వంటి కార్యక్ర మాలు చేస్తూ ప్రజల పట్ల సమాజం పట్ల బాధ్యత గల సంస్థలతో కలిసి సామాజిక కార్యక్రమాలలో పాల్గొంటూ దాని ద్వారా ఎక్కువగా ప్రజలను భాగస్వాములు చేయా గలమని ఉద్దేశంతో ఈ భారత రాజ్యాంగ అవగాహన వేదిక పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంది. సమాజం లో ఉన్న అన్ని రంగాలలో ఉన్న ప్రజలను చైతన్య పరుస్తూ వస్తు అలాగే మా పల్నాడు జిల్లా వచ్చి భారత రాజ్యాంగం పై అవగాహన కల్పించినందుకు మాకు మా సూార్తిదాయకమైన తెలియజే శారు. ఈ కార్యక్రమంలోజి. దుర్గ అడ్వకేట్. గురజాల శ్యామ్ వెలేరే అసోసియేషన్ సచివాలయం, నేరిగా వినోద్ అడ్వకేట్, బాకి మధు, అక్షయ బ్యాంక్ ఎంప్లాయ్ వీలగలేటి సాగర్, వెటర్నరీ డాక్టర్ మేరీగా మరియు జింకల వశిష్ట తదితరులు పాల్గొనడం జరిగింది.

# SPSR నెల్లూరు జిల్లాలో నిర్వహిస్తున్న కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ (CRPs) శిక్షణ కార్యక్రమం



**డిసెంబర్ 18 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ మేనేజ్డ్ నేచురల్ ఫార్మింగ్ రైతు సాధికార సమస్థ ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లాలో నిర్వహిస్తున్న 5 రోజుల కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా నాలుగో రోజు శిక్షణను పూజితా గ్రాండ్‌లో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం నేచురల్ ఫార్మింగ్ శాస్త్రవేత్త శ్రీ విజయ్ కుమార్ నాయక్ గారు, కోఆర్డినేటర్ శ్రీమతి శివ జ్యోతి గారు పాల్గొని నేచురల్ ఫార్మింగ్‌ను ప్రోత్సహించే లక్ష్యంతో బయో ఇన్పుట్స్ వాడకాలపై ముఖ్య సూచనలు అందించారు. అనంతరం జిల్లాలోని 160 మంది కు ఉచితంగా 1 లీటర్ నేమాస్త్రం పంపిణీ చేశారు. రైతు సాధికార సమస్థ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీ రవిచంద్ర గారు ఈ సందరరేగా మాట్లాడుతూ, "ప్రతి నేచురల్ ఫార్మింగ్ ఆచరణలో పెట్టడమే కాక, ఇతర రైతులకు కూడా అవగాహన కల్పించి విస్తృతంగా ప్రచారం చేయాలి" అని సూచించారు. శిక్షణ కార్యక్రమంలో నేచురల్ ఫార్మింగ్ ట్రైనింగ్ % కెపాసిటీ బిల్డింగ్ అసోసియేట్ శ్రీ పి. చంద్ర గారు, మార్కెటింగ్ యాంకర్ శ్రీ మల్లికార్జున గారు పాల్గొన్నారు.

# "చాంపియన్ ఫార్మర్స్"తో వ్యవసాయ రంగంలో సమగ్ర సంస్కరణలు

**వరి ఆధారిత సాగు నుంచి ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లింపు**

**రెండవ రోజు కలెక్టర్ల సదస్సులో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల**

**ఛాంపియన్ ఫార్మర్ కాన్సెప్ట్ మంచి ప్రయోగం**

**-- కలెక్టర్‌ను అభినందించిన ముఖ్యమంత్రి**



**నెల్లూరు, డిసెంబర్ 18 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** నెల్లూరు జిల్లా వ్యవసాయ రంగంలో సమగ్ర సంస్కరణలు తీసుకురావాలనే లక్ష్యంతో వినూత్నంగా "చాంపియన్ ఫార్మర్స్" కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. అమరావతిలోని సచివాలయంలో గురువారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నిర్వహించిన కలెక్టర్ల కానారేన్స్‌లో రెండవ రోజు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల "చాంపియన్ ఫార్మర్స్" కార్యక్రమం వివరాలను ప్రజెంటేషన్ ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందరరేగా జిల్లాలోని నీటి నిల్వల పరిస్థితి, పంటల మార్పు , రైతుల ఆదాయం పెంచేందుకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..వరి పంటపై అధికంగా ఆధారపడటం, వ్యవసాయ కూలీ కొరత, ఎరువులు, పురుగుమందుల అధిక వినియోగం, ప్రత్యామ్నాయ పంటలకు సరైన మార్కెట్ లేకపోవడం, ప్రాసెసింగ్ లేకపోవడం వల్ల గిట్టుబాటు ధర లభించకపోవడం లాంటి ప్రధాన సమస్యలను రైతులే ముందుండి పరిష్కరించాలన్నదే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. గత కొన్ని సంవత్సరాల్లో సాగు విస్తీర?ం తగ్గినప్పటికీ 2024 నుంచి పరిస్థితి మారిందన్నారు. ఈ ఏడాది సోమశిలలో 100 మీటర్ల స్థాయిలో 75 టీఎంసీల నీటి నిల్వ ఉండగా, కండలేరు వద్ద 62 టీఎంసీల నీరు ఉందన్నారు. జిల్లాకు మొత్తం 185 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం ఉండగా, నిల్వకు అవకాశం లేక 135 టీఎంసీల నీటిని పెన్నా నదిలోకి విడుదల చేయాల్సి వచ్చిందన్నారు. ఇది ఒకవైపు శుభవార్త అయినప్పటికీ, మరోవైపు వ్యవసాయ నిర్వహణలో కొత్త సవాళ్లను తెచ్చిందన్నారు. ప్రస్తుతం జిల్లాలో సుమారు 80 శాతం మంది రైతులు వరినే సాగు చేస్తున్నారని, ఈ ఏడాది వరి సాగు విస్తీర?ం 5 లక్షల ఎకరాల నుంచి 7.5 లక్షల ఎకరాలకు పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను మళ్లించడమే "చాంపియన్ ఫార్మర్స్" కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. వ్యవసాయ కూలీల కొరత, వ్యవసాయ యాంత్రీకరణ లోపం, ఎరువులు%--%పురుగుమందుల అధిక వినియోగం, మార్కెట్ లింకేజ్ లేకపోవడం, ఆహార ప్రాసెసింగ్%--%విలువ జోడింపులో పెట్టుబడుల కొరత వంటి అంశాలను ఈ కార్యక్రమం ద్వారా పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. రైతులు మార్పును మాటలతో కాకుండా ప్రదర్శనల ద్వారా చూస్తేనే నమ్ముతారని, "చూసితే నమ్ముతారు" అనే సూత్రంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 727 పంచాయతీల్లో ప్రతి గ్రామానికి ఒక చాంపియన్ ఫార్మర్‌ను గుర్తించామని, ఆయనే ఆ గ్రామానికి రోల్ మోడల్‌గా, అంబాసిడర్‌గా వ్యవహరిస్తారని చెప్పారు. గ్రామ వ్యవసాయ సహాయకులు (%వాూూ%లు) వీరిని నిరంతరం మార్గనిర్దేశం చేస్తారని వివరించారు. జిల్లాను పశ్చిమ, మధ్య, తూర్పు నెల్లూరుగా విభజించి, ప్రాంతానికనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. మధ్య నెల్లూరులో మొక్కజొన్న సాగును ప్రోత్సహిస్తున్నామని, జిల్లాలో నాలుగు ఎథనాల్ ప్లాంట్లు ఏర్పాటవుతున్న నేపథ్యంలో మొక్కజొన్నకు మార్కెట్ ఉందన్నారు. పశ్చిమ నెల్లూరులో నిమ్మ, వేరుశనగ పంటలతో పాటు విలువ జోడింపు పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నామని, డెల్టా ప్రాంతాల్లో విత్తన ఉత్పత్తి, ఆక్వా, క్రాబ్ కల్చర్, అరటి, ఆయిల్ పామ్ వంటి పంటలను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. వ్యవసాయ యాంత్రీకరణను పెంపొందించేందుకు విత్తనం నుంచి కోత వరకు ఉపయోగపడే 45 రకాల యంత్రాలను గుర్తించామని, వీటిపై ప్రభుత్వం 30 శాతం సబ్సిడీ, 35 శాతం బ్యాంకు రుణం అందిస్తోందని తెలిపారు. రైతు వాటా కేవలం 35 శాతం మాత్రమేనని, ఈ వివరాలతో కూడిన పుస్తకాలను రైతులకు అందించామని చెప్పారు. బ్యాంకర్లతో సమావేశాలు నిర్వహించి, వ్యవసాయ యాంత్రీకరణకు ప్రాధాన్యత రంగ రుణాల కింద తప్పనిసరిగా రుణాలు ఇవ్వాలని సూచించామని తెలిపారు. ఇప్పటికే గ్రామ స్థాయిలో ప్రదర్శనలు ఏర్పాటు చేశామని, మొక్కజొన్న, ఎథనాల్ లింకేజ్ సమావేశాలు జరుగుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమం పూర్తిగా ఫలితాలు ఇవ్వడానికి రెండు సీజన్లు పడుతాయని, అయితే ప్రారంభ దశలోనే మంచి ఫలితాలు కనిపిస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. డ్రమ్ సీడర్, డ్రోన్ స్ప్రేయింగ్ వంటి ఆధునిక పద్ధతులను చాంపియన్ ఫార్మర్స్ ద్వారా రైతులు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందరరేగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ%ొూ% ఛాంపియన్ ఫార్మర్ అనే వినూత్న ఇనిషియేటివ్ ఎంతో బాగుందని, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లను అభినందిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. శాఖలన్నింటినీ సమగ్రంగా అనుసంధానం చేసి రైతులకు ప్రత్యక్ష ప్రయోజనం కలిగేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించారని పేర్కొన్నారు. మానవ వనరులను సమర్థంగా వినియోగించుకునేలా రూపొందించిన ఛాంపియన్ ఫార్మర్ కాన్సెప్ట్ ఒక మంచి ప్రయోగమని అన్నారు. అమరావతిలోనే ఉండమని హిమాన్షును కోరినప్పటికీ, ఒక జిల్లాకు వెళ్లి అక్కడ నిజమైన ఇంపాక్ట్ చూపిస్తానని కలెక్టరుగా బాధ్యతలు స్వీకరించి, నెల్లూరులో చక్కగా పనిచేస్తున్నారని ముఖ్యమంత్రి ప్రశంసించారు. రైతు సేవా కేంద్రాలు, స్వరా?ంధ్ర విజన్ యూనిట్ల ద్వారా రైతులకు ప్రయోజనం చేకూర్చే ఈ తరహా విధానాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు అవగాహన పెంచాలని సూచించారు. చాంపియన్ ఫార్మర్ల ద్వారా స్వయం సహా సంఘాలు ఏర్పాటు చేయడమో లేదా వారిని ఎంఎస్ఎంఈలుగా తీర్చిదిద్దడమో చేయాలని తెలిపారు. సీజనల్ పంటలకే పరిమితం కాకుండా హార్టికల్చర్ పంటలకూ ఈ విధానాలను విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. ఇటీవల ప్రారంభించిన "రైతన్నా మీ కోసం" వంటి కార్యక్రమాల ఉద్దేశం కూడా రైతులకు తుది ప్రయోజనం అందించడమేనని గుర్తు చేశారు. వ్యవసాయ యాంత్రీకరణ క్లస్టర్లను రైతులకు సులభంగా అందుబాటులోకి తీసుకురావాలని, రైతుల వ్యయం తగ్గి అత్యధిక ఆదాయం వచ్చేలా అన్ని చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

# బీదాను మర్యాదపూర్వకంగా కలిసిన డా,: ఓ.దేవప్రసన్న

**తెలుగుదేశం పార్టీ అంటే బీదా రవిచంద్రన్న**

**బీద రవిచంద్రన్న అంటే తెలుగుదేశం పార్టీ.**



**ఉదయగిరి డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి న్యూస్):** క్రిస్టియన్ సెల్ పార్లమెంటు అధ్యక్షులు బిషప్ డాక్టర్ ఓబులాపురం దేవప్రసన్న మర్యాదపూర్వకముగా బీదా రవిచంద్రను కలిసిన. ఆయన సందరరేగా డా:దేవ ప్రసన్న మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడులి బీద రవిచంద్ర అన్నకు ఏ బాధ్యతలు అప్పగించిన అలుపెరుగని కష్టం చేసి అప్పగించబడిన బాధ్యత కలిగిన ఏ పనికైనా ఆయన న్యాయం చేసే నాయకుడు అని ఆయనను కొనియాడారు బీదా రవిచంద్రన్న నెల్లూరు పార్లమెంటు అధ్యక్షులుగా ఎన్నిక అయినందుకు చాలా సంతోషంగా ఉందని క్రిస్టియన్ సెల్ పార్లమెంట్ అధ్యక్షులు డా: ఓబులాపురం దేవప్రసన్న అన్నారు. ఈ సందరరేగా బీద రవిచంద్ర కు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# అంగన్వాడీ సేవలకు డిజిటల్ బలం బాపట్లలో 5G ఫోన్ల పంపిణీ



**బాపట్ల డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి):** బాపట్ల పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయం సాక్షిగా అంగన్వాడీ సేవల్లో ఒక కీలకమైన మార్పుకు నాంది పడింది. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన అత్యాధునిక శామ్సంగ్ 5%+% మొబైల్ ఫోన్లను బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అంగన్వాడీ సిబ్బందికి స్వయంగా అందజేశారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ, అంగన్వాడీ కార్యకర్తలే గ్రామీణ సంక్షేమానికి మౌలిక స్థంభాలని పేర్కొన్నారు. గరిణీలు, బాలింతలు, చిన్నారులకు అందే పోషణ, ఆరోగ్య, విద్యా సేవలు మరింత వేగవంతంగా, పారదర్శకంగా అమలయ్యేందుకు ఈ 5%+% మొబైల్ ఫోన్లు ఉపయోగపడతాయని తెలిపారు. ప్రభుత్వం అందజేస్తున్న సాంకేతిక సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని అంగన్వాడీ కేంద్రాల సేవలను ప్రజలకు మరింత సమర్థంగా చేరవేయాలని సిబ్బందికి ఆయన సూచించారు. గతంలో పంపిణీ చేసిన 4%+% మొబైల్ ఫోన్లు సాంకేతిక సమస్యల కారణంగా సరిగా పనిచేయకపోవడంతో, సేవల అమలులో ఇబ్బందులు ఎదురయ్యాయని ఎమ్మెల్యే గుర్తుచేశారు. అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ఉండేందుకే ప్రస్తుత కూటమి ప్రభుత్వం అత్యాధునిక 5%+% నెట్‌వర్క్‌తో కూడిన శామ్సంగ్ మొబైల్ ఫోన్లను అందించే కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. అంగన్వాడీ వ్యవస్థను డిజిటల్‌గా మరింత బలోపేతం చేయాలనే ప్రభుత్వ సంకల్పానికి ఈ కార్యక్రమం నిదర్శనమని, దీని ద్వారా మాతృశిశు సంక్షేమ సేవలు మరింత నాణ్యతతో ప్రజల చెంతకు చేరుతాయని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు విశ్వాసం వ్యక్తం చేశారు.

# నొస్సం వారి పల్లె గ్రామంలో నువ్వు పంట పరిశీలించిన శాస్త్రవేత్తల బృందం.

**పప్పు దినుసులు, నూనె గింజల పంటలను విస్తారంగా సాగు చేయుటకు రైతులు మొగ్గు చూపాలి.వ్యవసాయ అధికారులు మరియు శాస్త్రవేత్తలు**



**డిసెంబర్ 18 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ముద్దనూరు మండలంలోని నొస్సంవారిపల్లె మరియు పెనికలపాడు గ్రామంలో (సామూహిక ప్రదర్శన క్షేత్రం) జాతీయ మిషన్ వంట నూనెలు మరియు పప్పు దినుసుల అభివృద్ధి పథకం క్రింద సాగు చేసిన నువ్వు మరియు కంది పంటల ను శాస్త్ర వేత్తలు మాధురి, శిల్పకల, మానస అలాగే ఏడీఏ కె రామ మోహన్ రెడ్డి, పరిశీలించి రైతులకు తగు సూచనలు సలహాలు అందించినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిషా?రెడ్డి తెలిపారు. ఈ సందరరేగా శాస్త్రవేత్త మాధురి మాట్లాడుతూ రైతులు నువ్వు పంటలో అక్కడక్కడ వెర్రి తెగులు ఆశించిన మొక్కలను పీకి వేసి,ఏరి వేసి కాల్చి వేయాలి అని తెలిపారు. అలాంటి లక్షణాలు కనిపించిన పొలంలో ఇమిడాక్లోప్రిడ్ 17.8 యస్ యల్ అనే మందును 0.4 యంయల్ మరియు 13.0.45 అనే నీటిలో కరిగే ఎరువును 10 గ్రాములు ఒకలీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి అన్నారు. అలాగే బూడిద తెగులు సోకిన పంట కు క్యాప్టన్ మరియు హెక్సాకొనజోల్ 2 యంయల్ అలాగే 13.0.45 అనే ఎరువును ఒక లీటర్ నీటికి10 గ్రాములు చొప్పున ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి అన్నారు. తదుపరి శాస్త్రవేత్త డాక్టర్ శిల్ప కళ మాట్లాడుతూ కంది పంటలో మారుకా మచ్చల పురుగు నివారణకు కొరాజిన్ మరియు డెల్టా మెత్రిన్ కలిపి పిచికారీ చేయాలి అన్నారు. కంది పంటలో ప్రతి సారి వేప నూనె విరివిగా పిచికారి చేసుకుంటే మంచి ఫలితం వస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు కె.సందీప్, జి.నాగమణి ,మరియు గ్రామ రైతులు యస్,విశ్వనాథ్ రెడ్డి,శివ రామిరెడ్డి మరియు తదితర రైతులు పాల్గొన్నారు.

# ఇంచార్జ్ మేయర్ గా బాధ్యతలు స్వీకరించిన డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్



**డిసెంబర్ 18 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** నెల్లూరు జిల్లా కార్పొరేషన్ కార్యాలయం నందు ఇంచార్జ్ మేయర్ గా బాధ్యతలు స్వీకరించిన డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్. దగ్గరుండి అన్నీ తానై వ్యవహరించి రూప్ కు అభినందనలు తెలిపిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి.

# విద్యార్థులకు వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం

## వ్యవసాయం చాలా గొప్పది

## ఉదయగిరి ఏడీఏ చెన్నారెడ్డి

**దుత్తలూరు డిసెంబర్ 18(ప్రజా జ్యోతి)ప్రతినిధి డి. ప్రసాద్** మండల కేంద్రమైన దుత్తలూరు విశ్వతేజ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులకు దుత్తలూరు మండల వ్యవసాయ శాఖ అనుబంధంతో ఉదయగిరి ఏ డిఏ చిన్నారెడ్డి ఆధ్వర్యంలో ఫీల్డ్ ట్రిప్పు కార్యక్రమం 7 తరగతి నుంచి 10 తరగతి వరకు చదువుతున్నటువంటి విద్యార్థిని, విద్యార్థులందరూ మరియు సైన్సు ఉపాధ్యాయులు కలిసి బ్రహ్మేశ్వరం, ఏరుకొల్లు గ్రామ తదితర ప్రాంతాలలో పౌల్ట్రీ మరియు వ్యవసాయ అనుబంధ విభాగాల పంటల మీద అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏడీఏ చిన్నారెడ్డి మాట్లాడుతూ ఎండ, గాలి,వానాకు, లెక్క చేయకుండా ఈ రోజు రైతు పది చేతి వేళ్లు భూమిలోకి పోతే మన ఐదు వేళ్లు నోట్లో కి పోతున్నవి కనుక దేశానికి వెన్ను ముఖ రైతు వ్యసాయం చాలా గొప్పదని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమం ఈ కార్యక్రమంలో బ్రహ్మేశ్వరం సర్పంచ్ మీసాల సుబ్బరాయుడు పాఠశాల కరస్పాండెంట్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు



## మాజీ సీఎంను కలిసిన ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి



**దువ్వూరు,డిసెంబరు18 ( ప్రజా జ్యోతి)** దువ్వూరు మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి గురువారం మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లి క్యాంప్ ఆఫీస్ లో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా నియోజకవర్గ పార్టీ పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.

## ఉదయగిరి శాసనసభ్యులు. కాకర్ల సురేష్ గారిసహకారంతో


## నర్రవాడ - కొత్తపేట. రోడ్డుకు 2.95 కోట్లు నిధులు

### ".కూటమి సుపరిపాలన ప్రభంజనం.. మేకపాటి మాల్యాద్రి నాయుడు



**దుత్తలూరు డిసెంబర్ 18(ప్రజా జ్యోతి న్యూస్) :** .మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల. సురేష్ గారి సారధ్యంలో ఉదయ గిరి నియోజకవర్గ ప్రజల కు సుపరిపాలన అందిస్తున్నారు అని భారతీయ జనతా పార్టీ నెల్లూరు జిల్లా కిసాన్ మోర్చా మాజీ.ఉపాధ్యక్షులుమేకపాటి మాల్యాద్రి నాయుడు ఈరోజు గురువారం నర్రవాడలో పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు కావస్తున్న సందర్భంగా ఉదయగిరి నియోజకవర్గంలో దుత్తలూరు మండలాన్ని సంక్షేమం అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తూ ప్రజలకు సంతృప్తి పాలనను శాసన సభ్యులు కాకర్ల. సురేష్ అందిస్తున్నారని వారు తెలియజేశారు.ఉదయగిరి నియోజకవర్గ ప్రజలకు చెప్పిన మాట తప్పకుండా మడమ తిప్పకుండా ప్రజలకు ,ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం నర్రవాడ కొత్తపేట రోడ్డుకు 2.95కోట్లు రూపాయలునిధులను మంజూరు చేసిన ఉదయగిరి శాసనసభ్యులు ,కాకర్ల సురేష్ ఉదయగిరి నియోజకవర్గ ప్రజల ఆశయాలను చిగురింప చేస్తున్నారని వారి వెల్లడించారు.ప్రతిపక్ష నేతల అంచనాలకు అందకుండా సంక్షేమం అభివృద్ధి సమయపాలన ప్రజల వద్దకే పాలన సాగిస్తుండటంతో ఉదయగిరి నియోజకవర్గ ప్రజలు కాకర్ల సురేష్ గారిని గ్రామాలలో కర్పూర హారతులతో దీవెనలు ఇస్తున్నారని వారు ఆశాభవం వ్యక్తం చేశారు.ఉదయగిరి నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధికి శ్రీకారం కాకర్ల మార్కును సంపాదించుకున్నారు.యోజకవర్గంలో అనూహ్యమైన మార్పులు తీసుకువచ్చి న ఘనత కాకర్ల సురేష్ దే అని మేకపాటిమాల్యాద్రి నాయుడు తెలియజేశారు.

## ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సమావేశం లో అంకెం ఇందిరా ప్రియదర్శిని..!!




**జి.కొండూరు:( డిసెంబర్ 18, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగే శ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి కొండూరు గ్రామా నికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మైలవరం నియోజకవర్గ రైతు ప్రధాన కార్యదర్శి అంకం సురేష్ సతీ మణి రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంఖ్యం ఇందిరా ప్రియదర్శిని విజయవాడ లోని ఇరిగే షన్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం వేగుళ్ల లీలా కృష? చైర్మన్ ఆధ్యక్షతన జరిగిన ఏ పి ఎస్ ఐ డి సి బోర్డ్ సమావేశంలో మేనేజింగ్ డైరెక్టర్ తిరుమలరావు , ప్రభుత్వ అధికారులు, సహచర డైరెక్టర్ల తో కలిసి పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో తారకరామ ఎత్తిపోతల స్కీమ్, మరియు ఎన్టీఆర్ జిల్లాలో విజిట్ చేసిన పంప్ హౌస్ స్కీమ్ ల స్థితిగతుల గురించి అంకెం ఇందిరా ప్రియదర్శిని ,చైర్మన్ కి, మేనేజింగ్ డైరెక్టర్ కి వివరించటం జరిగింది.

## బడేటి రాధాకృషను సన్మానించిన... శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి,విజయ నాయక్ దంపతులు.




**డిసెంబర్..18( ప్రజాజ్యోతి పోలవరం ప్రతినిధి):** ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమితులైన ఏలూరు ఎమ్మెల్యే బడేటి. రాధాకృష (చంటి) ని ఆయన పార్టీ ఆఫీస్ లోగురువారం ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి,విజయ నాయక్ దంపతులు మరియు ఏలూరు జిల్లా టెలికం డైరెక్టర్ షేక్ సుభానిమర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా టిడిపి అధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా బడేటి రాధాకృష? ను శాలువతో సత్కరించారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పాటి. వెంకట్రావు, పోతరాజు. నరేష్ చౌదరి, పాల్గొన్నారు.

# వివేకా కేసులో.. మాజీ సీఎం జగన్ భారీ ఊరట!



**డిసెంబర్ 18 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** వైఎస్ వివేకానందారెడ్డి హత్య కేసులో సిబిఐ కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. వైఎస్ వివేకానందారెడ్డి, జగన్ మధ్య వివాదాలు ఉన్నట్లు ఆధారాలు లేవని, సునీత తరపున కూడా ఆధారాలు సమర్పించలేదని స్పష్టం చేసింది. వివేకా చనిపోతే బంధువులకు సమాచారం ఇవ్వడం సహజమని పేర్కొంది. వివేకా హత్య ఛార్జిషీట్లోనూ జగన్ ప్రస్తావన లేదని, హత్య జరిగిన రోజు ఉదయం జగన్ కు ఫోన్ కాల్స్ పై మరింత దర్యాప్తు అవసరంలేదని అభిప్రాయపడింది.

## మడకశిర సమన్వయకర్త ఈరలక్కప్ప వైఎస్ జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు



**గుడిబండ, (ప్రజా జ్యోతి) డిసెంబర్ 18 :** గుడిబండ: మడకశిర నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంపీలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ సమన్వయకర్తలు, జిల్లాల అధ్యక్షులు, సీనియర్ నాయకులతో జరిగిన సమీక్ష సమావేశంలో ఈరలక్కప్ప పాల్గొన్నారు.ఈ సందర్భంగా జగన్‌ను పూలమాల వేసి, శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామ, మండల, జిల్లా స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతర పోరాటం కొనసాగించాలని జగన్ ఈరలక్కప్పకు దిశానిర్దేశం చేశారు.


## మెప్మా - నిపుణ మెగా జాబ్ మేళా

### యువతకు ఉపాధి అవకాశాల దిశగా మరో ముందడుగు




**డిసెంబర్ 18 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** కమలాపురం నియోజకవర్గ మరియు జిల్లా యువతీ-యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో, నిపుణ హ్యూమన్ డెవలప్మెంట్ సొసైటీ ద్వారా, మెప్మా- నిపుణ ఆధ్వర్యంలో డిసెంబర్ 20వ తేదీన కడప నగరంలోని గాంధీనగర్ మున్సిపల్ హై స్కూల్‌లో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కమలాపురం శాసన సభ్యులు పుత్తా క్రిష? చైతన్య రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జాబ్ మేళాకి సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ జాబ్ మేళాలో 10వ తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, బీటెక్, ఎంటెక్, అన్ని గ్రాడ్యుయేట్లు, పీజీలు, ఫార్మా, నర్సింగ్ చదివిన యువతీ-యువకులు పాల్గొనవచ్చని పేర్కొన్నారు. జస్ట్‌డయల్, రిలయన్స్, టాటా, అపోలో, యాక్సిస్ బ్యాంక్, ముత్తూట్ ఫైనాన్స్ తదితర ప్రముఖ కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగ అవకాశాలు అందించనున్నట్లు తెలిపారు.ఇప్పటికే కమలాపురం నుంచి సుమారు 500 మంది యువత రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, ఇంకా ఎక్కువ సంఖ్యలో ముందుకు వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పుత్తా క్రిష? చైతన్య రెడ్డి యువతకు పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి యువతకు ఉద్యోగాలు కల్పించడమే ప్రధాన లక్ష్యంగా వరుసగా జాబ్ మేళాలు నిర్వహిస్తున్నామని, అదే క్రమంలో ఈ మెగా జాబ్ మేళా కూడా కీలకంగా నిలవనుందని ఆయన తెలిపారు.ఉపాధి అవకాశాల కోసం ఎదురుచూస్తున్న ప్రతి యువతీ-యువకుడు డిసెంబర్ 20న గాంధీనగర్ మున్సిపల్ హై స్కూల్‌లో జరిగే ఈ మెగా జాబ్ మేళాలో తప్పనిసరిగా పాల్గొని మంచి భవిష్యత్తు దిశగా అడుగు వేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ, మెప్మా అధికారులు, ఆర్పీలు పాల్గొన్నారు.

## ప్రపంచ కప్ క్రికెటర్ శ్రీచరణి కి ఐదు లక్షల చెక్కు అందజేత




**డిసెంబర్ 18 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** వన్డే ప్రపంచకప్ గెలిచిన మహిళా జట్టులో సభ్యురాలైన క్రికెటర్ శ్రీ చరణికి కమలాపురం ఎమ్మెల్యే పుత్తా క్రిష?చైతన్య రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. శ్రీచరణికి ప్రకటించిన రూ.5 లక్షల చెక్కును ఎమ్మెల్యే , టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసంహారెడ్డితో కలిసి వారి కుటుంబసభ్యులకు అందజేశారు. ఆమె విజ్ఞప్తి మేరకు కడప జిల్లాలో క్రీడాభివృద్ధికి ఆ నిధులు వినియోగించనున్నారు. ఎమ్మెల్యే ప్రోత్సాహకం పట్ల జిల్లాకు చెందిన క్రీడాకారులు హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు.

# ఎంపీ వేమిరెడ్డి కృషితో జిల్లాకు కొత్తగా 10 టవర్స్ మంజూరు.

### - నెట్వర్క్ లేని గ్రామాల్లో బలోపేతం కానున్న టెలికాం సేవలు...!

### - ఎంపీ కి ధన్యవాదాలు తెలియజేస్తున్న ఆయా గ్రామ ప్రజలు..!



**నెల్లూరు బ్యూరో డిసెంబర్ 18(ప్రజా జ్యోతి న్యూస్) :** నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, టెలికం అడ్వైజరీ కమిటీ ఛైర్మన్ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి సహకారంతో నెల్లూరు జిల్లాకు కొత్తగా 10 4 టవర్స్ మంజూరు అయ్యాయి. ఈ మేరకు గురువారం కేంద్ర టెలికాం శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఆదేశాలిచ్చారు. ఇటీవల నెల్లూరు పార్లమెంటరీ నియోజకవర్గంలోని పలు గ్రామాలలో మొబైల్ నెట్‌వర్క్ కనెక్టివిటీ లేని కారణంగా ఆయా గ్రామాల్లో ప్రస్తుతం మొబైల్ సేవలు అందుబాటులో లేవని కేంద్ర టెలికాం, గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ గారి దృష్టికి తీసుకొచ్చారు. టవర్స్ ఏర్పాటుతో ఇ-గవర్నమెంట్ సేవల పంపిణీ, ఆన్‌లైన్ విద్య, డిజిటల్ బ్యాంకింగ్ ద్వారా ఆర్థిక చేరిక, అత్యవసర ప్రతిస్పందన వ్యవస్థలు మరియు మొబైల్ కనెక్టివిటీపై ఆధారపడిన ఇతర ముఖ్యమైన సేవలను మెరుగుపరచవచ్చని వివరించారు. టవర్ల పరిధిలో లేని గ్రామాల్లో మొబైల్ టవర్లను ఏర్పాటు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని, విజ్ఞప్తి చేశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి కృషి మేరకు జిల్లాలో కొత్తగా 10 టవర్లను సంబంధిత శాఖ మంజూరు చేసింది.ఆత్మకూరు నియోజక వర్గంలోని అనుమసముద్రంపేట మండలం చౌట భీమవరం, అనంతసాగరం మండలం వరికుంటపాడు, మర్రిపాడు మండలం చిలకపాడులో టవర్ మంజూరు అయ్యింది. ఇక కందుకూరు నియోజకవర్గం వలేటివారిపాలెం మండలంలోని ప్రముఖ దేవాలయం మాలకొండ కు టవర్ మంజూరు చేశారు. కావలి నియోజకవర్గం దగదర్తి మండలం దుండిగం గ్రామానికి టవర్ మంజూరు అయ్యింది.ఉదయగిరి నియోజకవర్గంలోని వరికుంటపాడు మండలం మహమ్మదపురం, విరువూరు, సీతారామపురం మండలం వేంపల్లి తోక, కొండాపురం మండలం వెలిగండ్ల, దుత్తలూరు మండలం ఏరుకొల్లు గ్రామాలకు టవర్స్ మంజూరు చేశారు. టవర్స్ మంజూరుతో ఆయా గ్రామాల ప్రజలు, స్థానిక ప్రజా ప్రతినిధులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి కృషితో తమకు ఇక నెట్వర్క్ సమస్యలు తొలగనున్నాయని హర్షం వెలిబుచ్చుతున్నారు.

## స్టేట్ లెవెల్ టీచర్స్ టోర్నమెంట్" ను సందర్శించిన శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి





**డిసెంబర్ ..18 (ప్రజాజ్యోతి పోలవరం ప్రతినిధి):** ఏలూరు అల్లూరి సీతారామరాజు స్టేడియంలో జరుగుతున్న "స్టేట్ లెవెల్ టీచర్స్ టోర్నమెంట్" ను ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి గురువారం సందర్శించారు. టోర్నమెంట్ లో పాల్గొన్న టీచర్స్ తో జగదీశ్వరి మాట్లాడారు. వారితో కరచాలనం చేసి మంచి ప్రతిభ చూపించాలని ప్రోత్సాహించారు. వారితో క్రికెట్ ఆడి ఉత్సాహాన్ని అందించారు. క్రీడలు శారీరక ద ృఢత్వాన్ని మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొని జగదీశ్వరి సూచించారు. శాప్ డైరెక్టర్ కొవ్వాసు. జగదీశ్వరితో, రాష్ట్ర టెలికాం డైరెక్టర్ సుభాని ,రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు విజయ నాయక్, టీడీపీ నాయకులు ఉప్పటి, వెంకట్రావు, రాజు, కొవ్వాసు శ్రీను, పోతరాజు. నరేష్ చౌదరి, పాల్గొన్నారు.

## గులాబీ జెండాను గుండెలకు హత్తుకున్న ప్రజలు.

**వనపర్తి :** సకాలములో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించలేకపోవడం ప్రభుత్వ అసమర్థత అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలు ఆలస్యం చేయడం వల్ల గ్రామ పంచాయతీలు నిర్వీర్యం అయినాయని ప్రభుత్వ పనితీరు బాగుంటే ప్రజలు బ్రహ్మరథం పడతారని కానీ ప్రజలు ప్రభుత్వం పట్ల తీవ్ర అసహనం,అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఓటు ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పారని నిరంజన్ రెడ్డి విమర్శించారు. పార్టీపరంగా జరిగిన ఎన్నికలు కాకున్నా గులాబీ జెండా,కె.సి.ఆర్ బొమ్మ,స్థానిక నాయకులు కనిపిస్తే చాలు ప్రజలు గుండెలకు హత్తుకున్నారని దీన్ని బట్టి ప్రభుత్వంపై ప్రజలలో ఉన్న అసంతృప్తి ప్రస్ఫుటం అయిందని స్పష్టం చేశారు. బి.ఆర్.ఎస్ అభ్యర్థులకు ప్రజలు ఇచ్చిన మద్దతు చూస్తుంటే ఈ ప్రభుత్వం పతనం అంచులో ఉందని అర్థమౌతుందని అందుకే బి.ఆర్.ఎస్ విజయ దుందుభి మోగించింది అని అన్నారు. అధికార పార్టీ ఎన్ని అరాచకాలకు, దౌర్జన్యాలకు,ప్రలోభాలకు, మాయమాటలకు పాల్పడిన ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని బి.ఆర్.ఎస్ ఎక్కడుంది పార్టీని బొంద పెట్టినం అన్నవాళ్ళకు ఈ విజయం చెంపపెట్టులాంటుందని ఘాటుగా విమర్శించారు. ఈ విజయం రేవంత్ అహంకారానికి గుణపాఠం అని ఇంతటి విజయాన్ని ఇచ్చిన ప్రజలకు కృషి చేసిన నాయకులకు కార్యకర్తలకు శుభాకాంక్షలు,ధన్యవాదాలు అని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు.

## ఎలక్ట్రిగో నుంచి ఈ బస్ లీజింగ్ సేవలు

**హైదరాబాద్ :** ఎలక్ట్రిగో సంస్థ ప్రైవేట్ బస్సు ఆపరేటర్ల కోసం ఎలక్ట్రిక్ బస్సు లీజింగ్ సేవలను ప్రారంభించింది. ఇందులో భాగంగా గ్రీన్ ఎనర్జీ మొబిలిటీ సొల్యూషన్స్ సంస్థతో 50 ఈ?బస్సుల పంపిణీ కోసం ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందంలో భాగంగా మొదటి విడతగా పది ఎలక్ట్రిక్ బస్సులను హైదరాబాద్ లో అందజేసింది. గ్రీన్ ఎనర్జీ మొబిలిటీ సొల్యూషన్స్ సంస్థ ఈ?బస్సులు, ట్రక్కుల కోసం జియల్ మొబిలిటీ అనే ప్లాట్ ఫామ్ ను కూడా ప్రారంభించింది. బస్సుల చార్జింగ్ మౌలిక సదుపాయాలు, నిర్వహణ బాధ్యతలను కూడా చూసుకుంటుంది. 2027 నాటికి 200 ఈ-బస్సులు 150 ఈ-ట్రక్కులను ప్రవేశపెట్టాలన్నది ఈ సంస్థల లక్ష్యం.

## డిసెంబర్ 21న జాతీయ లోక్ అదాలత్

### పోలీస్ కమిషనర్ ఎస్ ఎం. విజయ్ కుమార్

**సిద్దిపేట :** డిసెంబర్ 21న జాతీయ లోక్ అదాలత్ జరుగుతుందని పోలీస్ కమిషనర్ ఎస్ ఎం. విజయ్ కుమార్ అన్నారు. చిన్న చిన్న కంపౌండబల్ కేసులలో కోర్ట్ చుట్టూ తిరుగుతున్న ప్రజలకి ఇదొక మంచి అవకాశం. రాజీ పడ దగిన కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబ పరమైన నిర్వాహణ కేసులు, రోడ్డు ప్రమాదాల కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు టౌన్ న్యూసెన్స్ కేసులు, చెక్ బౌన్స్ కేసులో మరియు ఇతర రాజీ పడ దగిన కేసులలోని నిందితులు , ఫిర్యాదీదారులు సంబంధిత పోలీస్ స్టేషన్ ను లేదా న్యాయస్థానాన్ని నేరుగా సంప్రదించి రాజి పడవచ్చు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృధా చేసుకోవద్దు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి. పోలీస్ అధికారులు ప్రతి పోలీస్ స్టేషన్ లో రాజీ పడ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పిస్తున్నారు

## హైదరాబాద్‌లో ఒక్కసారిగా అలజడి

### 10 రోజుల వ్యవధిలోనే 9 హత్యలు

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో వరుస హత్యలు ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. కేవలం 10 రోజుల వ్యవధిలోనే 9 హత్యలు చోటు చేసుకోవడం కలకలం రేపింది. రేయి?పగలు తేడా లేకుండా జరుగుతున్న ఈ హత్యలు, నగరంలో శాంతి భద్రతలపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ముఖ్యంగా ఎక్కువ హత్యలు నడిరోడ్డుపైనే జరగడం ఆందోళన కలిగిస్తోంది. ఈ హత్యలలో ఎక్కువ శాతం ప్రతీకార దాడులే కావడం గమనార్హం. పాత కక్షలు, వ్యక్తిగత విరోధాలు, కుటుంబ కలహాలు, వివాహేతర సంబంధాలు, పరువు హత్యలు వంటి కారణాలతో నిందితులు హత్యలకు పాల్పడుతున్నారు. ప్రతీకారం తీర్చుకోవాలనే ఉద్దేశంతో ఆన్లైన్, ఆఫ్లైన్ మార్గాల్లో ఆయుధాలు కొనుగోలు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. కత్తులు, తుపాకులు వంటి ఆయుధాల కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లి మరీ తెచ్చుకుంటున్న ఘటనలు వెలుగులోకి వచ్చాయి. ఈ 9 హత్యల కేసుల్లో మొత్తం 32 మంది నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. డిసెంబర్ 1న ఓయూ పోలీస్ స్టేషన్ పరిధిలో మగు సింగ్ (58) హత్య జరిగింది. క్షుద్ర పూజలు చేస్తున్నాడనే అనుమానంతో ముగ్గురు నిందితులు అతడిని హత్య చేసినట్లు పోలీసులు వెల్లడించారు. డిసెంబర్ 4న రెయిన్ బజార్‌లో జునైద్ (35) హత్య జరిగింది. ప్రతీకార చర్యలో భాగంగా యాకుత్‌పురా వద్ద జునైద్‌పై దాడి చేసి, ఆరుగురు నిందితులు హత్య చేశారు. డిసెంబర్ 7న చంద్రన్నగుట్టలో హృదయ విదారక ఘటన చోటు చేసుకుంది. 11 ఏళ్ల బాలుడు అజ్మత్‌ను అతని సవతి తండ్రి హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. డిసెంబర్ 9న జవహర్ నగర్‌లో రియాల్టర్ వెంకటరత్నం (57)ను నడిరోడ్డుపైనే కత్తులు, తుపాకులతో దారుణంగా హత్య చేశారు. ఈ కేసులో ఆరుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. డిసెంబర్ 10న అమీనాపూర్‌లో పరువు హత్య ఘటన కలకలం రేపింది. శ్రవణ్, జ్యోతిని హత్య చేసిన కేసులో యువతి కుటుంబ సభ్యులే నిందితులుగా తేలగా, ముగ్గురిని అమీనాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు.

# దేశానికి, రాష్ట్రానికి సేవ చేసిన మహనీయుల విగ్రహాలకు తగిన గౌరవం కల్పించాలి

### యధా స్థానాల్లోనే తిరిగి ఏర్పాటు చేయాలి: భాజపా మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్

**బాపట్ల డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** దేశానికి, రాష్ట్రానికి ఎనలేని సేవలు అందించిన మహనీయుల విగ్రహాలను గత ప్రభుత్వం రోడ్డు డివైడర్ల మార్పు పేరిట తొలగించడం జరిగింది, వాటిని గతంలో ఉన్న యధా స్థానాల్లోనే తిరిగి ఏర్పాటు చేయాలని భారతీయ జనతా పార్టీ మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ మున్సిపల్ కమిషనర్ జి రఘునాథరెడ్డి కి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో రోడ్ల విస్తరణ, డివైడర్ల మార్పు సమయంలో అనేక ప్రముఖుల విగ్రహాలను తొలగించారని గుర్తు చేశారు. ఆ సమయంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, సామాన్య ప్రజలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశారని తెలిపారు. మహనీయులు దేశానికి చేసిన సేవలను కించపరచకుండా, తొలగించిన విగ్రహాలను డివైడర్ పనులు పూర్తయ్యాక మంచి స్థలంలో లేదా యధా స్థానాల్లో తిరిగి ఏర్పాటు చేస్తామని అప్పటి నాయకులు, అధికారులు హామీ ఇచ్చారని పేర్కొన్నారు. అనంతరం ఎన్నికలు రావడం, ప్రభుత్వం మారడం జరిగిందని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని అన్నారు. అప్పట్లో ఇచ్చిన హామీల ప్రకారం గతంలో విగ్రహాలు ఉన్న ప్రదేశాల్లోనే వాటిని తిరిగి ప్రతిష్టించడం సముచితమని సతీష్ ప్రభాకర్ అభిప్రాయపడ్డారు. గతంలో మనకు ముందున్న నాయకులు




ప్రజల అభీష్టం మేరకు, సమాజానికి స్ఫూర్తిదాయకంగా ఉండాలనే ఉద్దేశంతోనే ఆ విగ్రహాలను ఏర్పాటు చేశారని తెలిపారు. గత ప్రభుత్వంలో ఉన్న అధికారులు ఇచ్చిన మాట ప్రకారం ఇప్పుడు ఉన్న అధికారులు కూడా స్పందించి యధా స్థానంలో విగ్రహాలు ఏర్పాటు చేసే నిర?యం తీసుకోవాలని కోరుతూ కమిషనర్‌ను కలిసినట్లు ఆయన వెల్లడించారు.

ఎన్ని పార్టీలు ఉన్నా, ఎన్ని ప్రభుత్వాలు మారినా ప్రజల అభిప్రాయం, ప్రజల అభీష్టం గౌరవించని పక్షంలో ఏ పార్టీకి గానీ, ఏ నాయకుడికీ గానీ మనుగడ ఉండదని సతీష్ ప్రభాకర్ స్పష్టం చేశారు. మనం ప్రతిపక్షమా, అధికార పక్షమా అన్నది ముఖ్యం కాదని, ప్రజల పక్షాన నిలబడగలిగితే ప్రజలు తప్పకుండా మన పక్షాన ఉంటారని ఆయన పేర్కొన్నారు. ప్రజల అభిప్రాయం మేరకు నిర?యాలు తీసుకుంటే ప్రజలు వాటిని హర్షించడమే కాకుండా సంపూర? మద్దతు ఇస్తారని సతీష్ ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ బిజెపి జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కొండారెడ్డి అనిల్ బాబు, కార్యదర్శి కె.వి రామక ృష?, బాల నారాయణ తదితర నాయకులు పాల్గొన్నారు

# గాలిపల్లిలో అంగరంగ వైభవంగా అయ్యప్పస్వామి పడిపూజ

**రాజన్న సిరిసిల్ల :** అయ్యప్ప స్వామి నామస్మరణతో సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం గాలిపల్లి గ్రామంలో బుధవారం సాయంత్రం అంగరంగ వైభవంగా , కన్నుల పండుగగా అయ్యప్ప నామస్మరణతో పడిపూజ మార్మోగింది. శ్రీ అయ్యప్ప స్వామి దివ్య ఆశీస్సులతో "పడిపూజ మహోత్సవాన్ని" రాజు గురుస్వామి, శ్రీనివాస్ గురుస్వామి,నేతృత్వంలో అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా నిర్వహించారు. పడిపూజ కోసం గాలిపల్లి "సామ అంతవ్వ - నర్సింహ్మారెడ్డి " ఫంక్షన్ హాల్ లో ప్రత్యేక వేదిక ఏర్పాటు చేసి పూలతో వైభవంగా అలంకరించారు గాలిపల్లి పురవీధుల్లో , వివిధ పూలతో, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు వాస్తు పూజ, గణపతి, సుబ్రహ్మణ్య తదితర దేవత షోడశోపచార పూజ, అయ్యప్ప స్వామి ప్రాణప్రతిష్ట, పడి పూజ, అయ్యప్పస్వామికి అభిషేకం, మంత్రపుష్పం తదితర క్రతువులతో పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పడిపూజ మహోత్సవ వేడుకలను తిలకించడానికి అశేష సంఖ్య లో భక్తులు తరలివచ్చారు పడిపూజ సందర్భంగా అయ్యప్ప స్వాములకు, భక్తుల కోసం బిక్షప్రసదనీ ఏర్పాటు చేశారు గురు స్వామిలు మాట్లాడుతూ"అయ్యప్ప స్వామి" ఆశీస్సుల తో గాలిపల్లి గ్రామ ప్రజలు హిందూ ధర్మా పరిరక్షణ కోసం పాటుపడే భక్తులు దొరకడం మన అదృష్టం. భక్తుల కోసం ఇంత అద్భుతంగా కార్యక్రమాన్ని నిర్వహించిన గ్రామ అయ్యప్ప స్వామి భక్తులకు హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు అయ్యప్ప స్వామి పడిపూజ ప్రియ భక్తబంధువులారా ఈరోజు పవిత్రమైన అయ్యప్ప స్వామి పడిపూజ సందర్భంగా పడిపూజ ను తిలకించిన భక్త మహాశయులకు ధన్యవాదాలు తెలిపారు.మన భారతీయ సంస్కృతిలో కుటుంబ వ్యవస్థకు ఉన్న విలువ అపారం సంస్కారం, సేవ, పరస్పర గౌరవం, ప్రేమ ఇవన్నీ మన కుటుంబాన్ని నిలబెట్టే వేర్లు. ఈ విలువలన్నింటినీ కాపాడుతూ మన సనాతన ధర్మం వేల ఏళ్ళుగా నడిచిపోతోంది. ప్రపంచం మారినా, యుగాలు మారినా, మన కుటుంబ వ్యవస్థ మాత్రం ధర్మాధారంగా వెలుగుతూ వస్తోందన్నారు. అయ్యప్ప స్వామి భక్తి కూడా అంతే పవిత్రం అన్నారు.ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు 41 రోజుల దీక్షలోకి ప్రవేశిస్తారు. ఈ మాలధారణ అంటే కేవలం ఆచారం కాదు ఇది మనస్సును శుద్ధి చేసే సాధన,శరీరాన్ని నియంత్రించే నియమం,ఆత్మను ఉన్నత స్థితికి చేర్చే మార్గం.ఈ 41 రోజులు భక్తులు పాటించే అహింస, సత్యం, సాధన ఇవన్నీ మన సనాతన ధర్మం నేర్పిన విలువలే.ఒకరి మీద ఒకరు గౌరవం, సమానత్వం, అన్నదమ్ముల బంధం ఇవే అయ్యప్ప స్వామి భక్తి అని తెలిపారు.అయ్యప్ప స్వామి ఆశీస్సులతో



సమాజం లో ఐక్యత,కుటుంబాల్లో ఆనందం,ప్రతి ఇంట్లో ఆరోగ్యం, సంపద, శాంతి ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను అని తెలిపారు స్వామియే శరణం అయ్యప్ప ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథి రాజు గురుస్వామి, శ్రీనివాస్ గురుస్వామి, రఘు గురుస్వామి, గోపాల్ గురుస్వామి, గాలిపల్లి గ్రామ అయ్యప్ప దీక్ష స్వాములు. రమణారెడ్డి గురుస్వామి, ఎల్లారెడ్డి కన్నెస్వామి, అనందరెడ్డి కన్నెస్వామి, అజయ్ కన్నెస్వామి, శ్రీనివాస్ స్వామి, పర్శరాం కన్నె స్వామి, మధుకర్ స్వామి, ధనుంజయ్ స్వామి, శ్రీకాంత్ రెడ్డి స్వామి, తోపాటు వివిధ గ్రామాల నుండి వచ్చిన అయ్యప్ప స్వాముల తో అంగరంగ వైభవంగా కొనసాగిన మహ పడిపూజ లో పాల్గొన్నారు

# బిజెపి పార్టీ ఆఫీసును ముట్టడిచ్చిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.

**వనపర్తి :** నేషనల్ హెరాల్డ్ పత్రిక పేరుమీద అక్రమంగా సోనియా గాంధీ రాహుల్ గాంధీ మీద పెట్టిన కేసులు ఢిల్లీ హైకోర్టు కొట్టేసిన సందర్భంగా.ఏఐసీసీ మరియు టీపీసీసీ పిలుపుమేరకు ప్రతి జిల్లా కేంద్రంలో ఉన్న బిజెపి కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివసేన రెడ్డి అధ్యక్షతన ధర్నా చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమం వనపర్తి జిల్లా ముగ్గురు అగ్ర నాయకులు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ జి చిన్నారెడ్డి వనపర్తి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి పాల్గొని వనపర్తి పట్టణంలోని రాజీవ్ చౌరస్తా నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల అభిమానులు వేలాదిక తరలివచ్చి ర్యాలీ లాగా కొత్తకోట రోడ్డు లో ఉన్న బిజెపి ఆఫీస్ దగ్గరికి తరలి రావడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని వనపర్తి శాసనసభ్యులు తూడి మెగా రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ఏర్పాటైన పత్రిక నేషనల్ ఫెరాల్డ్ పత్రిక అని స్వాతంత్రం తర్వాత ఇప్పుడు ఆ పత్రిక పేరు యంగ్ ఇండియా పెట్టారు ఏ లాంటి అవకతవకలు జరగకున్న గాంధీ కుటుంబాన్ని అప్రతిష్టపాలు చేయాలని చూస్తున్నారని ప్రజలంతా గమనిస్తున్నారని దేశ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన సాగిస్తారని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తారని బిజెపి ని మూడుసార్లు గెలిపిస్తే అమిత్ షా ఇతర బిజెపి నాయకులు మాత్రం మహాత్మా గాంధీ జవహర్లాల్ నెహ్రూ రాహుల్ గాంధీ ని టార్గెట్ చేస్తూ కుట్రలు చేస్తున్నారు దేశంలో వందేమాతరం గీతాన్ని తొలగించాలని చూస్తున్నారు మహాత్మా గాంధీ ఉన్న నోట్లను రద్దు చేయాలని చూస్తున్నారు ఇలాంటి కుట్రలు ఇప్పుడు దేశానికి అవసరమా 11 సంవత్సరాల అయ్యింది బిజెపి అధికారం చేపట్టి ముందు వాళ్ళు ఇచ్చిన హామీలను అమలు చేస్తే బాగుంటుందని బిజెపి నాయకులకు ఎమ్మెల్యే మెగా రెడ్డి పేర్కొన్నారు చిన్నారెడ్డిమాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బలిదానాలు జరుగుతుంటే తెలంగాణ ఇచ్చిన దేవత సోనియా గాంధీ అని వారి కుటుంబాన్ని ,ప్రతిష్టపాలు చేస్తే తెలంగాణ ప్రజలు ఎవరు సహించరు అని




అన్నారు.జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్ పత్రిక అదే విధంగా ఇప్పుడున్న యంగ్ ఇండియా పత్రిక అనేది నెహ్రూ సొంత ఆస్తి నుండి వారి సొంత నిధులు× సమకూర్చుకుని పెట్టిన పత్రిక అని ఎంతో సుసంపన్నమైన నెహ్రూ కుటుంబం ఈరోజు రాహుల్ గాంధీ సోనియా గాంధీ గాని సొంతంగా ఇల్లు కూడా లేదు అని అదేవిధంగా దేశం కోసం ఇందిరాగాంధీ దేశం కోసం ప్రాణత్యాగం చేశారుఅని అదేవిధంగా రాజీవ్ గాంధీ ని ఉగ్రవాదులు పొట్టన పెట్టుకున్నారని అంత బాధలో కూడా దేశాన్ని బాగు చేయాలననే ఉద్దేశంతోనే సోనియా గాంధీ రాజకీయాలకు వచ్చారని అదేవిధంగా ప్రధానమంత్రిగా అవకాశాలు నా రాహుల్ గాంధీ దేశభాగ కోసం ఆర్థిక ని పునుడు మన్మోహన్ సింగ్ ని ప్రధానీ చేశారని చేశారు అదేవిధంగా శివసేనారెడ్డి మాట్లాడుతూ సోనియా గాంధీ గారి కుటుంబ ఆస్తి నేషనల్ హైరాల పత్రిక అని వారి ఆస్తులు ఎవ్వరికైనా దానం చేసుకోవడానికి వారికి హక్కు ఉందని మీరు ఇలాగే ప్రవర్తిస్తే మీ పుచ్చులు పగిలిపోతాయని ఈ దేశంలో ప్రతి ఒక్క యువకుడు కూడా సోనియా గాంధీ రాహుల్ గాంధీ కి అండగా ఉన్నారని× అదేవిధంగా యువకులు అందరినీ ఎగతాటిపైకి తీసుకువచ్చే దేశ బహు కోసం కష్టపడుతున్న నేత రాహుల్ గాంధీ నీ వారికి అండగా దేశం .ఉంటుందని ఈరోజు బిజెపి పార్టీ జై శ్రీ రామ్ అంటుందని కానీ ఆనాడు మహాత్మా గాంధీ కాంగ్రెస్ పార్టీ.ఆధ్వర్యంలో రఘుపతి రాఘవ రాజారామ్ అని రామ జన్మభూమి రావాలని కాంగ్రెస్ పార్టీ కోరుకుందని .తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్స్ సర్పంచులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మహిళ సోషల్ మీడియా యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ మత్స్యకార వికలాంగుల జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్స్ ఐ ఎన్ టి యు సి కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు యువకులు, పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.


Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com